@vaartanews @mvnewstv
www.mivaartanews.com
TGBIL/25/A0512
MN MEDIA PUBLICATION PVT LTD
# మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
గురువారం
24 సెప్టెంబర్ 2026
సూర్యపేట, హైదరాబాద్
MANA MI VARTA NEWS
సంపుటి : 02
సంచిక :83
పేజీలు : 12 వెల : 5/-






PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE |


# జల విద్యుత్‌కూ ఎల్‌నినో దెబ్బ



- విద్యుత్ ప్లాంట్లకు బొగ్గు కష్టాలు...
- తెలంగాణలో విద్యుత్ సంక్షోభం ముప్పు..
- రానున్న రోజుల్లో గడ్డు పరిస్థితులు..?
- తెలంగాణలో ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో విద్యుత్ వినియోగం ఆల్ టైం రికార్డ్ స్థాయికి చేరుకుంది
- దీంతో రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం నెలకొంది
- ఎల్‌నివోనే దీనికి కారణంగా తెలుస్తోంది.
- ఎల్‌నివో ప్రభావం వల్ల వర్షాలు లేకపోవడంతో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి
- దీంతో విద్యుత్ వినియోగం పెరుగుతుంది.

హైదరాబాద్

రాష్ట్రంలో కరెంట్ కష్టాలు ముంచుకొస్తున్నాయి. ఒకవైపు కరెంటు డిమాండ్ ఆల్‌టైమ్ హైకి చేరుతుంటే.. మరోవైపు కీలక విద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తికి బ్రేకులు పడుతున్నాయి. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గడం.. జల విద్యుత్ ఉత్పత్తిపై ప్రభావం.. థర్మల్ ప్లాంట్లకు బొగ్గు కొరత.. ఈ పరిణామాలన్నీ కలిసొస్తే తెలంగాణ పవర్ సిస్టమ్‌పై ఎంత ఒత్తిడి పడుతోంది. ఎల్‌నివోతో రానున్న రోజుల్లో తెలంగాణకు కరెంట్ కష్టాలు తప్పేటట్టు లేదు. ఎల్‌నివో ప్రభావంతో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్నాయి. దీంతో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతోంది. - మిగతా9లో




## 'ఓట్ల చోరీ' ఆరోపణల్లో వాస్తవం లేదు

- ఈసీలో విభేదాలపై విపక్షాల విమర్శలను తిప్పికొట్టిన బీజేపీ
- ఓట్ల తొలగింపుతో బెంగాల్‌లో తామే ఎక్కువ నష్టపోయామని వెల్లడి
- కమిషనర్ల మధ్య చర్చలు ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమని వ్యాఖ్య
- ఎన్నికల్లో గెలవలేకే సంస్థలపై కాంగ్రెస్ దాడి చేస్తోందని ఆరోపణ



## 2047 నాటికి వికసిత్ భారత్ సాధించడమే మన లక్ష్యం

- టూరిజం సమ్మిట్ లో 'చరైవేతి.. చరైవేతి' శ్లోకాన్ని ఉటంకించిన కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్
- పర్యాటక అనుకూల విధానాలను వివరించిన కేంద్ర మంత్రి
- పర్యాటక రంగంతో ఉపాధి అవకాశాలు విశేషంగా పెరుగుతున్నాయని వెల్లడి



## నిశ్శబ్దంగా వ్యాపిస్తోన్న హెచ్1ఎన్1 వైరస్

- జాగ్రత్తలు తీసుకోవాలంటున్న డాక్టర్స్
- తెలంగాణలో ఇన్‌ఫ్లుయెంజా ఏ (హెచ్1ఎన్1) వైరస్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి
- ప్రధానంగా రోగనిరోధక శక్తి తక్కువగా ఉండేవారిపై ఈ వైరస్ ప్రభావం ఎక్కువగా ఉంటోంది
- హెచ్1ఎన్1 వైరస్‌పై వైద్యుల అవగాహన

హైదరాబాద్

రాష్ట్రంలో ఇన్‌ఫ్లుయెంజా ఏ (హెచ్1ఎన్1) వైరస్ చాప కింద నీరులా వ్యాపిస్తోంది. హైదరాబాద్ మహానగరంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఇలాంటి కేసుల తాకిడి పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. దీని ద్వారా చాలా మంది ఇబ్బందికి గురికాకపోయినప్పటికీ కొందరి లో తీవ్ర న్యుమోనియాకు దారితీస్తోందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. గ్రేటర్‌లో ఓ కార్పొరేట్ ఆసుపత్రిలో ఇటీవల ఈ వైరస్ కారణంగా ఒక రోగి మరణించినట్లు సమాచారం. అయితే - మిగతా9లో

## 'సర్'పై నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగా తీసుకున్నవే

- ఎస్ఐఆర్ నిర్ణయాలపై ఇద్దరు ఈసీ సభ్యులు 14 సార్లు అభ్యంతరాలు తెలిపారన్న మీడియా కథనం
- ఈసీ తీరుపై కాంగ్రెస్, సీపీఎం విమర్శలు
- రాజకీయ పార్టీల విమర్శలపై క్లారిటీ ఇచ్చిన ఈసీ




## జూరాల కాల్వలకు సాగునీరు విడుదల



- డీకే శివకుమార్‌కు రేవంత్ రెడ్డి ధన్యవాదాలు
- తెలంగాణకు నీరు విడుదల చేసేందుకు కర్ణాటక ప్రభుత్వం అంగీకారం
- విడతలవారీగా 3 టీఎంసీలను ఇవ్వడానికి హామీ
- కర్ణాటక సీఎం డీకే శివకుమార్, ఇరిగేషన్ అధికారులతో పాలమూరు ప్రజాప్రతినిధుల భేటీలో నిర్ణయం
- కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో భేటీలో తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు



## సీఈసీకి తెలిసే రిగ్గింగ్ జరిగితే!

- ఎన్నికల కమిషన్‌పై ప్రియాంక గాంధీ తీవ్ర వ్యాఖ్యలు
- ఎన్నికల రిగ్గింగ్ గురించి తెలిసి సీఈసీ అనుమతిస్తే దేశద్రోహమని వ్యాఖ్య
- ఈసీలో అవకతవకలపై వస్తున్న కథనాలు అత్యంత తీవ్రమైనవని వ్యాఖ్య
- ఈ ఘటనపై సరైన దర్యాప్తు జరిపి బాధ్యులను శిక్షించాలని డిమాండ్

## సీఎస్‌తో ఉద్యోగుల ఐకాస చర్చలు విఫలం

- మళ్లీ జేఏసీతో సమీక్షించిన డిప్యూటీ సీఎం
- ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్ల సాకారం కోసం సీఎస్ సంజయ్ జాజుతో జేఏసీ నేతలు జరిపిన చర్చలు విఫలమయ్యాయి
- డీఏ, పీఆర్సీ, పెండింగ్ బిల్లుల క్లియరెన్స్‌పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదంటూ టీజీఈజేఏసీ అసంతృప్తి వ్యక్తం చేసింది.



హైదరాబాద్

ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్‌జాజు జరిపిన చర్చలు విఫలమయ్యాయి. నాలుగు ప్రధాన డిమాండ్లలో ఒక్క అంశంపైనా సీఎస్ స్పష్టత ఇవ్వలేదని ఉద్యోగుల జేఏసీ తెలిపింది. దీంతో తమ డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ప్రకటించింది. రేపు జరిగే విస్తృతస్థాయి సమావేశంలో తదుపరి కార్యచరణ ఖరారు చేస్తామని జేఏసీ నేతలు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు చెప్పారు. ప్రభుత్వ సూచన మేరకు రెండు రోజులుగా వాయిదా పడిన ఉద్యోగ సంఘాల జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం సచివాలయంలో జరిగింది. ఐదు డీఏల్లో కనీసం మూడు ఇవ్వాలని జేఏసీ నేతలు - మిగతా9లో

## ఎన్నికలు జరిగే రాష్ట్రాలపై బీజేపీ

- తెలంగాణకు సునీల్ భన్సల్
- ఏపీకి అరవింద్ భదౌరియా
- రాష్ట్రాలకు కొత్త ఇన్‌ఛార్జ్‌లను ప్రకటించిన బీజేపీ
- హరియాణా, ఛత్తీస్‌గఢ్‌లకు ఇన్‌ఛార్జ్‌గా స్మృతి ఇరానీ
- 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు కొత్తగా ఇన్‌ఛార్జ్‌లను, కో-ఇన్‌ఛార్జ్‌లను నియమిస్తూ ఆదేశాలు



## దక్షిణాఫ్రికాలో దారుణం

- దక్షిణాఫ్రికాలో దారుణమైన కాల్పుల ఘటన
- ఇంట్లో పార్టీ చేసుకుంటుండగా జరిపిన దాడిలో 11 మంది మృతి
- మృతుల్లో గర్భిణీ మహిళ కూడా ఉన్నట్టు వెల్లడి
- నిందితుల కోసం 72 గంటల ఆపరేషన్ ప్రారంభించిన పోలీసులు
- మృతుల్లో కొందరికి నేర చరిత్ర ఉన్నట్టు ప్రాథమిక విచారణలో గుర్తింపు




## సంపాదకీయం

# ఊగిసలాటలో చమురు ధరలు

పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల వేళ ఇరాన్ కీలక ప్రతిపాదన చేసింది. అమెరికా సైనిక ఒత్తిడిని తగ్గించి, దిగ్బంధనాన్ని ఎత్తివేస్తే ఏడు రోజుల్లో హార్ముజ్ జలసంధిని తెరిచేందుకు సిద్ధమని తెలిపింది. ఈ విషయాన్ని ఓ సీనియర్ ఇరాన్ అధికారి వెల్లడించినట్లు రాయిటర్స్ తెలిపింది. మధ్యవర్తుల ద్వారా ఈ ప్రతిపాదనను అమెరికాకు చేరవేసినట్లు సమాచారం.అమెరికాతో చర్చలను తిరిగి ప్రారంభించేందుకు ఇరాన్ సిద్ధంగా ఉన్నట్లు ఈ ప్రతిపాదనతో సంకేతాలు ఇచ్చింది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సందర్భంగా న్యూయార్క్‌లో మధ్యవర్తి దేశాలతో ఈ అంశంపై చర్చించాలని టెహ్రాన్ భావిస్తోంది. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య భేటీ ఉండబోదని ఇరాన్ అధికారి తెలిపారు. అయితే అమెరికా నిబద్ధత చూపితే ఒప్పందం దిశగా వెళ్లే అవకాశం ఉందన్నారు.హార్ముజ్ జలసంధికి సంబంధించిన సైనిక చర్యలను అమెరికా నిలిపివేయాలని ఇరాన్ కోరుతోంది. అమెరికా సైనిక ఒత్తిడిని తగ్గించి, ఇరాన్ పోర్టులపై ఆంక్షలు ఎత్తివేస్తే జలసంధిని తిరిగి తెరిచి చర్చలను కొనసాగిస్తామని టెహ్రాన్ చెబుతోంది. పోర్టులపై ఆంక్షలు ఇరాన్ ముడిచమురు ఎగుమతులు, సముద్ర రవాణాపై ప్రభావం చూపుతున్నాయి. చర్చలను పునరుద్ధరించేందుకు ఇరాన్ గతంలో ఏడు షరతులను కూడా వెల్లడించింది.హార్ముజ్ జలసంధి త్వరలో తెరుచుకునే అవకాశం ఉందన్న వార్తలతో అంతర్జాతీయ చమురు ధరలు తగ్గాయి. బ్యారెల్ చమురు ధర 99 డాలర్ల దిగువకు పడిపోయింది. బ్రెంట్ క్రూడ్ ధర సెషన్ గరిష్ఠ స్థాయి నుంచి 3.5 శాతానికి పైగా తగ్గగా, వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ 2.25 శాతం పడిపోయింది. హార్ముజ్ ద్వారా ముడిచమురు సరఫరాలో అంతరాయాలపై ఆందోళనలు తగ్గడంతో ధరలు దిగివచ్చాయి. మురు సరఫరా వ్యవస్థలో తలెత్తిన కీలక పరిణామాలు మరియు మౌలిక వసతులు నరుద్ధరించబడటమే ఈ లభ్యతకు, ఫలితంగా ధరల తగ్గుదలకు ముఖ్య కారణాలుగా నిలుస్తున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద చమురు ఉత్పత్తి దారులలో ???న సౌదీ అరేబియా తమ 'ఈస్ట్ వెస్ట్ ఆయిల్ పైప్‌లైన్' ద్వారా సరఫరాలను తిరిగి ప్రారంభించడం మార్కెట్లో సానుకూల వాతావరణాన్ని నింపింది. దీనికితోడు గత కొంతకాలంగా అంతరాయం ఏర్పడిన ఎర్ర సముద్రపు సరుకు రవాణా మార్గాల ద్వారా చమురు ఎగుమతులు మళ్లీ పునరుద్ధరించబడటం అంతర్జాతీయంగా చమురు కొరత భయాలను తొలగించింది. సరఫరా మార్గాలు సజావుగా మారడంతో క్రూడాయిల్ లభ్యత పెరిగి, అంతర్జాతీయ బెంచ్ మార్క్ లైన బ్రెంట్ మరియు డబ్ల్యూటీఐ ధరలు గణనీయంగా దిగిరావడానికి మార్గం సుగమమైంది.వారం రోజుల క్రితం మధ్యప్రాచ్యంలో క్షీణిస్తున్న భద్రతా పరిస్థితులు ,సరికొత్త పరిణామాలతో అమెరికా ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఖతార్ మధ్యవర్తిత్వంతో అమెరికాతో యుద్ధాన్ని ముగించేందుకు తాము ఏడు ప్రధాన షరతులను ప్రతిపాదించినట్లు ఇరాన్ ప్రకటించింది. యుద్ధం పూర్తిగా నిలిచిపోవాలని, ఫ్రీజ్ చేసిన ఇరాన్ నిధులను విడుదల చేయాలని, అలాగే ఇరాన్ ఓడరేవులపై అమెరికా అమలు చేస్తున్న నావికా దిగ్బంధాన్ని ఎత్తివేయాలని టెహ్రాన్ డిమాండ్ చేస్తోంది. మరోవైపు, తాము సరికొత్త యాంటీ-షిప్ బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించామని, వాషింగ్టన్ కనుక పూర్తి స్థాయి యుద్ధానికే మొగ్గుచూపితే తాము సిద్ధమేనని ఇరాన్ హెచ్చరించింది.ఈ ఉద్రిక్తతల నీడలోనే యెమెన్‌లోని ఇరాన్ మద్దతుగల హూతీ రెబెల్స్ సౌదీ అరేబియాపై దాడులను తీవ్రతరం చేశారు. రాజధాని రియాద్‌లోని అత్యంత సున్నితమైన ప్రాంతాలతో పాటు యాన్బు లోని ప్రముఖ అరామ్‌కో చమురు నిల్వలపై బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో దాడులు నిర్వహించినట్లు హూతీలు ప్రకటించారు. అయితే, ఈ దాడులను సౌదీ నేతృత్వంలోని కూటమి బలగాలు సమర్థవంతంగా తిప్పికొట్టాయని, ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా క్షిపణులను గాలిలోనే ధ్వంసం చేశామని సౌదీ స్పష్టం చేసింది. పౌరులు, పౌరసౌకర్యాలపై హూతీలు చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండించిన కూటమి, తగిన రీతిలో బదులిచ్చే హక్కు తమకు ఉందని హెచ్చరించింది.ఈ ప్రాంతంలో క్షీణిస్తున్న భద్రతా పరిస్థితుల కారణంగా, మధ్యప్రాచ్యంలోని తొమ్మిది దేశాలలో ఉన్న అమెరికన్ పౌరులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, గగనతల మూసివేతలు, విమానాల రాకపోకలు ఆగిపోయే పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని యూఎస్ విదేశాంగ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. మరోవైపు, సౌదీ అరేబియాను ఈ ప్రాంతీయ యుద్ధంలోకి అనవసరంగా లాగకూడదని టర్కీ అంటోంది. ఇటీవలే కుదిరిన మక్కా జాయింట్ డిఫెన్స్ అగ్రిమెంట్ నిబంధనల ప్రకారం సౌదీకి అవసరమైన సైనిక సహాయాన్ని అందించడానికి సిద్ధంగా ఉన్నామని టర్కీ అంటోంది.మరో వైపు ట్రంప్ తన వారాంతాన్ని అత్యవసరంగా ముగించుకుని క్యాంపు డేవిడ్ కు చేరుకున్నారు. ఈ పరిణామాల మధ్యే దౌత్యపరమైన మంతనాలు కూడా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా పాకిస్థాన్ మినిస్టర్ మొహ్సిన్ నఖ్వీ టెహ్రాన్ వెళ్లనున్నారు. అయితే అమెరికా ప్రతిపాదనలకు సంబంధించిన ఎలాంటి అధికారిక సమాచారాన్ని ఆయన మోసుకొని రావడం లేదని ఇరాన్ విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఏది ఏమైనప్పటికీ, హూతీల క్షిపణి దాడులు, ఇరాన్-అమెరికా మధ్య నడుస్తున్న మాటల యుద్ధం, గ్లోబల్ షిప్పింగ్ రూట్లపై పెరుగుతున్న నీడలు మిడిల్ ఈస్ట్‌ను మరోసారి అత్యంత ప్రమాదకర అంచున నిలబెట్టాయి.

# హామీలు అమలు చేయకుంటే విలువేమున్నది?



ప్రజా పాలన, ఇందిరమ్మ పాలన అంటూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో మూడుసార్లు ప్రభుత్వ ఉద్యోగులకు హామీలు ఇచ్చారు. కానీ వాటిని నేటివరకూ నెరవేర్చకపోయారంటే ఇక ఆ పదవికి విలువేమున్నది? కాంగ్రెస్ మ్యానిఫెస్టోలోని హామీలు, ఉద్యోగులకు హక్కుగా, న్యాయంగా రావలసిన ప్రధాన సమస్యలను పరిష్కరించాలని రెండున్నరేండ్ల నుంచి పెన్షనర్ల జేఏసీ, బాధిత పెన్షనర్ సంఘాలు, ఉద్యోగులు అనేక పర్యాయాలు ఉద్యమాలు చేపట్టారు. పెన్షనర్ల జేఏసీ ఇప్పటికే మూడు పర్యాయాలు హైదరాబాద్‌లోని ఇందిరా పార్కులో మహాధర్నా చేపట్టింది. ఈ సందర్భంగా 207 సంఘాలతో ఉన్న టీజీఈజేఏసీ రాష్ట్ర నాయకత్వం కిందిస్థాయి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల ఒత్తిడి మేరకు అనివార్యంగా నిరుడు మే నెలలో, ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లో ఉద్యమ కార్యాచరణను ప్రకటించింది. ఈ నేపథ్యంలో మే 2న సీఎం నాలుగు హామీచ్చారు. మూడు నెలలైనా ఆ హామీల అమలు అతీగతీ లేకపోవడంతో పెన్షనర్ల జేఏసీ గత నెల 7న వేలాదిమందితో మహాధర్నా చేపట్టింది. కింది స్థాయి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల ఒత్తిడి మేరకు, విధి లేని క్రమంలో ఆగస్టు, సెప్టెంబర్‌లో మూడు దశల పోరాట కార్యక్రమాన్ని తీసుకుని చివరగా ఈనెల 10వ తేదీన ఎల్బీ స్టేడియంలో మహాధర్నా ప్రకటించారు. మహాధర్నా విజయవంతం కోసం వివిధ జిల్లాల్లో ఉద్యోగులు, పెన్షనర్లతో సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేసి లక్షలాదిమందిని కదిలించారు.

ఉద్యమ తీవ్రతను చూసి ఇంటెలిజెన్స్ రిపోర్టు ఆధారంగా మహాధర్నా జరుగకూడదని ముఖ్యమంత్రి నిశ్చయించుకుని, ఉధృతంగా ఉన్న ఉద్యమాన్ని నీరుగార్చడానికి ఈనెల 18న చర్చలు జరుపుతామంటూ పీఆర్‌సీ చైర్మన్‌కు పీఆర్‌సీ రిపోర్టు సబ్మిట్ చేయాలని లెటర్ రాశారు. ఆ తర్వాత మహాధర్నాను వాయిదా వేయించి, ఈనెల 17, 18 తేదీల్లో జరుగాల్సిన చర్చలను 21 తేదీకి వాయిదా వేశారు. అయితే, ఈ తాజా చర్చల్లో ముఖ్యమంత్రి పాల్గొనపోవడం ఉద్యోగులను మోసగించడమే అయ్యింది. మళ్లీ ఈనెల 22న చర్చలు జరుగుతాయంటూ ప్రకటించినా అందుకు సీఎం ముందుకు రాలేదు. చర్చలు మళ్లీ ఈనెల 23న జరుగుతాయని మళ్లీ వాయిదా వేశారు. కేవలం కాలయాపన కోసమే ఈ సర్కార్ నాటకాలు ఆడుతున్నదని ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల్లో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఉద్యోగులు ఎలాంటి ఉచిత పథకాలు అడుగడం లేదు. గొంతెమ్మ కోరికలూ కోరడం లేదు. వారికి న్యాయంగా, హక్కుగా రావలసినవి మాత్రమే అమలు చేయాలని వేడుకుంటున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ప్రధానమైన పీఆర్సీ ఆచరణకు నోచుకోవడం లేదు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు నెలల్లో పీఆర్‌సీ అమలు చేస్తామన్నారు. 2026 జూలై వరకు 6 డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంతవరకు ఇన్ని డీఏలు పెండింగ్‌లో లేవు.

రాష్ట్రంలోని అన్ని కార్పొరేట్ దవాఖానల్లో ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు నగదు రహిత వైద్యం అమలు చేస్తామన్న హామీ అమలుకు నోచుకోలేదు. అయినా ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్ల నుంచి 1.5 శాతం నాలుగు నెలలుగా కాంట్రిబ్యూషన్ వసూలు చేస్తున్నారు. అయినప్పటికీ కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం సరిగా అందించడం లేదు. అంటే ఉద్యోగుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వానికి ఏమాత్రం శ్రద్ధ, చిత్తశుద్ధి లేవని అనుకోవాల్సి వస్తున్నది. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం, ఇందిరమ్మ పాలన, ప్రజాపాలన అని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు ఆవేదనతో ఆక్రోశాన్ని వెళ్లగక్కుతున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) రద్దుపరచి పాత పెన్షన్ విధానాన్ని అమలుపరుస్తామన్న హామీ ఏమైంది? కొన్ని రాష్ట్రాల్లో ఈ విధానం ఎంతోకాలం నుంచి అమలవుతున్నది. కానీ మన రాష్ట్రంలో ఎందుకు అమలు చేయడం లేదు? 2024 మార్చి నుంచి ఇప్పటివరకు రిటైరైన ఉద్యోగులకు పూర్తిస్థాయిలో బకాయిలు చెల్లించలేదు. ఉద్యోగుల పెండింగ్ బిల్లులు అన్నింటినీ చెల్లించలేదు. ఈ నేపథ్యంలో వీటన్నింటి అమలుకు ప్రతినెలా రూ. 2 వేల కోట్లు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. కాంగ్రెస్ ఉద్యోగ జేఏసీ నాయకులు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, స్వార్థరహితంగా, నిస్వార్థంగా, సమర్థవంతమైన ఉద్యోగ సంఘ నాయకులుగా ఉద్యోగుల శ్రేయస్సు, సంక్షేమం, న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పోరాడుతారని, రాష్ట్రంలోని దాదాపు 13 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వంతో చర్చలు విఫలమైనట్టయితే, తక్షణమే ఉద్యోగ జేఏసీ నాయకులు సమ్మె నోటీసు ఇచ్చి, ఉద్యోగులు పెన్‌డౌన్, ఉపాధ్యాయులు పాఠశాలలకు సామూహిక సెలవులు పెట్టి ఉద్యమ కార్యాచరణ ప్రకటించాలి. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సకల జనుల సమ్మెలో ఏ విధంగానైతే పాల్గొన్నామో, ఆ విధంగానే హక్కుల సాధన కోసం ఉద్యమించేలా కృషి చేయాలి.

# చమురు రంగంలో తెలుగు సంస్థలు



దేశ సరిహద్దులకు ఆవల ప్రపంచవ్యాప్తంగా భారత వాణిజ్య విజయం అంటే సహజంగా ఐటీ రంగ దిగ్గజ సంస్థలే గుర్తుకు వస్తాయి. ఈ సంస్థలు సకాలంలో మెరుగైన సేవలు అందించి లాభాలు ఆర్జిస్తున్నాయి; భారత యువజనులకు పెద్ద సంఖ్యలో ఉపాధి కల్పిస్తున్నాయి; మరీ ముఖ్యంగా భారతీయుల ప్రతిభా పాటవాలకు అంతర్జాతీయంగా ఎనలేని గుర్తింపును సాధిస్తున్నాయి. ఈ కారణంగానే సమకాలీన భారతీయ వాణిజ్య విజయాలకు ఐటీ సంస్థలు ప్రతీకలుగా వెలుగొందుతున్నాయి. ఇటీవల కొంతకాలంగా ఐటీ సంస్థలకు అదనంగా భారతీయ ఇంజినీరింగ్, మౌలిక సదుపాయాల సంస్థలూ విదేశాలలో విజయవంతంగా విస్తరిస్తున్నాయి. ఇది శుభ పరిణామం. ఇంజినీరింగ్, మౌలిక సదుపాయాల కల్పనలో ప్రపంచంలో అగ్రభాగాన నిలిచే చమురు నిక్షేపాల నెలవులు అయిన గల్ఫ్ అరబ్బు దేశాలలో ఈ సంస్థలు వ్యూహాత్మక అడుగులు వేస్తున్నాయి.

వాస్తవానికి భారతీయ ఇంజినీరింగ్, నిర్మాణ రంగ సంస్థలకు అరబ్బు దేశాలు కొత్త కాదు. చమురు ఎగుమతి ఆరంభ కాలం (1970వ దశకం)లో టాటా గ్రూప్ భాగస్వామి అయిన అగ్రగామి కాంట్రాక్టింగ్ కంపెనీ 'షాపుర్జీ పల్లోంజీ' గల్ఫ్ దేశాలలో సివిల్ నిర్మాణాలను విరివిగా చేపట్టింది. ఈ ఎడారి దేశాలలో మట్టి సరిగ్గా అందుబాటులో ఉండదు. దీంతో అవసరమైన మట్టిని షాపుర్జీ పల్లోంజీ కంపెనీ భారతదేశం నుంచి నౌకలలో తీసుకువచ్చేది. అప్పుడే ఆ కంపెనీ యువ ఇంజినీరు ఎ.పి.జితేందర్ రెడ్డిని కూడా ఉద్యోగ వీసాపై గల్ఫ్‌కు తీసుకువచ్చింది. సుదీర్ఘకాలం అరబ్బు దేశాలలో ఉన్న జితేందర్ దేశానికి తిరిగి వెళ్లి పార్లమెంటుకు పోటీ చేసి ఎన్నికయ్యారు. ఎలక్ట్రో--మెకానికల్ రంగంలో ప్రముఖ భారతీయ సంస్థ 'ఎల్ అండ్ టీ' పూర్తి చేసిన 65 బిలియన్ డాలర్ల విలువైన పనులలో దాదాపు సగం సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఖతర్ దేశాలకు చెందినవే కావడం విశేషం. ఎడారి ఉష్ణోగ్రతలో ఎయిర్ కండిషన్ ఇంజినీరింగ్ భారీ కాంట్రాక్టులను ప్రపంచ దిగ్గజ బహుళజాతి సంస్థలతో పోటీపడి ఎల్ అండ్ టీ విజయవంతంగా పూర్తిచేసింది. మారుమూల ఇసుక ఎడారుల గుండా హై వోల్టేజీ విద్యుత్ లైన్ల నిర్మాణంలో కూడా ఎల్ అండ్ టీ తన విశిష్టతను చాటింది. గల్ఫ్ దేశాలలో పైపులైను వ్యవస్థ అత్యంత కీలకమైనది. నీటి వనరులు లేని ఈ ఎడారి దేశాలలో వందలాది కిలోమీటర్ల దూరంలో ఉన్న సముద్ర తీరం నుంచి శుద్ధి చేసిన ఉప్పు నీటిని నగరాలకు సరఫరా చేయడం, చమురును నౌకాశ్రయాల వరకు రవాణా చేయడానికి పైపులు ప్రధాన ఆధారాలు. ఈ పైపుల నిర్మాణం, సరఫరా పనుల్లో భారతీయ సంస్థలే ప్రధాన భూమిక పోషిస్తున్నాయి. చమురు పైపుల నిర్మాణం, నిర్వహణలో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన నిపుణులు పెట్టింది పేరు.

గల్ఫ్ దేశాలు అంటే చమురు, గ్యాస్‌కు మారుపేరు. ఈ దేశాలలో ప్రతి వ్యవస్థ ఈ రంగంతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అనుసంధానమై ఉంటుంది. నిరంతర విస్తరణ, నిర్వహణ పనులు ఉండే ఈ రంగంలో ఇప్పటి వరకు భారతీయ సంస్థలు ఏవీ కూడా పోటీపడలేదు. సాధారణంగా అమెరికా, జర్మనీ, బ్రిటన్ దేశాల ఇంజినీరింగ్ సంస్థలే ఇందులో సదా అగ్రగాములుగా ఉంటాయి. ప్రప్రథమంగా భారతీయ సంస్థలు అందునా తెలుగు రాష్ట్రాలకు చెందిన సంస్థలు చమురు రంగంలో సాహసోపేతంగా అడుగుపెడుతున్నాయి. చమురు ఉత్పాదకతలో విడుదలయ్యే వివిధ రసాయనాలను వేరు చేస్తూ నికర చమురును తీయడం ఒక ముఖ్య ప్రక్రియ. ఇందుకు అవసరమైన ప్లాంట్లను సాధారణంగా పాశ్చాత్య దేశాల సంస్థలు మాత్రమే నిర్మిస్తాయి. ఈ రకమైన నిర్మాణ పనుల కాంట్రాక్టును హైదరాబాద్‌కు చెందిన మేఘా ఇంజినీరింగ్ సంస్థ కువైత్‌లో దక్కించుకుని ప్రపంచ ఇంజినీరింగ్ సంస్థలను ఆశ్చర్యానికి గురిచేసింది. 381 మిలియన్ డాలర్ల ఈ కాంట్రాక్టు చమురు రంగంలో భారతీయ సంస్థల ప్రాబల్యానికి ఒక తిరుగులేని నిదర్శనం. ఇంతకు ముందూ కువైత్ చమురు సంస్థ నౌకదానిలో 225 మిలియన్ డాలర్ల కాంట్రాక్టును మేఘా సంస్థే దక్కించుకుంది. సౌదీలో 300 కిలోమీటర్ల పైపు లైను ద్వారా మక్కా పుణ్యక్షేత్రానికి ఐదు లక్షల క్యూసెక్కుల మంచి నీరు సరఫరా చేసే అర్హత పొందిన సంస్థల జాబితాలో కూడా మేఘా ఉన్నది.

తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రోగ్రెసివ్, రాంకీ, జి.యం.ఆర్ సంస్థలు గతంలో వివిధ రంగాలలో కొన్ని పనులు చేసినా కీలకమైన చమురు రంగంలో మేఘా ప్రవేశమే భారతీయ కంపెనీలకు ఒక కొత్త ప్రారంభమని చెప్పవచ్చు. భారత వాణిజ్య విజయాలలో ఇదొక ఉజ్వల అధ్యాయం. ప్రపంచ వ్యాప్తంగా హైదరాబాద్ ఐటీ సంస్థల జైత్రయాత్రను ఇంజినీరింగ్ సంస్థలూ కొనసాగించాలి.

# గణపతి శోభాయాత్ర రూట్ మ్యాప్ పరిశీలించిన ఎమ్మెల్యే ధన్ పాల్

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 23, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

నగరంలో వినాయకుడి శోభాయాత్రకు అధికారులు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అధికారులకు సూచించారు. బుధవారం నగరంలోని దుబ్బ చౌరస్తా నుంచి లలితా మహల్, గాంధీ గంజ్, నెహ్రూ పార్క్, గాంధీ చౌక్, పవన్ టాకీస్, గాజుల్ పేట్, పెద్ద బజార్, గోల్ హనుమాన్ మీదుగా వినాయకుల బావి వరకు శోభాయాత్ర రూట్ మ్యాప్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఇందూరులో నిర్వహించే గణపతి శోభాయాత్ర ఎంతో ప్రత్యేకమైనది అన్నారు. సుమారు వందేళ్లుగా అనంత చతుర్దశి (ఈ నెల 25న)న ప్రత్యేక రథంలో వినాయకుడి శోభాయాత్ర కొనసాగుతుందన్నారు. నగరంలోని అన్ని ప్రాంతాలను పరిశీలించడం జరిగిందని, విద్యుత్, కార్పొరేషన్, పబ్లిక్ హెల్త్, పోలీసు శాఖల సమన్వయంతో పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ప్రధానంగా విద్యుత్ దీపాల ఏర్పాటు, రోడ్లపై గుంతల పూడ్చివేత, అవసరమైన చోట బీటీ రోడ్ల నిర్మాణం, వినాయకుల బావి వద్ద సౌకర్యాలు పరిశీలించడం జరిగిందన్నారు. మండప నిర్వాహకులు శాంతియుతంగా భక్తి శ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో మేయర్ ఉమారాణి, కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్, పబ్లిక్ హెల్త్ ఈఈ తిరుపతి, బీజేపీ కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ, పసునూరి రాము, జగదీష్ కులకర్ణి, బంటు ప్రీతి ప్రవీణ్, ప్రసూన శ్రీనివాస్, జ్యోతి మురళి,



నాయకులు పంచరెడ్డి శ్యామ్, శ్రీనివాస్, మరావర్ కృష్ణ, మహిళా మోర్చ అధ్యక్షురాలు వనిత తదితరులు పాల్గొన్నారు.

# గిరిరాజ్ కళాశాలలో డిగ్రీ స్పాట్ అడ్మిషన్స్

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 23, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

నిజామాబాద్ గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల 2026-27 విద్యాసంవత్సరం స్పాట్ అడ్మిషన్స్ కోసం ఆసక్తి గల విద్యార్థులు సెప్టెంబర్ 24,25వ తేదీలలో లోకల్ విద్యార్థులు ఒరిజినల్ ఎస్సెస్సీ, ఇంటర్ మార్క్ మెమోలు, టిసి, కులం, ఆదాయం, ప్రత్యేక కేటగిరీ సంబంధిత సర్టిఫికెట్లను జతచేసి కళాశాలోనే దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. 26వ తేదీన సీట్ల కేటాయింపు జరుగుతుందని, నాన్ లోకల్ విద్యార్థులు 28,29 తేదీలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వారికి 30వ తేదీన సీట్ల కేటాయింపు జరుగుతుందని, స్పాట్ అడ్మిషన్ పొందినవారు పూర్తి ఫీజు చెల్లించవలసి ఉంటుందన్నారు. స్కాలర్ షిప్ అర్హత ఉండదని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. బి.కాం సీ.ఏ 1, టాక్సేషన్ 1, మల్టీబుల్ డిసబిలిటీ చొప్పున బి.కాం లో 2 ఖాళీలు ఉన్నాయి. బిసిఏ లో ఆటిజం ఫిమేల్ 1, బిఏ ఇంగ్లీష్ మీడియం లోకో డిసబిలిటీ ఫిమేల్ 1, మల్టీబుల్ డిసబిలిటీ 1 , బిఏ స్పెషల్ ఆటిజం ఫిమేల్ 1 ,బిఏ తెలుగు మీడియం బి.సి.బి. ఫిమేల్ 1 చొప్పున బిఏలో మొత్తం 4 ఖాళీలు ఉన్నాయన్నారు. బిఎస్సీ డిజిటల్ ఎలక్ట్రానిక్స్ లో బ్లైండ్నెస్ ఫిమేల్ 1, బిఎస్సీ హెల్త్ కేర్ లో మల్టీబుల్ డిసబిలిటీ జనరల్ 1, ఫిమేల్ 1, ఆటిజం 1,





చొప్పున 3 ఖాళీలు ఉన్నాయి. బిఎస్సీ లైఫ్ సైన్సు లో డెఫ్ హియర్రింగ్ జనరల్ 1, ఫిమేల్ 1, లోకో జనరల్ 2, ఫిమేల్ 1, ఆటిజం జనరల్ 1, ఆటిజం ఫిమేల్ 1, మల్టీబుల్ డిసిబిలిటీ జనరల్ 2, ఫిమేల్ 1 చొప్పున మొత్తం లైఫ్ సైన్సులో 10 ఖాళీలు ఉన్నాయన్నారు. బిఎస్సీ ఆనర్స్ ఎస్సీ జనరల్ 4, ఎస్టీ జనరల్ 3, ఫిమేల్ 1, ఎన్సిసి జనరల్ 1, క్యాప్ ఫిమేల్ 1, లోకో ఫిమేల్1, మల్టీబుల్ డిసబిలిటీ ఫిమేల్ 1,ఈసీ ఫిమేల్ 1, డెఫ్ హియరింగ్ జనరల్ 1 చొప్పున 14 ఖాళీలు ఉన్నాయని ప్రిన్సిపాల్ తెలిపారు. రిజర్వేషన్ ఆధారంగా ఖాళీలు నింపబడుతాయని, అభ్యర్థులు లేని పక్షంలో నిబంధనల ప్రకారం సీట్లు కేటాయించబడతాయన్నారు. పూర్తి వివరాలకు కళాశాలను సంప్రదించాలని తెలిపారు.

# వయో వృద్ధుల సాధికారిత రాష్ట్ర పురస్కారాలు 2026 ప్రధానం కొరకు దరఖాస్తుల స్వీకరణ

మన మీ వార్త సెప్టెంబర్ 23 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం అక్టోబర్1, 2026 సందర్భంగా శ్రీయుత డైరెక్టర్, దివ్యాంగుల, వయో వృద్ధుల మరియు ట్రాన్స్ జెండర్స్ పర్సన్స్ సాధికారత శాఖ, హైదరాబాద్ వారి ఆదేశానుసారం వృద్ధుల సాధికారత కోసం సేవలందిస్తున్న అర్హులైన వ్యక్తులు లేదా సంస్థల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాము.

ఎ. వ్యక్తిగత కేటగిరి నందు:

1. వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన సీనియర్ సిటిజన్లు: వయసు పైబడినప్పటికీ, ఈ క్రింది రంగాలలో గణనీయమైన మరియు చెప్పుకోదగిన కృషి చేసిన సీనియర్ సిటిజన్లు: సామాజిక సేవ మరియు సమాజ అభివృద్ధి,విద్య,వైద్య మరియు ఆరోగ్య సేవలు, కళలు, సాహిత్యం మరియు సంస్కృతి,క్రీడలు మరియు ఆటలు,వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాలు, సైన్స్,టెక్నాలజీ మరియు ఇన్నోవేషన్,పబ్లిక్ సర్వీస్, పర్యావరణం మరియు సమాజ సంక్షేమం.

2. వయోవృద్ధుల సంక్షేమం కోసం అసాధారణమైన సేవలను అందిస్తున్న వ్యక్తులు,నిరంతర సహకారం అందించిన వ్యక్తులు: వయోవృద్ధుల రక్షణ మరియు సంక్షేమం,వయోవృద్ధుల శారీరక, మానసిక మరియు సామాజిక శ్రేయస్సును ప్రోత్సహించడం, వయోవృద్ధుల జీవన నాణ్యతలో గణనీయమైన మెరుగుదలకు దారితీసే మరేదైనా కార్యాచరణ.

బి. సంస్థాగత వర్గం:

3. వయోవృద్ధులకు అసాధారణమైన సేవలను అందిస్తున్న సంస్థలు/సంఘాలు/స్వచ్ఛంద సంస్థలు, వయోవృద్ధుల సంక్షేమం, సంరక్షణ, రక్షణ మరియు సాధికారత కోసం నిరంతర, వినూత్న మరియు ఆదర్శప్రాయమైన సేవలను అందిస్తున్న సంస్థలు, వయోవృద్ధుల సంఘాలు, ఎన్జీవోలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు లేదా ఇతర సంస్థలు.

పైన పేర్కొనబడిన కేటగిరీల వారిగా దరఖాస్తు ఫారం మరియు మార్గదర్శకాల కొరకు www.wdsc.telangana.gov.in వెబ్ సైట్ సందర్శించగలరు. దరఖాస్తుదారుడు పూర్తి చేసిన దరఖాస్తు ఫారంతో పాటు సంబంధిత ధ్రువపత్రాలు జతపరిచి ఈనెల 26 లోపు జిల్లా సంక్షేమ శాఖ వరంగల్ నందు సాయంత్రం 5:00 గంటలలోపు హార్డ్ కాపీని సమర్పించగలరు.

జిల్లా సంక్షేమ అధికారి
మహిళా,శిశు,దివ్యాంగుల,వయోవృద్ధుల మరియు ట్రాన్స్ జెండర్స్ సంక్షేమ శాఖ, వరంగల్ జిల్లా

# రామంతాపూర్ చిన్న చెరువు సుందరీకరణకు రూ.2 కోట్ల సి ఎస్ ఆర్ నిధులు





**--తక్షణమే అభివృద్ధి పనులు చేపట్టాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశం**

**---పరమేశ్వర్ రెడ్డి కృషితో అభివృద్ధి పనులకు మార్గం సుగమం**

రామంతాపూర్, సెప్టెంబర్ 23 ( మన మీ వార్త):

రామంతాపూర్‌లోని చిన్న చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులకు మార్గం సుగమమైంది. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కృషితో చెరువు అభివృద్ధి పనులకు జూ= నిధులు సమకూరనున్నాయి.బుధవారం రామంతాపూర్‌కు చెందిన గంగపుత్ర సంఘం ప్రతినిధులతో కలిసి పరమేశ్వర్ రెడ్డి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను కలిశారు. గతంలో చిన్న చెరువు అభివృద్ధికి సరిపడా నిధులు కేటాయించకపోవడంతో పాటు కొన్ని సాంకేతిక కారణాల వల్ల అభివృద్ధి, సుందరీకరణ పనులు చేపట్టలేకపోయిన విషయాన్ని ఆయన కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. గతంలో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంతో పాటు, ఈసారి అవసరమైన నిధులు మంజూరు చేసి పనులను సకాలంలో పూర్తి చేయాలని కోరారు.పరమేశ్వర్ రెడ్డి విజ్ఞప్తిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ సానుకూలంగా స్పందించారు. హబ్సిగూడలోని జెన్‌పాక్ట్ నిర్వాహకులతో ఫోన్‌లో మాట్లాడి సి ఎస్ ఆర్ నిధుల కింద తక్షణమే రూ.2 కోట్లను కేటాయించాలని కోరారు. ఇందుకు జెన్‌పాక్ట్ నిర్వాహకుల నుంచి సానుకూల స్పందన రావడంతో చిన్న చెరువులో సుందరీకరణ, అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు.ఇవి



తొలి విడత నిధులేనని, చెరువు అభివృద్ధి పనులకు పూర్తి స్థాయిలో అంచనా రూపొందించిన అనంతరం అవసరమైన మిగిలిన నిధులను కూడా మంజూరు చేయనున్నట్లు రంగనాథ్ తెలిపారు. అదేవిధంగా పరమేశ్వర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు రామంతాపూర్ పెద్ద చెరువు వద్ద గంగపుత్రులకు చేపల దుకాణాలు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించనున్నట్లు హైడ్రా కమిషనర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సందీప్, పూస సత్తన్న, గూడమణి భాస్కర్, రఫీక్, అశోక్, జంపయ్య, అంజయ్య, గంగయ్య, శివ, శ్రీకాంత్ యాదవ్, భాస్కర్, బుల్లెట్ అశోక్, మహేష్, మతీన్, సాయి, సలీమ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## చెత్త బుట్టలు పంపిణీ చేసిన జీడిపల్లి సర్పంచ్ నర్సుగారి కృష్ణ



మనోహరాబాద్ సెప్టెంబర్ 23 మన మీ వార్త ప్రతినిధి

మండల పరిధిలోని జీడిపల్లి గ్రామంలో సర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యుల చేతుల మీదుగా గ్రామస్తులకు ఇంటింటి చెత్తబుట్టల పంపిణీ చేశారు. సర్పంచ్ మాట్లాడుతు నాలుగు రకాలుగా చెత్తను తడి, పొడి, ప్లాస్టిక్, ఇతర భాగాలుగా విభజించి వాడుకోవాలని సూచించారు. గ్రామాన్ని స్వచ్ఛంగా తీర్చిదిద్దేందుకు యువత గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, ఉప సర్పంచ్ రాజు వార్డు సభ్యులు శ్రీనివాస్ బైరి రాజు హరిబాబు గ్రామస్తులతోపాటు మహిళలు పాల్గొన్నారు.

## థాంగ్-టా( మార్షల్ ఆర్ట్స్) క్రీడాకారిణికి పూడూరి జితేందర్‌రెడ్డి ఆర్థిక ప్రోత్సాహం

ఉప్పల్, సెప్టెంబర్ 23 ( మన మీ వార్త):

ఉప్పల్ డివిజన్‌లోని శాంతినగర్‌కు చెందిన ఇంటర్ విద్యార్థిని వేద్రశ్రీ 32వ జాతీయ థాంగ్-టా (మార్షల్ ఆర్ట్స్) ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైంది. జమ్మూకశ్మీర్‌లో సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 4వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ స్థాయి పోటీల్లో అండర్-52 కేజీల విభాగంలో ఆమె పాల్గొననుంది.జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు జమ్మూకశ్మీర్‌కు వెళ్లాల్సి ఉండటంతో ప్రయాణం, ఇతర ఖర్చులు భారంగా మారడంతో వేద్రశ్రీ కుటుంబ సభ్యులు ఉప్పల్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పూడూరి జితేందర్‌రెడ్డి (ఉప్పల్ బీజేఆర్)ను సంప్రదించారు. దీనిపై వెంటనే స్పందించిన జితేందర్‌రెడ్డి రూ.15 వేల ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించేందుకు ముందుకొచ్చారు. ఈ మొత్తాన్ని బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా వేద్రశ్రీ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వేద్రశ్రీ జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని, ఉప్పల్ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పూడూరి జితేందర్‌రెడ్డి ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు.



## హబ్సిగూడ శ్రీ వినాయక అసోసియేషన్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కంది శ్రవణ్ రెడ్డి-ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు అన్నదాన వితరణ చేసిన కంది శ్రవణ్ రెడ్డి

హబ్సిగూడ, సెప్టెంబర్ 23 ( మన మీ వార్త):

హబ్సిగూడ స్ట్రీట్ నంబర్-1 సాయిబాబా టెంపుల్ శ్రీ వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం, ఉత్సవ కమిటీ ఆర్గనైజర్ నానాపురం శివరాజ్ మాదిగ ఆయనకు శాలువా కప్పి ఆహ్వానించారు. అనంతరం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు స్వయంగా అన్నదాన వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గన్నారం విజయ్ కుమార్, రామాలయం ఛైర్మన్ చింతల బాబూరావ్, జావేద్, వంగూరి నర్సింగ్ రావు, చింతల లక్ష్మీ నారాయణ, కమిటీ సభ్యులు గుంటి సాయి కుమార్, రాజ్ కుమార్ (టింకు), యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసు నాయక్, సుమన్ నాయక్, వినోద్ కుమార్, శరత్ తరుణ్ రాజ్, రాకేష్, మురళి, సాయి కిరణ్, అశిష్ వర్ధన్ (పింటు), సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





## మల్కం పోటీలకు వెళుతున్న క్రీడాకారులకు ట్రాక్ సూట్ కిట్లను బహుకరించిన స్పోర్ట్స్ మెన్ యం,రమాకాంతరెడ్డి

ఉప్పల్, సెప్టెంబర్ 23 ( మన మీ వార్త )

ఉత్తర ప్రదేశ్ ఝాన్సీ జిల్లాలో ఈనెల 25 నుండి 28 వరకు మల్కం నేషనల్ పోటీలు జరగనున్నాయి , ఆల్ ఇండియా ఇన్విటేషన్ మల్కం నేషనల్ పోటీలకు వెళ్లనున్న తెలంగాణ క్రీడాకారులకు అభినందనలు తెలియజేస్తూ ట్రాక్ షూట్ కిట్లను బహుకరించిన తెలంగాణ మల్కాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం రమాకాంత్ రెడ్డి, ఈ సందర్భంగా రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలలో పాల్గొనాలని అన్నారు, క్రీడాకారులు అండర్ 16 బాలికలు ఆర్,గాయత్రి, డి,హార్షిత డి,శారద,ఎస్,నవ్య శ్రీ, బాలురు. కే,మేఘనాథ్, ఎస్,వరుణ్, కోచ్ సూకపాల్,తదితరులకు అభినందనలు తెలియజేశారు



# వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పటిష్ట ఏర్పాట్లు

- 17 చెరువుల్లో 30 క్రేన్ల ఏర్పాటు..
- రూ.2 కోట్లతో ప్రత్యేక ఏర్పాట్లులి
- అన్ని శాఖల సమన్వయంతో నిమజ్జన కార్యక్రమాల నిర్వహణ

మన మీ వార్త సెప్టెంబర్ 23 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వినాయక నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి, హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయ్ తెలిపారు.

బుధవారం వరంగల్ జిల్లా పరిధిలోని చిన్నవడ్డేపల్లి చెరువు వద్ద కుడా చైర్‌పర్సన్ శ్రీమతి గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్నతో కలిసి ఆమె వినాయక నిమజ్జన కార్యక్రమాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ బల్దియా పరిధిలోని 17 చెరువుల్లో నిమజ్జనానికి 30 క్రేన్లను ఏర్పాటు చేసి, మొత్తం రూ.2 కోట్లతో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

జీడబ్ల్యూఎంసీతో పాటు రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, మత్స్య, మైనింగ్ తదితర శాఖలను సమన్వయం చేస్తూ హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, బల్దియా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు వివరించారు.

నిమజ్జన కార్యక్రమాలకు నగరం మొత్తం శోభాయమానంగా ముస్తాబైందని, గురువారం సాయంత్రం వరకు సుమారు 8 వేల వినాయక విగ్రహాలు నిమజ్జనం అయ్యే అవకాశం ఉందని తెలిపారు. నిమజ్జన ప్రాంతాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రతా చర్యలు, క్రేన్లు, సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.

పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో మట్టి విగ్రహాల వినియోగాన్ని మరింత ప్రోత్సహించడం ద్వారా చెరువుల కాలుష్యాన్ని నివారించవచ్చని ప్రజలకు సూచించారు.

వాతావరణ శాఖ నివేదిక ప్రకారం రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, భక్తులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వీలైనంత త్వరగా గణేశ్ విగ్రహాల నిమజ్జనం పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి శ్రీమతి చాహత్ బాజ్‌పాయ్ విజ్ఞప్తి చేశారు. నిమజ్జన సమయంలో అధికారులు, పోలీస్ సిబ్బంది సూచనలను పాటిస్తూ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. నిమజ్జనం అనంతరం చెరువుల్లో మిగిలే విగ్రహాల అవశేషాలను తొలగించడం బల్దియాకు కీలక బాధ్యతగా పేర్కొంటూ, వాటిని పూర్తిస్థాయిలో తొలగించి చెరువులను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. కార్యక్రమాలు పూర్తయిన అనంతరం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించి అవసరమైన చెరువుల్లో పూడికతీత, శుభ్రత కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.

నీటి నిల్వ అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని, నగరవ్యాప్తంగా 145 మంది గజ ఈతగాళ్లతో పాటు డీఆర్ఎఫ్ సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు చాహత్ బాజ్‌పాయ్ తెలిపారు.

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలోని ప్రధాన చెరువుల వద్ద అన్ని శాఖల సమన్వయంతో బల్దియా ఆధ్వర్యంలో పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నిమజ్జన కార్యక్రమాలు గురువారం వరకు కొనసాగే అవకాశం ఉన్నందున అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న మాట్లాడుతూ వినాయక నిమజ్జన కార్యక్రమాలను సురక్షితంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో సమగ్ర కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. నిమజ్జన ఏర్పాట్ల కోసం రూ.2 కోట్లను వెచ్చించి, 17 చెరువుల్లో 30 క్రేన్లతో పాటు పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, లైటింగ్, ట్రాఫిక్ నిర్వహణ, అత్యవసర సేవలకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. నిమజ్జన ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య బృందాలను అందుబాటులో ఉంచి, ఎప్పటికప్పుడు చెత్తను తొలగించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. విగ్రహాల నిమజ్జనం పూర్తయిన వెంటనే చెరువుల పరిసరాలను శుభ్రం చేసి, విగ్రహాల అవశేషాలను సకాలంలో తొలగించేలా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

భక్తులు అధికారులకు సహకరించి నిర్దేశించిన నిమజ్జన ప్రాంతాల్లోనే విగ్రహాలను నిమజ్జనంన చేయాలని, చెరువుల్లోకి దిగకుండా భద్రతా సిబ్బంది సూచనలను తప్పనిసరిగా పాటించాలని కమిషనర్ వెంకన్న కోరారు. ప్రజలు, భక్తులు, గణేష్ ఉత్సవ నిర్వాహకుల సహకారంతో నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా, పర్యావరణహితంగా విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, వరంగల్ అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్ అదనపు కమిషనర్ జోనా, బల్దియా సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజ్‌కుమార్, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఆర్డీవో సుమ జీడబ్ల్యూఎంసీ, కుడా, రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, మత్స్య, మైనింగ్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్న వడ్డేపల్లి, ఉర్సు, చెరువులో ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం

మన మీ వార్త సెప్టెంబర్ 23 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.




వరంగల్‌లోని చిన్న వడ్డేపల్లి చెరువులో వినాయక నిమజ్జనోత్సవాలు బుధవారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. గణనాథుని నిమజ్జన కార్యక్రమాన్ని కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న, సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత కొబ్బరికాయలు కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం భక్తులు తీసుకువచ్చిన గణపతి విగ్రహాలను చిన్న వడ్డేపల్లి చెరువులో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. క్రేన్ల సహాయంతో, చెరువులో ఏర్పాటు చేసిన నీటి తెప్పల ద్వారా విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రక్రియను అధికారులు స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి మాట్లాడుతూ.. చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద గణేష్ నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టారని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ.. వినాయక నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా పోలీస్, రెవెన్యూ, జీడబ్ల్యూఎంసీ, కుడా, విద్యుత్, ఇరిగేషన్, మత్స్య, ఆర్అండ్‌బీ, అగ్నిమాపక తదితర శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో వర్ష సూచన ఉన్నందున భక్తులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నిమజ్జన సమయంలో భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. నిమజ్జన ప్రాంతంలో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, తాగునీరు తదితర సౌకర్యాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు, రెవెన్యూ, జీడబ్ల్యూఎంసీ, కుడా తదితర శాఖల అధికారులు, సిబ్బంది విధుల్లో పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన లక్ష్మణ్ చందా మండల కాంగ్రెస్ కమిటీ

లక్ష్మణ్ చందా, సెప్టెంబర్ 23(మన మీ వార్త)



మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కమిటీ సమావేశం కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోంద్ర నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఉపాధ్యక్షులుగా గరిపెల్లి గంగాధర్ గౌడ్, బుర్రి మహేష్, ప్రధాన కార్యదర్శులుగా బాపట్ల ఆశన్న, విలేశ్వరం నరసయ్య,బన్నెబోయిన పోశెట్టి,నల్ల రాజశేఖర్ రెడ్డి,కార్యదర్శులుగా పుట్టి హరీష్, మేకల వంశీ, గుగులవత్ సంతోష్ లక్కాల,ఎర్రబోయిన శ్రీకాంత్, షేక్ కలీం, కోమటి రమేష్ మరియు కమిటీ సభ్యులుగా బెలగాం నరేష్, కుంటాల శ్రీనివాస్,మాలావత్ వెంకట్రావు, సబ్బని నరసయ్య దగరి లక్ష్మి, తాండ్ర రాజేశ్వర్, బొజ్జ అశోక్, కొక్కుల అశోక్ నియమితులైనట్టు లక్ష్మణ్ చందా కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కొండ్ర నరేష్ రెడ్డి తెలిపారు. ఈ నియమాకాలతో కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలు మరింత చురుగ్గా ఆర్ సాగుతాయని కాంగ్రెస్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. మరియు పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కొండ్ర నరేష్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినాయక చవితి వేడుకల్లో బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్

- చిల్కానగర్, ఉప్పల్, బీరప్ప గడ్డలో పలు మండపాలను సందర్శించిన మాజీ కార్పొరేటర్




చిలుకానగర్, సెప్టెంబర్ 23 ( మన మీ వార్త):

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని చిల్కానగర్, ఉప్పల్, బీరప్ప గడ్డ డివిజన్ల పరిధిలో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాల్లో మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు. వివిధ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని, నిర్వాహకులు, భక్తులు, స్థానిక ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు అన్నవితరణ చేశారు. మండపాల నిర్వాహకులతో పాటు యువత, మహిళలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలను పలకరించి పండుగ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు.వినాయక చవితి సందర్భంగా ప్రజలు పెద్ద సంఖ్యలో మండపాల వద్దకు చేరుకోవడంతో ఆయా ప్రాంతాల్లో పండుగ సందడి నెలకొంది. బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పలు మండపాలను వరుసగా సందర్శిస్తూ స్థానికులతో మాట్లాడి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు.కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, మహిళలు, యువత, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాచారం ఎర్రకుంటలో వినాయక మండపాన్ని సందర్శించిన మందుముల పరమేశ్వర్ రెడ్డి

- టీం శివాజీ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

నాచారం సెప్టెంబర్ 23 ( మన మీ వార్త):



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నాచారం ఎర్రకుంట చెరువు కట్ట సమీపంలో టీం శివాజీ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న యువసేన ప్రతినిధులను ఆయన అభినందించారు.ఈ సందర్భంగా మండప నిర్వాహకులు, యువసేన సభ్యులు పరమేశ్వర్ రెడ్డికి స్వాగతం పలికారు. ప్రాంతంలో పండుగ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో మండపాలను సందర్శిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తుంగ తిరుపతి, టీం శివాజీ యువసేన ప్రతినిధులు సందీప్, సాగర్, రాజు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ కోసం అల్పాహారం

- మండల విద్యాధికారి బుచ్చయ్య నాయక్

సెప్టెంబర్ 23 మన మీ వార్తా ప్రతినిధి వెల్దుర్తి



విద్యార్థుల ఆరోగ్యం మెరుగు కోసమే ప్రభుత్వం అల్పాహారం ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి బుచ్చయ్య నాయక్ తెలిపారు. మండలంలోని కుకునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు అల్పాహారం అందించి పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన అల్పాహార పథకంలో విద్యార్థులకు అల్పాహారం చిరుధాన్యాలు మిల్లెట్లతో ఇడ్లీలు తో పాటు ఇతర అల్పారా అందిస్తారని తెలిపారు దీంతోపాటు రోజువారిగా విద్యార్థులకు పౌష్టికాహారం రాగిజావ విద్యార్థులకు అందిస్తున్నారనిబుచ్చ నాయక్ తెలిపారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాయిలు, ఉప సర్పంచ్ నవీన్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీతారాం, సంతోష్, పద్మారావు, అక్బర్ అలీ,రవి, నాగరాజు దామోదర్, శశిరేఖ,గాయత్రి, ఆరోగ్యమ్మ, రేణుక,నీలిమ మొదలైన వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

## వినాయక మండపంలో సన్మానం చేసిన వార్డు సభ్యులు

- మేజర్ గ్రామపంచాయతీ రేగొండ మండల రేగొండ సర్పంచ్ దంపతులను సన్మానించారు



పరకాల ప్రతినిధి మన మీ వార్త

శ్రీ మహాగణపతి నవరాత్రి ఉత్సవాలు ముగించుకుని ఉద్వాసన పూజ అనంతరం మల్లారెడ్డిపల్లి వీధిలో గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేసిన రేగొండ సర్పంచ్ వారణాసి మౌనిక అంజి దంపతులను స్థానిక పరకాల పురపాలక మాజీ కౌన్సిలర్ శనిగరపు రజిని నవీన్ లిగారు మాజీ కుంకుమేశ్వర దేవస్థాన చైర్మన్ చందుపట్ల నరసింహారెడ్డి మరియు గణేష్ ఉత్సవ కమిటీ పెద్దలు , సభ్యులు సన్మానించడం జరిగింది

## సమ్మక్క కుటుంబానికి రవి పటేల్ పరామర్శ

భూపాలపల్లి సెప్టెంబర్ 23 (మీవార్త)



చిత్రపటానికి పూలమాలవేసి ఆర్థిక సాయం అందజేస్తున్న రవి పటేల్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రూరల్ నాగారం గ్రామంలో ఇటీవల మరణించిన మడే సమ్మక్క దశదిన కార్యక్రమానికి బుధవారం రోజున తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ హాజరై అధికార ప్రతినిధి మడే సంతోష్ గారి నానమ్మ మడే సమ్మక్క కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నిరుపేద కుటుంబానికి పార్టీ తరపున రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం రవి పటేల్ మాట్లాడుతూ, పార్టీ కోసం నిరంతరం క్రమశిక్షణతో, నిబద్ధతతో పనిచేస్తున్న జిల్లా అధికార ప్రతినిధి మడే సంతోష్ కుటుంబానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా పార్టీ తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగారం టీఆర్పీ గ్రామ కమిటీ అధ్యక్షుడు చిడం ధర్మయ్య జిల్లా ఉపాధ్యక్షులు ఇనుగాల ప్రణయ్ రాజ్, క్రమశిక్షణ కమిటీ సభ్యులు గండు కరుణాకర్, పిట్టల వెంకటేష్, మోటపోతుల సమ్మయ్య, జిల్లా కోశాధికారి జినుకల శ్రీను, వ్యవసాయ విభాగం అధ్యక్షులు పింగిడి శంకరయ్య, కార్మిక విభాగం అధ్యక్షుడు, భూపాలపల్లి మండల అధ్యక్షుడు మీసాల రాజు, మనోహర్రావు మండల అధ్యక్షుడు మేనం సంతోష్, నాగారం గ్రామ కమిటీ నాయకులు, టీఆర్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా ఇన్‌ఛార్జి అదనపు కలెక్టర్‌గా రాథోడ్ రమేష్ బాధ్యతల స్వీకరణ

నిర్మల్ జిల్లా, సెప్టెంబర్ 23(మన మీ వార్త)



నిర్మల్ జిల్లా ఇన్‌ఛార్జి అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా డీఆర్వో రాథోడ్ రమేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో ఆయన అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం పలువురు జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు రాథోడ్ రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పరిపాలనలోని వివిధ అంశాలు, రెవెన్యూ శాఖకు సంబంధించిన కార్యక్రమాలపై అధికారులు ఆయనకు వివరాలు అందజేశారు. కార్యక్రమంలో డీపీఆర్వో విష్ణువర్ధన్, సివిల్ సప్లై డీఎస్ఓ రాజేందర్, డీఎం సుధాకర్, ఏఓ ప్రవీణ్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపాపయ్యపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం మట్టి గణపతి నిమజ్జన వేడుకలు

- అంబరాన్నంటిన నిమజ్జన వేడుకలు,కన్నుల పండువగా శోభాయాత్ర

మన మీ వార్త సెప్టెంబర్ 23 హుజురాబాద్ ప్రతినిధి



హుజురాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగే, ఈ సంవత్సరం కూడా ఆలయ ఛైర్మెన్ నార్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పర్యావరణశీ కాలుష్యము కాకుడదని మట్టి గణపతి విగ్రహ ప్రతిష్టా చెయ్యడం జరిగింది. ఈ ఆలయంలో మట్టి గణపతి విగ్రహ ప్రతిష్టా చెయ్యడం నేటికీ 10 సంత్సరాలు పూర్తీ అయినది.తొమ్మిది రోజులు ఉదయం, సాయంత్రం ఘనమైన పూజలందుకున్న గణపయ్యకు భక్తులు ఘనంగా బుధవారం వీడ్కోలు పలికారు. రంగు రంగుల కాగితాలు, పూలు, విద్యుద్దీపాలతో అలంకరించిన వాహనాల్లో వినాయకుని కన్నుల పండుగగా శోభయాత్ర నిర్వహించారు. దారి పొడవునా డప్పు చప్పుళ్లు, నృత్యాల హోరీరుతో వైభవంగా సాగిన వినాయక నిమజ్జనం లో అడుగడుగునా గణపయ్యకు భక్తులు నీరాజనం పలికారు. జై గణపతి జై జై గణపతి... గణపతి బొప్ప మోరియా ఆదా లడ్డూ కాలియా అంటూ భక్తులు, నినాదాలు మిన్నంటగా, ప్రత్యేక డీజే చప్పుల్లతో పాటు అతివల కోలాటం, చిన్నారుల కేరింతల నడుమ విఘ్నేశుడిని చెరువులో నిమజ్జనం చేసి 'పోయిరా గణపయ్యా పోయిరా' అంటూ గంగమ్మ ఒడికి చేర్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్, కమిటీ సభ్యులు ,భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సమ్మక్క చిత్రపటానికి పూలమాల వేసిన రవి

- నాగారం గ్రామంలో మడే సమ్మక్క కుటుంబానికి రవి పటేల్ పరామర్శ ఆర్థిక సహాయం అందజేత

పరకాల ప్రతినిధి మన మీ వార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా రూరల్ పరిధిలోని నాగారం గ్రామంలో ఇటీవల మరణించిన మడే సమ్మక్క దశదిన కర్మలకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మడే సంతోష్ నానమ్మ అయిన మడే సమ్మక్క కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నిరుపేద కుటుంబానికి పార్టీ తరఫున రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం రవి పటేల్ మాట్లాడుతూ, పార్టీ కోసం నిరంతరం క్రమశిక్షణతో, నిబద్ధతతో పనిచేస్తున్న జిల్లా అధికార ప్రతినిధి మడే సంతోష్ కుటుంబానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా పార్టీ తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.

**ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:**

నాగారం టీఆర్పీ గ్రామ కమిటీ అధ్యక్షుడు చిడం ధర్మయ్య ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు ఇనుగాల ప్రణయ్ రాజ్, క్రమశిక్షణ కమిటీ సభ్యులు గండు కరుణాకర్, పిట్టల వెంకటేష్, మోటపోతుల సమ్మయ్య, జిల్లా కోశాధికారి జినుకల శ్రీను, వ్యవసాయ విభాగం అధ్యక్షులు పింగిడి శంకరయ్య, కార్మిక విభాగం అధ్యక్షుడు, భూపాలపల్లి మండల అధ్యక్షుడు మీసాల రాజు, మనోహర్రావు మండల అధ్యక్షుడు మేనం సంతోష్, నాగారం గ్రామ కమిటీ నాయకులు, టీఆర్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నోటీసులకే పరిమితమా?

- కీసర సర్కిల్ అధికారుల తీరుపై పలు ప్రశ్నలు!
- కీసర, తూముకుంట, శామీర్‌పేట్ ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలపై చర్యలు ఎక్కడ?

మీ వార్త 23 సెప్టెంబర్



కీసర సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారుతోంది. కీసరతో పాటు తూముకుంట, శామీర్‌పేట్ ప్రాంతాల్లో అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయనే ఆరోపణలు, ఫిర్యాదులు వినిపిస్తున్నప్పటికీ అధికారులు కేవలం నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారా? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

**నోటీసులు ఇస్తారు... మరి తర్వాత?**

అక్రమ నిర్మాణం గుర్తిస్తే నోటీసు ఇవ్వడం అధికారుల బాధ్యతలో ఒక భాగమే. అయితే నోటీసుల తర్వాత నిర్మాణం ఆగిందా? అనుమతులు ఉన్నాయా? నిబంధనలు ఉల్లంఘించారా? ఉల్లంఘన నిజమైతే తదుపరి చట్టపరమైన చర్యలు ఏమిటి? అనే విషయాలపై స్పష్టత రావాల్సి ఉంది.

ఇదే అంశంపై తెలంగాణ హైకోర్టు 2026లోని పలు కేసుల్లో కీలక వ్యాఖ్యలు చేసింది. కొన్ని సందర్భాల్లో అధికారులు నోటీసులు జారీ చేసిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోవడం లేదని కోర్టు ప్రస్తావించింది. అక్రమ నిర్మాణాలపై వచ్చిన సమాచారాన్ని పరిశీలించి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కోర్టు ఉత్తర్వుల్లో పేర్కొంది.

**అధికార పార్టీ నేతలతో చేతులు కలిపారా?**

కీసర సర్కిల్ పరిధిలో కొంతమంది అధికారులు అధికార పార్టీకి చెందిన స్థానిక నాయకులతో కుమ్మక్కై అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు, అనుమానాలు స్థానికంగా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణల్లో వాస్తవం ఎంత? అన్నది అధికారిక విచారణలో తేలాల్సి ఉంది.

నిజంగా ఎలాంటి సంబంధాలు లేకపోతే అధికారులు బహిరంగంగా స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలకు ఎవరు అండగా నిలుస్తున్నారు? ఫిర్యాదులు వచ్చినా ఎందుకు పూర్తిస్థాయి చర్యలు ఉండటం లేదు? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

**ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందా?**

అనుమతులు లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నట్లయితే, సంబంధిత అనుమతులు, ఫీజులు, పన్నులు తదితర ప్రభుత్వ ఆదాయ అంశాలపై కూడా ప్రశ్నలు తలెత్తుతాయి.

అందుకే కీసర సర్కిల్ పరిధిలోని కీసర--తూముకుంట--శామీర్‌పేట్ ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, అనుమతులు, సాంక్షన్ ప్లాన్లు, పన్నులు, నిర్మాణ నిబంధనలను అధికారులు బహిర్గతం చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది.

**ఉన్నతాధికారులు దృష్టి సారించాలి**

నోటీసులు జారీ చేయడం మాత్రమే కాకుండా, నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణాలపై చట్టప్రకారం తుది చర్యలు తీసుకున్నారా లేదా అన్నదానిపై ఉన్నతాధికారులు సమీక్ష చేయాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

కీసర సర్కిల్‌లో అక్రమ నిర్మాణాల వెనుక ఎవరి అండ ఉంది? నోటీసుల తర్వాత చర్యలు ఎందుకు కనిపించడం లేదు?

ప్రభుత్వ ఆదాయానికి నష్టం జరుగుతోందా?

అధికారులు సమగ్ర విచారణకు సిద్ధమా?

ఈ ప్రశ్నలకు సంబంధిత అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన సమయం వచ్చింది.

# హనుమకొండ చిన్న వడ్డేపల్లి చెరువులో ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం

- ప్రశాంత వాతావరణంలో నిమజ్జన వేడుకలు
- గణనాథునికి ఘనంగా వీడ్కోలు
- కుడా ఛైర్ పర్సన్ గుండు సుధారాణి

మన మీ వార్త సెప్టెంబర్ 23 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





కొబ్బరికాయలు కొట్టి నిమజ్జన వేడుకలను ప్రారంభించిన కుడా ఛైర్‌పర్సన్ గుండు సుధారాణి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న వరంగల్‌లోని చిన్న వడ్డేపల్లి చెరువులో వినాయక నిమజ్జనోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.

గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని కుడా ఛైర్‌పర్సన్ గుండు సుధారాణి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత కొబ్బరికాయలు కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. భక్తులు తీసుకువచ్చిన గణపతి విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేశారు. క్రేన్ సహాయంతో కుడా చైర్ పర్సన్ గుండు సుధారాణి, కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద, మున్సిపల్ కమిషనర్ వెంకన్న, డీసీపీ కవిత చెరువులో ఏర్పాటు చేసిన నీటితెప్పలపై దిగి విగ్రహాలను స్వయం గా నిమజ్జనం చేయడంతో పాటు....నిమజ్జన ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కుడా ఛైర్‌పర్సన్ గుండు సుధారాణి మాట్లాడుతూ... చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద గణేష్ నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయడం జరిగిందన్నారు.

చిన్న వడ్డేపల్లి చెరువుకు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 2500 విగ్రహాలు నిమజ్జనానికి రానున్నాయని పేర్కొన్నారు.

దీనితో పాటు కుడా పరిధిలో ఉన్న అన్నీ నిమజ్జన పాయింట్ ల వద్ద అధికారులు తగు ఏర్పాట్లు చేసారన్నారు .వినాయక నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకు విధులు నిర్వహిస్తున్న పోలీస్, రెవిన్యూ, +ఔవీజ, కుడా,విద్యుత్, ఇరిగేషన్, మత్స్య శాఖ, ఆర్ అండ్ బి, ఫైర్ తదితర అన్నీ శాఖల అధికారులను కుడా చైర్ పర్సన్ అభినందించారు

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా వివిధ ప్రాంతాల్లో ప్రతిష్టించిన గణనాథుల విగ్రహాలను భక్తులు ప్రత్యేక పూజలు, భజనలు, కోలాటాలు, డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా చిన్న వడ్డేపల్లి చెరువు వద్దకు తీసుకురాగా క్రేన్ల సహాయంతో ప్రత్యేకంగా తయారు చేసిన తెప్పల్లో చెరువు నీటిలో నిమజ్జనం చేశారు.

వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేశారు.

నిమజ్జన ప్రాంతంలో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, తాగునీరు తదితర సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించారు.

భక్తులు ప్రశాంత వాతావరణంలో గణనాథుడి నిమజ్జన వేడుకలను నిర్వహించుకునేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

మన మీ వార్త సెప్టెంబర్ 23 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ప్రజల అవసరం నిమిత్తం టోల్‌ఫ్రీ నంబర్ 18004253424 లేదా 9154252936 వరంగల్, సెప్టెంబర్ 23: వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికారులు సూచించారు. భారీ వర్షాల సమయంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని, లోతట్టు ప్రాంతాలు, చెరువులు, వాగులు, నాలాల సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వర్షాల కారణంగా నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నందున వాగులు, కాలువలు, చెరువులు దాటే ప్రయత్నం చేయవద్దని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో ఏవైనా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్నట్లు అయితే ప్రజల అవసరం నిమిత్తం టోల్‌ఫ్రీ నంబర్ 18004253424 లేదా 9154252936కు ఫోన్ చేసి సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

# మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసుల పంపిణీ త్వరగా పూర్తి చేయాలి.

- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు నవంబర్ 6 వరకు అవకాశం.
- ఎన్నికల నమోదు అధికారి ఆర్డీవో కృష్ణవేణి.

మన మీ వార్త సెప్టెంబర్ 23 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





ప్రత్యేక సమగ్ర సవరణ--2026లో భాగంగా మ్యాపింగ్ కాని ఓటర్లకు సంబంధించిన నోటీసుల పంపిణీని త్వరగా పూర్తి చేయాలని ఎన్నికల నమోదు అధికారి, ములుగు రెవెన్యూ డివిజనల్ అధికారి, ఆర్డీవో కృష్ణవేణి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు.
బుధవారం జిల్లా రెవెన్యూ కార్యాలయంలో 109--ములుగు శాసనసభ నియోజకవర్గానికి సంబంధించిన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల నమోదు అధికారి ఆర్డీవో, సమావేశం నిర్వహించి, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతి, మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసుల పంపిణీ, దరఖాస్తులు, అభ్యంతరాలు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితా సవరణ షెడ్యూల్‌పై చర్చించారు.
ప్రత్యేక సమగ్ర సవరణలో గుర్తించిన మ్యాపింగ్ కాని వ్యత్యాస కేసులకు సంబంధించి మొత్తం 41,900 నోటీసులు రూపొందించినట్లు తెలిపారు. వీటిలో ఇప్పటివరకు 38,571 నోటీసులు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. మిగిలిన నోటీసుల పంపిణీని నాలుగు రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు.
గత వారం నుంచి బుధవారం వరకు వచ్చిన దరఖాస్తులు, అభ్యంతరాలకు సంబంధించిన జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. ప్రత్యేక సమగ్ర సవరణపై ఏవైనా సూచనలు ఉంటే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గ ఓటరు జాబితా సవరణకు భారత ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్‌ను సమావేశంలో వివరించారు. 2026 నవంబర్ 1వ తేదీని అర్హత తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. 2023 నవంబర్ 1 నాటికి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ, తత్సమాన విద్యార్హత పొందిన అర్హులు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు నమూనా--18లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.
సెప్టెంబర్ 28న బహిరంగ ప్రకటన జారీ చేస్తారని, అక్టోబర్ 15న మొదటి పునఃప్రచురణ, అక్టోబర్ 25న రెండో పునఃప్రచురణ ఉంటుందని తెలిపారు. నమూనా--18 దరఖాస్తుల స్వీకరణకు నవంబర్ 6 చివరి తేదీగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. నవంబర్ 25న ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురిస్తారని, నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు దరఖాస్తులు, అభ్యంతరాలు స్వీకరిస్తారని తెలిపారు. డిసెంబర్ 30న తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు వెల్లడించారు. ఈ షెడ్యూల్ ప్రతులను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు.
ఈ సమావేశంలో ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మంత్రి కి వినతి

సెప్టెంబర్23(మన మీవార్త తుంగతుర్తి ప్రతినిధి)



తిరుమలగిరి మున్సిపాలిటీ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ లో నందాపురం నుండి తిరుమలగిరి మాలిపురం నుండి తిరుమలగిరి నెల్లిబండ తండా నుండి తిరుమలగిరి మరియు నందాపురం నుండి అనంతరం వరకు రోడ్లు మరియు మున్సిపాలిటీ కేంద్రంలో సిసి రోడ్లు డ్రైనేజీలు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు దాదాపు 15 కోట్ల అంచనా తో పనులు సాంక్షన్ చేయాలని నలమాస ఉత్తంకుమార్ రెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి ఎమ్మెల్యే మందుల సామేల్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోవిందమ్మ రవీందర్ కౌన్సిలర్ లు , జక్కుల రమేష్ , కరుపోతుల సోమలక్ష్మి నరేష్ , బత్తుల శకుంతలఅమ్మ , భూక్యా యాకూబ్ నాయక్ , కందకూరి గీత బాబు , సంకేపల్లి జ్యోతి నరోత్తమ రెడ్డి , పత్తేపురం త్రిశూల్ కో ఆప్షన్ మెంబర్లు ఎండీ పాషా , మోడెపు పద్మ వీరేనా , ఎండి జక్కియా జావేద్ , దేశీనాయక్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మోడపు సురేందర్ , మధు, నాని శీను సుమను , కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాటిపాములలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి.

- పుట్టి పెరిగిన గ్రామం లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం నా యొక్క బాధ్యతగా భావిస్తున్నాను

సెప్టెంబర్23( మన మీ వార్త తుంగతుర్తి ప్రతినిధి)





సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు రాష్ట్ర పౌరసరఫరాలు మరియు నీటిపారుదల శాఖ మాత్యులు నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి . పుట్టి పెరిగిన గ్రామం లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం నా యొక్క బాధ్యతగా భావిస్తున్నానని రాష్ట్ర పౌరసరఫరాలు మరియు నీటిపారుదల శాఖ మాత్యులు నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తో కలిసి తిరుమలగిరి మండలం తాటిపాములలో రూ.5 కోట్ల సీఎస్ఆర్ నిధులతో జెడ్పీ హైస్కూల్ బలోపేతం పనులకు, రూ.2 కోట్ల జెన్ కో నిధులతో ప్రైమరీ స్కూల్ బలోపేతం పనులకు శంకుస్థాపన చేశారు. తదనంతరం రూ.16 కోట్లతో యశ్వంత్‌పూర్ వాగుపై నిర్మిస్తున్న చెక్ డ్యామ్-- కమ్-- బ్రిడ్జి పనులను పరిశీలన చేశారు.
అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామం లో మెరుగైన విద్య అందించడానికి 7 కోట్ల నిధులతో హైస్కూల్, ప్రైమరీ స్కూల్ లో అదనపు గదులు నిర్మించడం జరుగుతుందని, ఇట్టి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వీలైనంత త్వరగా ఒక సంవత్సరంలోపు పూర్తి చేసి ఇవ్వాలని గుత్తందారులను మంత్రి ఆదేశించారు.
అలాగే గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేవని మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే మంత్రి ఒక్కొక్క అంగన్వాడి కేంద్రంనకు 20 లక్షలు చొప్పున మొత్తం 4 అంగన్వాడి సెంటర్లకు 80 లక్షలు మంజూరు చేసి మంచి నాణ్యతతో చుట్టూ ప్రహరీ గోడ, టాయిలెట్స్ తో ఆధునిక పద్ధతిలో అంగన్వాడి కేంద్రాలను నిర్మించాలని అన్నారు.
రూ.16 కోట్లతో యశ్వంత్‌పూర్ వాగుపై నిర్మిస్తున్న చెక్ డ్యామ్--కమ్--బ్రిడ్జి పనులను పరిశీలన చేసిన మంత్రి పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని, దేవాదుల ప్రాజెక్టు పూర్తిచేసి తుంగతుర్తి నియోజకవర్గానికి నీరు అందిస్తామని అలాగే సమ్మక్క సారలమ్మ ప్రాజెక్టును కూడా పూర్తి చేస్తామని మంత్రి అన్నారు.
తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యూల్ మాట్లాడుతూ రాబోవు రోజులలో తుంగతుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు రోడ్లు, అంగన్వాడీ కేంద్రాలు, స్త్రీ శక్తి భవనాలు పాఠశాలకు పక్క భవనాలు నిర్మించడం జరుగుతుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కె నరసింహ, సూర్యాపేట మార్కెట్ చైర్మన్ వీణా రెడ్డి, ఆర్డీఓ వేణుమాధవ్, డి సీసీ ప్రెసిడెంట్ గుడిపాటి నరసయ్య, తాటిపాముల సర్పంచ్. బోయ పెల్లి కిషన్. గ్రామ శాఖ అధ్యక్షులు నాయిని కృష్ణ
ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్థానిక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ ఎస్సీ విభాగం సికింద్రాబాద్ జిల్లా సమీక్ష సమావేశం

- కమిటీల ఏర్పాటు, క్షేత్రస్థాయి సమన్వయంపై సమీక్ష



హైదరాబాద్, సెప్టెంబర్ 23 ( మన మీ వార్త):



టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచనల మేరకు టీపీసీసీ ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి, సికింద్రాబాద్ జిల్లా కోఆర్డినేటర్ తుమ్మల సందీప్ భూషణ్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో జిల్లా కమిటీలు, అసెంబ్లీ నియోజకవర్గ కమిటీలు, డివిజన్ కమిటీలు, బూత్ స్థాయి కమిటీలను గుర్తించడం, సమన్వయం చేయడం, వాటి ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేయడంపై ప్రధానంగా చర్చించారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలోని పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమర్థవంతమైన సమాచార మార్పిడి, సమన్వయం కొనసాగిస్తూ టీపీసీసీ ఎస్సీ విభాగాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరంపై సమీక్షించారు. గ్రాస్‌రూట్ స్థాయిలో పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు కమిటీల మధ్య సమన్వయం, బాధ్యతల నిర్వహణ, నిరంతర సమాచార వ్యవస్థపై నాయకులకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ చుక్క శ్రీనివాస్, సికింద్రాబాద్ జిల్లా చైర్మన్ దాసరి శ్యామ్ సుందర్, సికింద్రాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ రాచమళ్ల జగన్మోహన్‌తో పాటు అసెంబ్లీ నియోజకవర్గాలు, డివిజన్, బూత్ స్థాయి కమిటీల చైర్మన్లు పాల్గొన్నారు.

# పటేల్ గూడా లో ఘనంగా మట్టి గణపతి నిమజ్జన కార్యక్రమం

- పటాన్ చేరు సెప్టెంబర్ 23 మీ వార్త ప్రతినిధి :
- ఈర్ల రాజు ఆధ్వర్యంలో..
- తొమ్మిది రోజుల పూజల అనంతరంఅక్కడే నిమజ్జనం..
- పర్యావరణ పరిరక్షణకు ఆదర్శంగా నిలిచిన పటేల్‌గూడ వాసులు..





బీరంగూడ, డివిజన్ పరిధిలోని పటేల్ గూడా లో ఘనంగా మట్టి గణపతి నిమజ్జనం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించి, తొమ్మిది రోజుల పూజల అనంతరం అక్కడే నిమజ్జనం చేసి పటేల్‌గూడ వాసులు ఆదర్శంగా నిలిచారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని పటేల్‌గూడ గ్రామంలో అమీన్‌పూర్ బీజేపీ మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ఆధ్వర్యంలో మట్టి వినాయకుడిని ఏర్పాటు చేశారు. తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉత్సవాల ముగింపు సందర్భంగా భక్తుల సమక్షంలో గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు.పర్యావరణహిత గణపయ్యకు ప్రాధాన్యం: ప్లాస్టర్ ఆఫ్‌పారిస్, రసాయన రంగులతో తయారైన విగ్రహాలకు బదులుగా సహజంగా కలిసిపోయే మట్టి వినాయకులను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. మట్టి విగ్రహాలతో నిమజ్జనం చేయడం ద్వారా నీటి వనరులు, ప్రకృతిని కాలుష్యం నుంచి కాపాడుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు.భక్తితో పాటు బాధ్యత కూడా: ఈర్ల రాజు మాట్లాడుతూ "మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. పండుగ ఆనందంతో పాటు ప్రకృతి పరిరక్షణను సామాజిక బాధ్యతగా భావించాలన్నారు. "వినాయకుడి నిమజ్జనం ప్రకృతికి భారంగా కాకుండా.. ప్రకృతిలోనే కలిసిపోయేలా ఉండాలి" అని సూచించారు.ప్రతి ఇంటా మట్టి గణపయ్య: పర్యావరణహిత గణేష్ ఉత్సవాలపై ప్రజల్లో మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి కుటుంబం, యువజన సంఘం మట్టి విగ్రహాలను ప్రోత్సహిస్తే పర్యావరణ పరిరక్షణకు మరింత దోహదపడుతుందని పేర్కొన్నారు. భక్తి, సంప్రదాయంతో పాటు ప్రకృతిని కాపాడే బాధ్యతను భావితరాలకు అందించాలని అన్నారు.తొమ్మిది రోజుల పూజలకు ముగింపు పలుకుతూ మట్టి వినాయకుడిని అక్కడే నిమజ్జనం చేయడంతో స్థానికులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక యువకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ వినాయక ఊరేగింపు



సెప్టెంబర్ 23 మన మీ వార్తా ప్రతినిధి వెల్దుర్తి



వెల్దుర్తి హనుమాన్ మందిరంలో ప్రతిష్టించిన వినాయక ని మజ్జన ఊరేగింపు బుధవారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హనుమాన్ మందిరం నుండి గ్రామంలోని పలు వీధుల్లో బ్యాండ్ మేళాల చప్పుడుల తోపాటు బ్యాగ్గిల లైటింగ్ మధ్య అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జన ఉత్సవాలు జరిగాయి. యువకులు మహిళలు ఉత్సవ కమిటీ సభ్యులు మహిళలు చేసిన నృత్యాలు అలరించాయి

## విద్యుత్ షాక్ తో ఇంటి పైనుంచి పడి వృద్ధునికి తీవ్ర గాయాలు పరిస్థితి విషమం



శివ్వంపేట, సెప్టెంబరు 23: కూతురు ఇంటికి వచ్చిన ఓ వ్యక్తి విద్యుత్ ఘాతానికి గురై తీవ్రంగా గాయపడిన సంఘటన శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. వెల్దుర్తి మండలం యశ్వంతరావుపేటకు చెందిన ఎల్లయ్య 60 మూడు రోజుల క్రితం గుండ్లపల్లిలోని తన కూతురు ఇంటికి వచ్చాడు. బుధవారం ఉదయం ఇంటిపై బట్టలు ఆరవేస్తున్న సమయంలో సమీపంలో ఉన్న 11 కేవీ విద్యుత్ వైర్లు తగలడంతో ఒక్కసారిగా విద్యుత్ ఘాతానికి గురై కిందపడిపోయాడు. ఈ ఘటనలో ఎల్లయ్యకు తలకు తీవ్ర గాయాలై రక్తస్రావం కావడంతో పరిస్థితి విషమించినట్లు గ్రామస్తులు తెలిపారు. వెంటనే కుటుంబ సభ్యులు, స్థానికులు ఆయనను చికిత్స నిమిత్తం మేడ్చల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు, 24 గంటలు గడిచే వరకు ఏమీ చెప్పలేమని వైద్యులు తెలిపినట్లు సమాచారం. కాగా ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్ల సమస్యను సమస్యను పలుసార్లు అధికారులకు దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోకపోవడంతో ప్రమాదం సంభవించిందని గ్రామస్తులు తెలిపారు.

## కుటుంబ తగాదాలతో వివాహిత అదృశ్యం

శివ్వంపేట మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్ (23):



కుటుంబ తగాదాల నేపథ్యంలో ఓ వివాహిత ఇంటి నుంచి వెళ్లి అదృశ్యమైన సంఘటన భీమ్లా తండా పంచాయతీ పరిధిలోని శంకర్ తండాలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శంకర్ తండాకు చెందిన కేతావత్ శంకర్‌కు తౌర్య తండాకు చెందిన మమత 25 తో ఐదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. గత నెల రోజులుగా కుటుంబ విషయాల్లో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయని పోలీసులు తెలిపారు. బుధవారం ఉదయం సుమారు 7 గంటల సమయంలో శంకర్ పొలం వద్దకు వెళ్లాడు.ఆ సమయంలో మమత ఇంట్లోనే ఉంది.అనంతరం ఉదయం 9 గంటల సమయంలో శంకర్ ఇంటికి తిరిగి వచ్చేసరికి మమత కనిపించలేదు.దీంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువుల ఇంటి వద్ద వెతికినా ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో భర్త శంకర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు.ఆయన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మధుకర్ రెడ్డి తెలిపారు.

## గుండ్లపల్లి గ్రామాన్ని సందర్శించిన జిల్లా విద్యుత్ శాఖ ఇంజనీర్ నారాయణ నాయక్

శివ్వంపేట మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్ (23):



గుండ్లపల్లి లో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను పరిశీలిస్తున్న ఎస్సీ నారాయణ నాయక్

బుధవారం గుండ్లపల్లి లో చోటు చేసుకున్న విద్యుత్ ప్రమాద ఘటనను జిల్లావిద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ నారాయణ నాయక్ సంఘటన స్థలాన్ని సందర్శించారు.ఆయనతో పాటు డీఈ దశరథ్,ఏడీఈ శ్రీనివాస్,ఏఈ జి.నరేందర్ తదితర అధికారులు, సిబ్బంది సంఘటనా స్థలాన్ని పరిశీలించి ప్రమాదకరంగా ఉన్న వైర్లను పరిశీలించి విద్యుత్ సమస్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్సీ నారాయణ నాయక్ మాట్లాడుతూ విద్యుత్ పెండింగ్‌లో ఉన్న విద్యుత్ సమస్యను త్వరితగతిన పూర్తి చేస్తామని, గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

## వర్షంలోనూ పారిశుద్ధ్య సిబ్బంది అవిశ్రాంత సేవలు

- భక్తుల సౌకర్యం కోసం నిమజ్జన కేంద్రాల వద్ద నిరంతర పారిశుద్ధ్య కార్యక్రమాలు

మన మీ వార్త సెప్టెంబర్ 23 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



వరంగల్ నగరంలోని చిన్న వడ్డేపల్లి ఉరుసు గుట్ట చెరువు తదితర నిమజ్జన ప్రాంతాల్లో గణేష్ నిమజ్జనోత్సవం భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న వేళ, వర్షం కురుస్తున్నప్పటికీ పారిశుద్ధ్య సిబ్బంది తమ విధుల్లో ఏమాత్రం వెనుకడుగు వేయకుండా అవిశ్రాంతంగా సేవలందిస్తున్నారు. నిమజ్జన కేంద్రాలు, పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ భక్తులకు పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు కృషి చేస్తున్నారు.

వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పారిశుద్ధ్య కార్మికులు నిమజ్జన ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ, రహదారులు, పరిసరాలను శుభ్రంగా ఉంచుతున్నారు. భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. భక్తుల విశ్వాసానికి, ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పారిశుద్ధ్య సిబ్బంది అందిస్తున్న సేవలు ప్రశంసనీయం.

వారి అంకితభావం, కర్తవ్యనిబద్ధత, సమిష్టి కృషితో నిమజ్జన కేంద్రాల వద్ద పరిశుభ్రతను కాపాడుతూ "స్వచ్ఛ వరంగల్ -- సురక్షిత నిమజ్జనం" లక్ష్యాన్ని సాకారం చేసేందుకు జీడబ్ల్యూఎంసీ నిరంతరం కృషి చేస్తోంది.

## హన్మకొండ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి,

- ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి
- కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు ఫోన్ నెంబర్- 18004251115

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్

మన మీ వార్త సెప్టెంబర్ 23 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



పాయివాతావరణ సూచనల నేపథ్యంలో జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా..ప్రజలు అప్రమత్తం గా ఉండాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తెలిపారు. జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు, వంతెనలు, చెరువులు, జలాశయాలు, రోడ్లు, పాత భవనాలు, తదితర సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, విషయ సూచికలు ఏర్పాటు చేయాలని, అన్ని విభాగాల అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ప్రజలు అవసరమైతే తప్ప బయటకి రాకూడదన్నారు . వర్షాలు, వరదలు వల్ల అత్యవసర సహాయం నిమిత్తం కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉంటారని, ఏదైనా అవసరం ఉంటే 18004251115 నెంబర్ కి తక్షణమే సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్, ఇరిగేషన్, విద్యుత్, సంబంధిత అన్ని విభాగాల సిబ్బంది అప్రమత్తంగా సమన్వయంతో వ్యవహరించాలని, ఎలాంటి విపత్కర పరిస్థితులు ఏర్పడిన ఎదుర్కొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

# మహబూబాబాద్ జిల్లా,నిజం చెరువులో ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం

- ప్రశాంత వాతావరణంలో నిమజ్జన వేడుకలు, గణనాథునికి ఘనంగా వీడ్కోలు,

మన మీ వార్త సెప్టెంబర్ 23 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

ఏర్పాట్ల కోసం జిల్లాస్థాయి ప్రత్యేక అధికారులను మండలాలకు కేటాయించిన :: జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్. నిజాం, జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో ఉన్న చెరువులో వినాయక నిమజ్జనోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. భక్తులు తీసుకువచ్చిన గణపతి విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేశారు. క్రేన్ సహాయంతో, మున్సిపల్ కమిషనర్ చెరువులో ఏర్పాటు చేసిన నీటితెప్పలపై దిగి విగ్రహాలను స్వయం గా నిమజ్జనం చేయడంతో పాటు....నిమజ్జన ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా... నిజం చెరువు వద్ద గణేష్ నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయడం జరిగిందన్నారు. చెరువుకు పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి విగ్రహాలు నిమజ్జనానికి రానున్నాయని పేర్కొన్నారు. దీనితో పాటు జిల్లా పరిధిలో ఉన్న అన్నీ నిమజ్జన పాయింట్ ల వద్ద అధికారులు తగు ఏర్పాట్లు చేసారన్నారు.వినాయక నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకు విధులు నిర్వహిస్తున్న పోలీస్, రెవిన్యూ, మున్సిపల్,విద్యుత్, ఇరిగేషన్, మత్స్య శాఖ, ఆర్ అండ్ బి, ఫైర్ తదితర అన్నీ శాఖల అధికారులు నిమగ్నమై ఉన్నారు, వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా వివిధ ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన గణనాథుల విగ్రహాలను భక్తులు ప్రత్యేక పూజలు, భజనలు, కోలాటాలు, డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా నిజం చెరువు వద్దకు తీసుకురాగా క్రేన్ల సహాయంతో ప్రత్యేకంగా తయారు చేసిన తెప్పల్లో చెరువు నీటిలో నిమజ్జనం చేశారు.



వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేశారు.

నిమజ్జన ప్రాంతంలో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, తాగునీరు , వైద్య శిబిరాలు తదితర సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించారు.

భక్తులు ప్రశాంత వాతావరణంలో గణనాథుడి నిమజ్జన వేడుకలను నిర్వహించుకునేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. నిజాం చెరువు లో నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్రావు, మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి, స్థానిక కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ వినోద్, తహసీల్దార్ రాజేశ్వరరావు, ఈ సందర్భంగా సిపిఓ శ్రీనివాసరావు కురవి మండలం, జిల్లా పశువైద్య అధికారి చిన్న గూడూరు, నెల్లికుదురు జి.మరియన్న, వివిధ మండలాలలో అన్ని విభాగాల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# జీపీఆర్ హౌసింగ్ సొసైటీ బాధితులను ఆదుకోవాలి

పటాన్ చేరు సెప్టెంబర్ 23 మీ వార్త ప్రతినిధి :

- ప్లాట్ల యజమానులను ముంచే కుట్ర జరుగుతోందని ఆరోపణ..
- తెరవెనుక రాజకీయ పెద్దల హస్తం ఉందంటున్న బాధితులు..
- తహసీల్దార్ కార్యాలయం ఎదుట బాధితుల ధర్నా



సంగారెడ్డి: జీపీఆర్ హౌసింగ్ సొసైటీ సభ్యుల సమస్యలను పరిష్కరించి తమ ప్లాట్లను తమకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ బాధితులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఎన్నో ఏళు గా ప్లాట్ల కోసం డబ్బులు చెల్లించి ఎదురుచూస్తున్న తమకు న్యాయం చేయకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.జీపీఆర్ హౌసింగ్ సొసైటీలో ప్లాట్లు కొనుగోలు చేసిన సభ్యుల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా కొందరు వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. తమకు తెలియకుండా ప్లాట్ల విషయంలో కొత్త సమస్యలు సృష్టిస్తున్నారని, దీని వెనుక రాజకీయంగా పలుకుబడి ఉన్న వ్యక్తుల హస్తం ఉందనే అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి ఆధారాలు, అధికారిక నిర్ధారణపై స్పష్టత రావాల్సి ఉంది. సమస్య పరిష్కారం కోసం అధికారులను పలుమార్లు కలిసినా తమకు స్పష్టమైన సమాధానం లభించడం లేదని బాధితులు తెలిపారు. తహసీల్దార్ వ్యవహారశైలిపై కూడా వారు బహిరంగంగా ఆరోపణలు చేశారు. తమ సమస్యను పరిష్కరించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతోనే కార్యాలయం ఎదుట ధర్నాకు దిగాల్సి వచ్చిందని అన్నారు. ఏళ్ల తరబడి తమ కష్టార్జిత డబ్బును ప్లాట్ల కోసం పెట్టుబడిగా పెట్టామని, ఇప్పుడు వాటిపై హక్కు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అవసరమైతే ఉన్నతాధికారులను ఆశ్రయించి, చట్టపరమైన మార్గాల్లోనూ పోరాడతామని తెలిపారు. బాధితుల సమస్యపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి జీపీఆర్ హౌసింగ్ సొసైటీకి సంబంధించిన రికార్డులు, భూమి వివరాలు, ప్లాట్ల యాజమాన్య హక్కులు, గతంలో జరిగిన లావాదేవీలపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తేవాలని బాధితులు కోరుతున్నారు. తమకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## గణేష్ నిమజ్జనం సందర్భంగా మేడిపల్లి పోలీస్ ముందస్తు బందోబస్తు





బోడుప్పల్ సర్కి ల్ సెప్టెంబర్ 23 (మన మీ వార్త)

మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ ఊరేగింపు మార్గాలు, నిమజ్జన ప్రదేశాలు, ట్రాఫిక్ నియంత్రణ పై బుధవారం రోజున బందోబస్తు ఏర్పాటు కార్యక్రమంలో ఎస్‌హెచ్‌ఓ డి.జలేందర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ మరియు డిఐ శ్రీనివాస్, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ జలేందర్ రెడ్డి, మాట్లాడుతూ... మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బందోబస్తుకు హాజరైన పోలీసు సిబ్బందికి వారి వారి డ్యూటీ పాయింట్లు, విధులు, గణేష్ ఊరేగింపు మార్గాలు, నిమజ్జన ప్రదేశాలు, ట్రాఫిక్ నియంత్రణ, జనసందోహం నియంత్రణ మరియు శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన సూచనలు. గణేష్ నిమజ్జనం కార్యక్రమం ప్రశాంతంగా మరియు సజావుగా జరిగేలా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే డీజేలు/అధిక శబ్దం నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, భక్తుల భద్రత మరియు సిబ్బంది మధ్య సమన్వయం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించినారు.

# శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక పర్యటన



**నహుస్నాబాద్** హుస్నాబాద్ శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలను రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల, హాస్టల్‌లోని వసతులను పరిశీలించి విద్యార్థులతో నేరుగా ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థులను వేర్వేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు తెలిపిన సమస్యలను మంత్రి స్వయంగా నోట్ చేసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.హాస్టల్‌లో విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని మంత్రి స్పష్టం చేశారు. విద్యార్థులతో కలిసి ప్రతిరోజూ సిబ్బందిలో ఒకరు భోజనం చేయాలని, ఆహార నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.విద్యార్థులతో కలిసి ఒక కమిటీ ఏర్పాటు చేసి భోజనం, వసతులపై వారి అభిప్రాయాలను తీసుకోవాలని ఆదేశించారు. ఇకపై భోజనానికి సంబంధించి విద్యార్థుల నుంచి ఫిర్యాదులు రాకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తాను హుస్నాబాద్ వచ్చినప్పుడు విద్యార్థులతో కలిసి భోజనం చేస్తాననీ విద్యార్థుల సమస్యలను నేరుగా తెలుసుకుంటాననీ, విద్యార్థులకు ఏ సమస్య ఉన్నా నాకు చెప్పే హక్కు ఉంది. నేను మీ గార్డియన్‌గా ఉంటాను అని మంత్రి విద్యార్థులతో అన్నారు.బాయ్స్ హాస్టల్‌లో బాత్రూమ్ తదితర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన వసతులు, మంచి ఆహారం, రవాణా సదుపాయాలు కల్పించడం తన బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్సలర్, రిజిస్ట్రార్, అధ్యాపకులు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ‘సర్’పై నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగా తీసుకున్నవే

దేశవ్యాప్తంగా చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ (ఎస్?ఐఆర్?)లో పలు రాష్ట్రాల్లో ఓటర్ల పేర్ల తొలగింపుపై ఎన్నికల కమిషనర్లు సుఖ్ బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు వచ్చిన మీడియా కథనంపై ఎన్నికల సంఘం (ఈసీ) స్పందించింది. కమిషన్ జారీచేసే అన్ని అధికారిక ఆదేశాలు, నిర్ణయాలు, పరిపాలనాపరమైన సూచనలకు పూర్తి చట్టబద్ధత ఉంటుందని వెల్లడించింది. సర్ ప్రక్రియపై నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగా తీసుకున్నవే అని, ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకుతావులేదని ఈసీ తెలిపింది. ఇవన్నీ ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల చట్టం నిర్దేశించిన చట్టబద్ధమైన విధానాల ప్రకారమే జరుగుతాయని తెలిపింది. అయితే, ఏ సంస్థలోనైనా నిర్ణయాలు తీసుకునే ముందు జరిగే చర్చల్లో భిన్నాభిప్రాయాలు సాధారణమేనని పేర్కొంది. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో తన రాజ్యాంగవిధులను పూర్తి చిత్తశుద్ధితో నిర్వర్తించేందుకు కట్టుబడి ఉన్నట్లు ఈసీ పునరుద్ఘాటించింది. ముసాయిదా దశలో కమిషన్ సభ్యులు అడిగే ప్రశ్నలు లేదా ఇచ్చే సూచనలు, ఓటర్ల హక్కులను కాపాడేందుకు చేసే పరిపాలనా ప్రక్రియలో భాగమేనని వివరించింది. ఎన్నికల వ్యవస్థను మెరుగుపరచటానికి కేవలం ముగ్గురు కమిషనర్లు మాత్రమే కాకుండా కమిషన్‌లో ప్రతి అధికారి సూచనలు ఇవ్వటానికి పూర్తి అధికారం కలిగి ఉన్నారని ఈసీ స్పష్టం చేసింది.




**అసలేం జరిగింది?**

ఎస్ఐఆర్ ప్రక్రియ దేశవ్యాప్త అమలు ముగ్గురు కమిషనర్ల పర్యవేక్షణలో జరుగుతోంది. అయితే, ఈ? ప్రక్రియకు సంబంధించిన అంశాలపై ఎన్నికల సంఘంలోని ముగ్గురు కమిషనర్లలో ఇద్దరైన సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి, పదేపదే ప్రశ్నలు లేవనెత్తారని ఓ వార్తా పత్రిక ఇటీవల వెల్లడించింది. తమకు తెలియకుండానే తీసుకున్న నిర్ణయాలు, జారీ చేసిన ఆదేశాలపై సుఖ్?బీర్? సింగ్?, వివేక్? జోషి గత 10 నెలల్లో కనీసం 14 సార్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారని ఆ వార్తా పత్రిక నివేదిక పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రతిపక్షాలు తీవ్రంగా స్పందించాయి. సర్ ప్రక్రియలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ధ్వజ మెత్తాయి. కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్ఠను, విశ్వసనీయతను ఆయన పూర్తిగా దిగజార్చారని ఆరోపించాయి. తక్షణమే ఆయన్ను సీఈసీ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశాయి. ఈసీని ఏదో అదృశ్యశక్తి నడిపిస్తోందని కాంగ్రెస్ విమర్శించింది. మెజారిటీ సభ్యుల ఆమోదం లేకుండా తీసుకున్న నిర్ణయాలన్నీ ఏకపక్షంగా భావించాల్సి ఉంటుందని పేర్కొంది. ఓటుచోరీ ద్వారా బీజేపీ, ఆర్?ఎస్?ఎస్?, ఈసీ దేశద్రోహానికి పాల్పడ్డాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్? గాంధీ బుధవారం ఆరోపించారు. ఓట్ల చోరీ అనేది రాజ్యాంగంపై ప్రత్యక్ష దాడి అని దయ్యబట్టారు. దీనికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఈసీ అధికారులను గతంలో హెచ్చరిస్తూ తాను చేసిన వ్యాఖ్యలను ఎక్స్? పోస్టులో పేర్కొన్నారు.

**కోట్లాది మంది పేర్లను తొలగించి, బోగస్ ఓట్లను చేర్చారు!**

మరోవైపు, పైస్థాయి నుంచి వచ్చిన ఆదేశాలతో కోట్లాది మంది పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించి, బోగస్ ఓట్లను చేర్చారని కేసీ వేణుగోపాల్ విమర్శించారు. సర్ ప్రక్రియను రద్దు చేసి సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను అరెస్టు చేయాలని ఆప్ జాతీయ సమన్వయకర్త కేజ్రీవాల్ అన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నేతృత్వంలో ఈసీ ఏకచ్ఛత్రాధిపత్యంగా మారిందని సీపీఎం దుయ్యబట్టింది. వెంటనే పార్లమెంటు సమావేశాలను ఏర్పాటు చేసి సీఈసీ అభిశంసన ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేసింది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ జైలుకు వెళ్లటం ఖాయమని శివసేన-యూబీటీ ఎంపీ సంజయ్ రౌత్ జోస్యం చెప్పారు. ఆయనను వెనుక ఉండి నడిపిస్తున్న పెద్దలు దేశం విడిచి పారిపోవడం ఖాయమని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు సీఈసీని అభిశంసించాల్సిన సమయం ఆసన్నమైందని టీఎంసీ రాజ్యసభాపక్ష నేత డెరిక్ ఒబ్రెయిన్ అన్నారు.

# ఎన్నికలు జరిగే రాష్ట్రాలపై బీజేపీ

భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులకు అధిష్ఠానం రాష్ట్రాల బాధ్యతలను అప్పగించింది. 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు కొత్తగా ఇన్‌ఛార్జిలను, కో-ఇన్‌ఛార్జిలను నియమించింది. ఏపీకి ఇన్‌ఛార్జ్?గా అరవింద్ భదౌరియా, తెలంగాణ ఇన్‌ఛార్జ్?గా సునీల్ భన్సల్‌ను నియమిస్తూ బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. బంగాల్ బాధ్యతలను కూడా సునీల్ భన్సల్‌కు అప్పగించారు. అనిల్ బలూని బీజేపీ కమ్యూనికేషన్ సెల్ కో-ఆర్డినేటర్‌గా, ఆశిష్ అగర్వాల్ కన్వీనర్‌గా నియమితులయ్యారు. బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబిన్ చేసిన ఈ నియామకాలన్నీ తక్షణమే అమల్లోకి వస్తాయి అని పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. దేశ రాజధాని దిల్లీకి వినయ్ సహస్రబుద్ధేను ఇన్‌ఛార్జిగా నియమించారు. సీనియర్ బీజేపీ నేత వినయ్ సహస్రబుద్ధే దిల్లీకి ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించనుండగా, జమ్‌యాంగ్ సెరింగ్ నామ్‌గ్యాల్, దర్శన జర్దోష్ సహ-ఇన్‌ఛార్జ్‌లుగా ఉంటారు. హరియాణా, ఛత్తీస్‌గఢ్‌లకు స్మృతి ఇరానీ ఇన్‌ఛార్జ్?గా వ్యవహరించనున్నారు. ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరికి ఒడిశా ఇన్‌ఛార్జ్?గా బాధ్యతలు అప్పగించారు. పార్టీ ఉపాధ్యక్షుడు రామ్ మాధవ్‌కు తమిళనాడు, ఉత్తరాఖండ్ రాష్ట్రాల బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.



వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలపైన బీజేపీ దృష్టి సారించారు. ఈ మేరకు బీజేపీ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డేను ఉత్తరప్రదేశ్ ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. జగదీష్ పటేల్, మేధా కులకర్ణి, ప్రదీప్ వర్మ, ఆనంద్ ఓజా సహ-ఇన్‌ఛార్జ్‌లుగా వ్యవహరిస్తారు. వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్న మరో రాష్ట్రమైన గుజరాత్‌కు రాజ్యసభ ఎంపీ తరుణ్ చుగ్ ఇన్‌ఛార్జ్‌గా నియమితులయ్యారు. పంజాబ్‌తో పాటు జమ్మూ కాశ్మీర్‌కు సతీష్ పూనియాను ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. దిల్లీ బీజేపీ మాజీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా, రాజ్యసభ ఎంపీ అల్కా గుర్జార్‌లను సహ-ఇన్‌ఛార్జ్‌లుగా నియమించారు. అటు ఎన్నికలు జరిగే మణిపూర్ బాధ్యతలను అసోంకు చెందిన బీజేపీ ఎమ్మెల్యే రాజీవ్ రాయ్‌కు అప్పగించారు. కేంద్ర మాజీ మంత్రి భారతీ ప్రవీణ్ పవార్‌కు గోవా బాధ్యతలు అప్పగించారు.


బీజేపీ ఉపాధ్యక్షుడు బైజయంతి జై పాండాను మహారాష్ట్ర ఇన్‌ఛార్జ్‌గా నియమించగా, అమిత్ మాలవీయ, సదానంద షెట్ తనవాడే, కమల్‌జీత్ సెహ్రావత్ సహ-ఇన్‌ఛార్జ్‌లుగా నియమితులయ్యారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి స్మృతి ఇరానీకి హరియాణ, ఛత్తీస్‌గఢ్ ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించగా, మరో జాతీయ ప్రధాన కార్యదర్శి హరీష్ ద్వివేది బిహార్, కర్ణాటక రాష్ట్రాలకు ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తారు. జాతీయ కార్యదర్శి స్వదేశ్ సింగ్ సహ-ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తారు. త్రిపుర మాజీ ముఖ్యమంత్రి బిప్లవ్ కుమార్ దేబ్‌ను మధ్యప్రదేశ్ ఇన్‌ఛార్జ్‌గా నియమించారు.

**కొత్త టీమ్‌తో ఎన్నికల వ్యూహం**

ఇదిలా ఉండగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ కొత్త టీమ్‌ను ఇటీవలె ప్రకటించారు. అనుభవజ్ఞులతో పాటు యువ నాయకులకు ప్రాధాన్యం కల్పిస్తూ కొత్త బృందాన్ని నియమించారు. జాతీయ ప్రధాన కార్యదర్శులుగా అమేఠీ మాజీ ఎంపీ స్మృతి ఇరానీ, త్రిపుర మాజీ ముఖ్యమంత్రి బిప్లబ్ కుమార్ దేబ్, సునీల్ బన్సల్, వినోద్ తావ్డే, సతీశ్ పూనియా, గజేంద్ర పటేల్, హరీశ్ ద్వివేది, సంజయ్ భాటియాలకు కీలక బాధ్యతలు అప్పగించారు. అదే సమయంలో పలువురు సీనియర్ నేతలను జాతీయ ఉపాధ్యక్షులుగా నియమించారు. మాజీ రాజస్థాన్ సీఎం వసుంధరా రాజే, మాజీ ఉత్తరాఖండ్ సీఎం తీరథ్ సింగ్ రావత్, రామ్ మాధవ్, బైజయంత్ పాండా, డీ పురందేశ్వరి తదితరులకు ఈ జాబితాలో చోటు దక్కింది. మొత్తం 13 మంది కొత్త ఉపాధ్యక్షుల్లో ఆరుగురు మహిళలు ఉండటం విశేషం.

# సరిహద్దు ఉగ్రవాదాన్ని పరిష్కరించాలి!

భారత్ అంతర్గత విషయాలపై మాట్లాడే అధికారం ఠా×జకి లేదని విదేశాంగ శాఖ తేల్చిచెప్పింది. జమ్మూకశ్మీర్, లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతాలు పూర్తిగా భారత్‌లో అంతర్భాగమని, రాజకీయ ప్రేరేపిత ప్రచారాలతో ఈ వాస్తవాన్ని ఎప్పటికీ మార్చలేరని భారత విదేశాంగ శాఖ కుండబద్దలు కొట్టింది. న్యూయార్క్‌లో జరిగిన ఠా×జ కాంటాక్ట్ గ్రూప్ భేటీకి అజర్‌బైజాన్, పాకిస్థాన్, తుర్కియే, సౌదీ అరేబియా, నైగర్ విదేశాంగమంత్రులు హాజరయ్యారు. సమావేశం తర్వాత విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో భారత్‌కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలను విదేశాంగ శాఖ తోసిపుచ్చింది. ప్రేరేపిత కథనాలను ఠా×జ పదేపదే సమర్థించడం ఆ సంస్థ విశ్వసనీయతపై ప్రశ్నలు లేవనెత్తుతోందని విమర్శించింది. తప్పుడు ప్రచారానికి వేదిక కల్పించడం మానుకొని ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్న పాకిస్థాన్‌కు సరైన సలహా ఇవ్వాలని ఠా×జకి సూచించింది.




ఇందుకు సంబంధించి విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఎక్స్ పోస్టులో స్పందించారు. “భారతదేశానికి పూర్తిగా అంతర్గతమైన విషయాలపై తీర్పు చెప్పడానికి ఠా×జకి ఎటువంటి అధికారమూ లేదు. జమ్మూకశ్మీర్, లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతాలు భారత్?లో అంతర్భాగం. రాజకీయ ప్రయోజనాల కోసం ఎంతగా ప్రచారం చేసినా ఈ వాస్తవాన్ని ఎవరూ మార్చలేరు” అని తేల్చి చెప్పారు.? వ్యతిరేక ప్రచారాల కోసం తమ వేదికను ఉపయోగించుకోవద్దని, దానికి బదులుగా ఈ ప్రాంతంలో అస్థిరతకు మూలకారణమైన సరిహద్దు ఉగ్రవాదాన్ని పరిష్కరించాలని భారత్? ఓఐసీని కోరింది. “భారత్?పై బురదజల్లేందుకు పాకిస్థాన్‌కు అవకాశం ఇవ్వడానికి బదులుగా, ఆ దేశానికి తగిన బుద్ధి చెప్పాలి. సరిహద్దు ఉగ్రవాదానికి మద్దతు ఇస్తూ, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న రికార్డు పాకిస్థాన్‌కు ఉంది. తొలుత పాకిస్థాన్ తన భూభాగంలో ఉన్న ఉగ్రవాద ముప్పుపై దృష్టి సారించి, అంతర్గత సమస్యలను పరిష్కరించుకునేలా ఓఐసీ కౌన్సిలింగ్ ఇవ్వాలి” అని విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**పరిస్థితులు దారుణంగా ఉన్నాయి!**

గతేడాది మే నెలలో జరిగిన పహల్గాం దాడికి వ్యతిరేకంగా భారత్ జరిపిన సైనిక చర్యను ఈ కూటమి తప్పుబట్టిందని భారత్ పేర్కొంది. ఉగ్రవాదాన్ని సమర్థిస్తూ, పాకిస్థాన్ ప్రభుత్వానికి సంఘీభావం తెలపడం ఓఐసీ పక్షపాత వైఖరికి నిదర్శనమని వ్యాఖ్యానించింది. అంతేకాకుండా, పాక్? ఆక్రమిత జమ్మూకశ్మీర్, గిల్గిట్-బాల్టిస్థాన్?లో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని, ముఖ్యంగా, పెరుగుతున్న ఇంధన ధరలు, బలహీనమైన పర్యటక కార్యకలాపాలు, దీర్ఘకాలిక ఆంక్షల కారణంగా అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పాక్? ఆక్రమిత జమ్మూకశ్మీర్ నివాసితులు, వ్యాపారాలు, విద్యార్థులపై ప్రభావం చూపుతోంది. ప్రభుత్వ ఉద్యోగాలు, పర్యాటకం మాత్రమే ఈ ప్రాంతానికి ప్రధాన ఉపాధి వనరులుగా మిగిలిపోవడంతో పరిస్థితి మరింత కష్టంగా మారిందని పీఓకే స్థానిక నివాసి పేర్కొన్నారు. “పరిస్థితి రోజురోజుకీ దిగజారుతోంది. లాక్‌డౌన్ ఉంది, ద్రవ్యోల్బణం కూడా పెరుగుతోంది. ఇటీవల పెట్రోల్ ధరల పెరుగుదల జీవన వ్యయాన్ని మరింత పెంచింది. 90 రోజులు గడిచినా, పీఓకేలో ఇప్పటికీ ఇంటర్నెట్ సేవలు లేవు. మొబైల్ సేవలకు అంతరాయం కలగడంతో ప్రజలు కాల్స్ చేసుకోవడం కూడా కష్టంగా మారింది” అని హమీద్ అన్నారు. అయితే, జూన్ నుంచి పీఓకేలో పదేపదే జరుగుతున్న నిరసనలతో పాటు ఆర్థిక ఒత్తిళ్లు కూడా తలెత్తాయి. ఈ నిరసనల్లో ధరలు, విద్యుత్ ఖర్చులు, విద్య ఇతర ప్రాథమిక సమస్యలపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాక్ ఆక్రమిత జమ్మూకశ్మీర్ మానవ హక్కుల మండలి, ముఖ్యంగా రావల్‌కోట్, పూంచ్, సుధనూటి జిల్లాల్లో 100 రోజులుగా కొనసాగుతున్న నిరసనలు, అశాంతిపై ఇటీవల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. కౌన్సిల్ పోస్ట్ ప్రకారం, ఈ దీర్ఘకాలిక పరిస్థితి అనిశ్చితిని సృష్టించిందని, పీఓకే అంతటా విస్తృత ప్రభావాన్ని చూపుతోందని తెలిసింది.

## దక్షిణాఫ్రికాలో దారుణం

దక్షిణాఫ్రికాలో ఘోర కాల్పుల ఘటన చోటుచేసుకుంది. క్వాజులు-నాటల్ ప్రావిన్స్‌లోని క్వామాఖుతా పట్టణంలో దుండగులు జరిపిన కాల్పుల్లో 11 మంది ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాద ఘటనకు సంబంధించిన వివరాలను స్థానిక పోలీసులు బుధవారం వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం, మంగళవారం రాత్రి పట్టణంలోని జికో ప్రాంతంలో ఈ దారుణం జరిగింది. ఒక ఇంట్లో 13 మంది పురుషులు, ఓ గర్భిణీ పార్టీ చేసుకుంటుండగా, ముగ్గురు సాయుధ దుండగులు ఒక్కసారిగా లోపలికి ప్రవేశించారు. వారు విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో గర్భిణీ సహా 10 మంది అక్కడికక్కడే మరణించారు. గాయపడిన నలుగురిని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారు. దీంతో మృతుల సంఖ్య 11కి చేరింది. ఈ ఘటనపై సౌత్ ఆఫ్రికన్ పోలీస్ సర్వీస్ యాక్టింగ్ నేషనల్ కమిషనర్ పులెంగ్ డింపేన్ తీవ్రంగా స్పందించారు. నిందితులను పట్టుకునేందుకు 72 గంటల ప్రత్యేక ఆపరేషన్‌కు ఆదేశించారు. అందుబాటులో ఉన్న అన్ని వనరులను సమీకరించి, ఈ అమానుషానికి పాల్పడిన వారిని త్వరితగతిన పట్టుకుని న్యాయస్థానం ముందు నిలబెట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రాథమిక దర్యాప్తులో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. మృతుల్లో కొందరికి నేరచరిత్ర ఉన్నట్లు, వారు చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు పోలీసు క్రైమ్ ఇంటెలిజెన్స్ విభాగం రికార్డులను బట్టి తెలుస్తోంది. అయితే, భద్రతా కారణాల దృష్ట్యా ఆ వివరాలను వెల్లడించేందుకు పోలీసులు నిరాకరించారు. కాల్పులకు గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదని వారు పేర్కొన్నారు. కాగా, ఇదే ప్రావిన్స్‌లోని డర్బన్‌లో గత ఏప్రిల్‌లో జరిగిన మరో కాల్పుల ఘటనలో ఇద్దరు మరణించారు.

## సీఈసీకి తెలిసే రిగ్గింగ్ జరిగితే!

కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా కేంద్ర ఎన్నికల కమిషన్‌తో పాటు ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఎన్నికల్లో అవకతవకలు జరుగుతున్నాయని తెలిసి కూడా సీఈసీ వాటిని అనుమతించి ఉంటే, అటువంటి చర్య దేశద్రోహం కిందకే వస్తుందని ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బుధవారం తన వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని నీలంబూరులో విలేకరులతో మాట్లాడిన సందర్భంగా ప్రియాంక ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల కమిషన్ (ఈసీ) పనితీరులో అక్రమాలు చోటుచేసుకున్నాయని, కమిషనర్ల మధ్య విభేదాలు ఉన్నాయని వెలువడిన మీడియా కథనాలపై ఆమె స్పందించారు. ఈ పరిణామాలు ప్రజాస్వామ్యానికి “అత్యంత ప్రమాదకరం” అని ఆమె అభివర్ణించారు. ఈ వ్యవహారంపై నిష్పక్షపాత విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) సందర్భంగా పేర్ల తొలగింపు సహా పలు ఇతర అంశాలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి అసమ్మతి వ్యక్తం చేశారన్న కథనాలను ఈ సందర్భంగా ఆమె ప్రస్తావించారు. మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాల్లో లక్షలాది మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి అక్రమంగా తొలగించారని గత కొంతకాలంగా వస్తున్న ఆరోపణలను ఆమె గుర్తుచేశారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా జరగకపోతే లేదా ఈసీయే అక్రమాలకు సహకరిస్తే, అది ప్రజాస్వామ్యంపై జరిగిన గొడ్డలిపెట్టుగా పరిగణించాల్సి ఉంటుందని అన్నారు. అయితే, ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగానే తీసుకున్నామని ఎన్నికల కమిషన్ ఇదివరకే స్పష్టం చేయడం గమనార్హం.

## ‘ఓట్ల చోరీ’ ఆరోపణల్లో వాస్తవం లేదు

ఎన్నికల కమిషన్ (ఈసీ)లో విభేదాలు ఉన్నాయంటూ వస్తున్న వార్తలపై బీజేపీ స్పందించింది. కమిషనర్ల మధ్య అధికారిక చర్చలు, సంప్రదింపులు జరగడం ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనమని స్పష్టం చేసింది. ఓటర్ల జాబితా సవరణ విషయంలో విపక్షాలు చేస్తున్న ‘ఓట్ల చోరీ’ ఆరోపణలను బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాలను ఉదాహరణగా చూపారు. “ఓటర్ల జాబితా నుంచి పేర్ల తొలగింపు ద్వారా బీజేపీ లబ్ధి పొందిందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. కానీ బెంగాల్‌లో అత్యధికంగా ఓట్లు తొలగించిన 20 స్థానాల్లో 13 సీట్లను టీఎంసీ గెలుచుకోగా, బీజేపీ కేవలం 6 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. అలాంటప్పుడు మేము ఎలా లబ్ధి పొందుతాం?” అని ఆయన ప్రశ్నించారు. ముర్షిదాబాద్ జిల్లాలోని షంషేర్ గంజ్ నియోజకవర్గంలో అత్యధికంగా 91,712 ఓట్లు తొలగించగా, అక్కడ టీఎంసీ అభ్యర్థే గెలిచారని, ఆ ఎన్నికల్లో బీజేపీ కనీస పోటీ ఇవ్వలేకపోయిందని గుర్తుచేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ముగ్గురు ఎన్నికల కమిషనర్లలో ఇద్దరు అభ్యంతరం వ్యక్తం చేశారని ఓ పత్రికలో కథనం వెలువడిన నేపథ్యంలో ఈ వివాదం మొదలైంది. దీనిపై సంబిత్ పాత్రా స్పందిస్తూ, కమిషనర్ల మధ్య చర్చలు జరిగిన మాట వాస్తవమేనని, అయితే చర్చల అనంతరం అందరూ ఏకాభిప్రాయానికి వచ్చారని ఈసీ స్వయంగా వివరణ ఇచ్చిందని తెలిపారు. ఇదే ప్రజాస్వామ్య సౌందర్యం అని ఆయన వ్యాఖ్యానించారు. 2014లో నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజల తిరస్కరణకు గురవుతున్న కాంగ్రెస్, ఇతర విపక్షాలు, ఎన్నికల్లో గెలవలేక ఈసీ వంటి రాజ్యాంగబద్ధ సంస్థలపై దాడులకు దిగుతున్నాయని ఆయన ఆరోపించారు.

## 2047 నాటికి వికసిత్

## భారత్ సాధించడమే మన లక్ష్యం

న్యూఢిల్లీలో నిర్వహించిన ‘ఔ×చీ ఐకానిక్ టూరిజం సమ్మిట్’లో కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ పాల్గొని కీలక ప్రసంగం చేశారు. ప్రసిద్ధ వైదిక మంత్రం ‘చరైవేతి.. చరైవేతి’ (ఎల్లప్పుడూ ముందుకు సాగిపోతూనే ఉండు) శ్లోకాన్ని ఉటంకిస్తూ... పర్యాటకరంగం నిరంతర పురోగతికి, దేశ ఆర్థిక రంగానికి ఎలా చోదకశక్తిగా మారుతుందో వివరించారు. భారతదేశం వేగంగా పురోగమిస్తోందని, 2047 నాటికి ‘వికసిత భారత్’ (అభివృద్ధి చెందిన భారత్) సాధించడమే మన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్లోబల్ పర్యాటక పటంలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న మౌలిక వసతుల కల్పన, సాంస్కృతిక వారసత్వ పునరుద్ధరణ, పర్యాటక అనుకూల విధానాలను కేంద్ర మంత్రి వివరించారు. దేశంలో ఆధ్యాత్మిక, పర్యావరణ (ఎకో టూరిజం), వైద్య పర్యాటక రంగాలు విపరీతమైన వృద్ధి నమోదు చేస్తున్నాయని తెలిపారు. అంతర్జాతీయ ప్రయాణికులను ఆకర్షించడంతో పాటు స్వదేశీ పర్యాటకాన్ని ప్రోత్సహించడం ద్వారా ఉపాధి అవకాశాలు విశేషంగా పెరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

## పుంజుకున్న మార్కెట్లు..

## సెన్సెక్స్ 299 పాయింట్లు జంప్

దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిశాయి. ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల స్థాయిలో స్థిరపడటంతో ఇన్వెస్టర్లలో ఆందోళనలు తగ్గాయి. అమెరికా-ఇరాన్ మధ్య చర్చలు మళ్లీ మొదలయ్యే అవకాశాలపై ఆశలు కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను మెరుగుపరిచాయి. దీంతో మెటల్, ఆర్థిక రంగ షేర్లలో కొనుగోళ్లు వెల్లువెత్తాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 299.17 పాయింట్లు (0.40 శాతం) లాభపడి 74,828.25 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 117.80 పాయింట్లు (0.50 శాతం) పెరిగి 23,446.80 వద్ద ముగిసింది. ఇటీవల చోటుచేసుకున్న ఒడుదొడుకుల తర్వాత సూచీలు కోలుకోవడం గమనార్హం. నిఫ్టీలో టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, హిందాల్కో ఇండస్ట్రీస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. మెటల్ రంగ సూచీ రెండు శాతానికి పైగా పెరిగింది. ఎఫ్ఎంసీజీ సూచీ కూడా మెరుగ్గా రాణించింది. మరోవైపు ఐటీ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కొనసాగడంతో నిఫ్టీ ఐటీ ఈరోజు అత్యంత బలహీనమైన రంగ సూచీగా నిలిచింది. విస్తృత మార్కెట్‌లోనూ కొనుగోళ్ల జోరు కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 0.70 శాతం పెరగగా, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 0.89 శాతం లాభపడింది. చమురు ధరలు స్థిరపడటంతో ఇంధన వ్యయాలపై ఆందోళనలు కొంత తగ్గాయని, దీంతో ఇన్వెస్టర్లు మళ్లీ కొనుగోళ్ల వైపు మొగ్గుచూపారని మార్కెట్ నిపుణులు తెలిపారు. సాంకేతికంగా నిఫ్టీకి 23,450-23,500 స్థాయి తక్షణ నిరోధంగా మారే అవకాశముందని నిపుణులు పేర్కొన్నారు. 23,500 పైన స్థిరంగా కొనసాగితే 23,600 వైపు కదిలే అవకాశం ఉందన్నారు. ఆ స్థాయిని దాటలేకపోతే పరిమిత శ్రేణిలోనే సూచీ కదలొచ్చని తెలిపారు. దిగువన 23,300 వద్ద తక్షణ మద్దతు, 23,200 వద్ద బలమైన మద్దతు ఉందని వివరించారు.

# నిశ్శబ్దంగా వ్యాపిస్తోన్న హెచ్1ఎన్1 వైరస్

-మొదటిపేజీ తరువాయి

వైద్యారోగ్య శాఖ మాత్రం దీన్ని అధికారికంగా ధ్రువీకరించలేదు.

ఢిల్లీ, కర్ణాటక వంటి రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో హెచ్?1ఎన్?1 వైరస్ కేసుల సంఖ్య తక్కువగా ఉంది. అయినప్పటికీ ఈ వైరస్ సులభంగా వ్యాపిస్తుందని, అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. ఇన్?ఫ్లుయెంజా సోకిన వ్యక్తి దగ్గినా లేదా తుమ్మినప్పుడు వెలువడే తుంపర్ల ద్వారా ఇతరులకు వ్యాపిస్తుంది. అందుకే తరచుగా చేతులు శుభ్రం చేసుకోవడం చాలా ముఖ్యమని, మాస్క్ ధరించడం ఉత్తమమని డాక్టర్లు చెబుతున్నారు.

**ఎవరికి ఎక్కువ ప్రమాదం?**

రోగనిరోధక శక్తి తక్కువగా ఉండేవారిపై వైరస్? ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు, ఊపిరితిత్తులు లేదా గుండె సంబంధిత సమస్యల వంటి దీర్ఘకాలిక అనారోగ్యాలు ఉన్నవారు ఫ్లూ బారినపడి తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు. అయితే ఫ్లూ సోకిన ప్రతి ఒక్కరికీ యాంటీవైరల్ మందులు అవసరం లేదని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. తీవ్రమైన లక్షణాలు ఉన్నవారు మాత్రమే యాంటీవైరల్ మందులను వాడాలని చెబుతున్నారు. అదీ కూడా వైద్యుల సలహా మేరకే వినియోగించాలని సూచిస్తున్నారు. లక్షణాలు కనిపించిన 48 గంటల్లోపు ఈ మందులను వాడితే మెరుగైన ఫలితాలు ఉంటాయంటున్నారు.

**ఎప్పుడు ఆసుపత్రిలో చేరాలి?**

శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా ఆయాసం
ఛాతి నొప్పి, ఒత్తిడి, లేదా నీరసం
రక్తంలో ఆక్సిజన్ స్థాయిలు తగ్గడం
తల తిరగడం, గందరగోళంగా అనిపించడం, వాంతులు చేసుకోవడం
జ్వరం తగ్గుతూ మళ్లీ తిరిగి తీవ్రంగా రావడం



వైరస్ సోకితే కనిపించే ప్రధాన లక్షణాలు
చలితో కూడిన అధిక జ్వరం
దగ్గు, గొంతు నొప్పి, ముక్కు కారడం లేదా దిబ్బడ
తీవ్రమైన ఒళ్లు నొప్పులు, తలనొప్పి
నీరసం, అలసట, కొన్ని సందర్భాల్లో వాంతులు, విరేచనాలు

హెచ్1ఎన్1 వైరస్ లక్షణాలు

"(హెచ్1ఎన్1) ఇన్ఫ్లుయెంజా ఏ అనే వైరస్ సంక్రమణ గురించి భయపడాల్సిన అవసరం లేదు. అయినప్పటికీ పలు జాగ్రత్తలు అవసరం. ఈ వైరస్ సోకిన వారిలో సుమారు 95 శాతం మందిలో తేలికపాటి లక్షణాలు మాత్రమే కనిపిస్తాయి. వీరు ఇంట్లో విశ్రాంతి తీసుకోవడంతో కోలుకోవచ్చు. వైద్యులు సూచించినంత కాలం యాంటీవైరల్ మందులను కచ్చితంగా తీసుకోవాలి. అన్నింటికంటే ముఖ్యంగా సీజనల్ ఫ్లూ వ్యాక్సిన్ తీసుకోవడం సురక్షితం. ఇంట్లోనే ఉంటూ కాచి వడకట్టిన నీరు, పండ్ల రసాలు, వేడి సూప్‌లు, ఓఆర్ఎస్‌లను తీసుకోవడం ద్వారా డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండొచ్చు. లక్షణాలు తీవ్రంగా ఉంటే ఆసుపత్రిలో చేరాలి"

# జల విద్యుత్‌కూ ఎల్‌నినో దెబ్బ..

-మొదటిపేజీ తరువాయి

అదే స్థాయిలో తెలంగాణలో కరెంట్ డిమాండ్ దూసుకెళ్తోంది.. రికార్డు స్థాయిలో విద్యుత్ అవసరం పెరుగుతోంది. కానీ అదే సమయంలో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఒకవైపు బొగ్గు కొరతతో థర్మల్ ప్లాంట్లు ఉక్కిరిబిక్కిరి.. మరోవైపు వర్షాభావంతో జల విద్యుత్‌కు గండంగా మారింది. ఇప్పటికే రాష్ట్ర విద్యుత్ డిమాండ్ 19,543 మెగావాట్ల ఆల్‌టైమ్ హైని తాకింది. గత ఏడాది ఇదే సమయంలో నమోదైన 15,906 మెగావాట్లతో పోలిస్తే ఇది దాదాపు 23 శాతం అధికంగా ఉంది. సాధారణంగా సెప్టెంబర్ లో డిమాండ్ కొంత తగ్గాల్సి ఉన్నా.. వర్షాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం, ఉక్కపోత కారణంగా ఏసీల వినియోగం కొనసాగడం కూడా వినియోగాన్ని పెంచుతోంది. ఇక్కడే అసలు టెన్షన్ మొదలైంది. డిమాండ్ పెరుగుతున్న సమయంలోనే రాష్ట్రంలోని కొన్ని కీలక విద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తి నిలిచిపోవడం పవర్ సిస్టమ్‌పై అదనపు ఒత్తిడిని పెంచుతోంది. రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్‌కు తగ్గట్టుగా సప్లై చేయాల్సిన పవర్ ప్లాంట్లు ఒక్కొక్కటిగా మూతపడుతున్నాయి. మొత్తం మూడు థర్మల్, రెండు హైడల్ ప్రాజెక్టుల్లో ఉత్పత్తి నిలిచిపోయింది. రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకమైన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు బొగ్గు కొరత పెద్ద శాపంగా మారింది. బొగ్గు రాక.. ప్లాంట్లు నడవక.. యాదాద్రిలో ఏకంగా రెండు యూనిట్లను మూసివేయాల్సి వచ్చింది. నాలుగు వేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన యాదాద్రి పవర్ ప్లాంట్ లో ఏకంగా 1,600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి తీవ్ర ఆటంకం కలిగింది. ప్రధానంగా నాణ్యమైన బొగ్గు సరఫరా కాకపోవడమే ఉత్పత్తికి ప్రధాన కారణంగా అధికారులు చెబుతున్నారు. ఇటు చూస్తే కేటీపీఎస్, అటు చూస్తే బీటీపీఎస్ ప్లాంట్లు కూడా బొగ్గు దొరక్క తంటాలు పడుతున్నాయి. ఇక భద్రాద్రి ప్లాంట్ కథ మరీ దారుణం! ఇక్కడ బొగ్గు సమస్యకు తోడు.. నిర్వహణ లోపాలు, సాంకేతిక సమస్యలు తోడయ్యాయి. ఫలితంగా 1080 మెగావాట్ల సామర్థ్యం కలిగిన భద్రాద్రి పవర్ ప్లాంట్ లో రెండు కీలక యూనిట్లు మూత పడ్డాయి. దీంతో మరో 540 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి గండి పడింది. 2600 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రామగుండంలో ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు తవ్వకాలు తగ్గిపోవడంతో అక్కడ కూడా ఉత్పత్తి పడిపోయింది. వారంలోనే రాష్ట్రంలోని మూడు థర్మల్, రెండు హైడల్ యూనిట్లలో ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. మూడు థర్మల్ యూనిట్లకే కలిపి సుమారు 1,870 మెగావాట్ల ఉత్పత్తి ప్రభావితమైంది.

**జల విద్యుత్‌కూ ఎల్‌నినో దెబ్బ..**

థర్మల్ ప్లాంట్ల పరిస్థితి ఇలా ఉంటే.. జల విద్యుత్ (హైడల్) ప్రాజెక్టులను ఎల్ నినో ఎఫెక్ట్ నిలువునా ముంచేసింది. వర్షాలు లేక రిజర్వాయర్లలో నీటి ఎద్దడి తీవ్రమైంది. శ్రీశైలం, నాగార్జునసాగర్, జూరాల ప్రాజెక్టుల్లో నీరు లేక విద్యుత్ ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోతోంది. ఎప్పుడూ పీక్ డిమాండ్ టైంలో ఆదుకునే హైడల్ పవర్.. ఈసారి చేతులెత్తేయడంతో సంక్షోభం మరింత ముదిరింది. 810 మెగావాట్ల సామర్థ్యం కలిగిన నాగార్జునసాగర్ లో ప్రస్తుతం పీక్ డిమాండ్ టైంలో 2.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి మాత్రమే జరుగుతోంది. 900 మెగావాట్ల సామర్థ్యం కలిగిన శ్రీశైలంలో ప్రస్తుతం పీక్ డిమాండ్ టైంలో 8.10 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. జూరాల ప్రాజెక్టులో ఆశించడం స్థాయిలో నీరు లేకపోవడంతో విద్యుత్ ఉత్పత్తి పూర్తిగా నిలిపివేశారు.

**పవర్ క్రైసిస్ పై పొలిటికల్ వార్..**

పవర్ ప్లాంట్లకు బొగ్గు కొరతపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పవర్ వార్ సాగుతోంది. విద్యుత్ కష్టాలన్నీ గత ప్రభుత్వానివేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ, విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఢోకా లేదని స్పష్టం చేస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని అప్పుల పాలు చేసిందని, నాసిరకం ప్లాంట్ల నిర్మాణం మరియు నిర్వహణ లోపాల వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని కాంగ్రెస్ నేతలు మండి పడుతున్నారు. యాదాద్రి ప్లాంట్ ఆలస్యానికి, సింగరేణిపై ఉన్న బకాయిలకు గత ప్రభుత్వ విధానాలే కారణమని కొట్టిపారేస్తున్నారు. బొగ్గు కొరత, ఎల్ నినో పరిస్థితులు అంటూ ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తిని తగ్గిస్తోందని బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారు. తమ హయంలోనే 21వేల మెగావాట్ల విద్యుదుత్పత్తికి రంగం సిద్ధం చేశామని అంటున్నారు.

**ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై ప్రభుత్వ దృష్టి..**

ఈ పవర్ షాక్ నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ప్రత్యామ్నాయ సరఫరా మార్గాలపై ముమ్మరంగా దృష్టి సారించింది. ఒడిశాలోని 'నైనీ' బొగ్గు గనుల నుంచి యాదాద్రి ప్లాంట్‌కు బొగ్గు సరఫరాను అత్యంత వేగంగా పెంచాలని సింగరేణి సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. బహిరంగ మార్కెట్లో అవసరమైతే పవర్ ఎక్స్ఛేంజీల నుంచి విద్యుత్‌ను కొనుగోలు చేసి డిమాండ్‌ను అందుకోవాలని డిస్కాంలు ప్లాన్ చేస్తున్నాయి. రాబోయే రోజుల్లో ఎల్ నినో ప్రభావం ఇలాగే కొనసాగితే, విద్యుత్ డిమాండ్‌ను తట్టుకోవడం తెలంగాణ ప్రభుత్వానికి కత్తిమీద సామే కానుంది.

# ఎయిర్ పోర్టు క్రెడిట్ కోసం రేవంత్

**వరంగల్ :** తెలంగాణ సంస్కృతికి, పోరాటాల చరిత్రకు వరంగల్ జిల్లా గుండెకాయ లాంటిది. ఓరుగల్లు మట్టికి ఉన్న రాజకీయ, భావోద్వేగ ప్రాముఖ్యత హైదరాబాద్‌ను మించి ఉంటుంది. అలాంటి చారిత్రాత్మక వరంగల్‌లోని దశాబ్దాల కల అయిన మామునూరు ఎయిర్‌పోర్ట్ వ్యవహారంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న వ్యూహం ప్రత్యేకమైనది. ఎయిర్‌పోర్ట్ రన్ వేలు, టెర్మినల్ భవనాల నిర్మాణం ఇంకా తొలి దశలోనే ఉన్నప్పటికీ.. ఈ కొత్త ఎయిర్‌పోర్ట్‌కు ఏ పేరు పెడితే బాగుంటుంది? మీ సూచనలు తెలపండి అంటూ సీఎం రేవంత్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా వేసిన ఒకే ఒక్క ప్రశ్న ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎమోషనల్ అండ్ పొలిటికల్ డిబేట్‌గా మారింది.కార్యరూపంలో ఒక పనిని పూర్తి చేయడం ఒకెత్తయితే, దాని నుంచి గరిష్ట రాజకీయ ప్రయోజనాన్ని, క్రెడిట్ ను తమ ఖాతాలో వేసుకోవడం మరొక ఎత్తు. ఈ విషయంలో రేవంత్ రెడ్డి అందరికంటే రెండు అడుగులు ముందే ఉన్నారని చెప్పవచ్చు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మామునూరు ఎయిర్‌పోర్టుకు భూసేకరణ జరగలేదని, బీఆర్ఎస్ నేతలు కేవలం ఫామ్‌హౌస్‌లకే ప్రాధాన్యమిచ్చారని విమర్శిస్తూనే.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.295 కోట్ల నిధులు కేటాయించి, 280 ఎకరాల భూసేకరణ పూర్తి చేసి ఏఏఐ కి అప్పగించిన విషయాన్ని రేవంత్ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారు. టెండర్ల ప్రక్రియ రూ.213 కోట్లతో ప్రారంభమైన వెంటనే 'పేరు సూచించండి' అని పిలుపునివ్వడం ద్వారా ప్రాజెక్ట్ సాధన క్రెడిట్ మొత్తాన్ని తన ఖాతాలోకి లాక్కోగలిగారు.హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయం తర్వాత తెలంగాణలో ప్రస్తుతం మరే ఇతర రవాణా ఎయిర్‌పోర్ట్ లేకపోవడం వల్ల.. ఉత్తర తెలంగాణకు వరంగల్ ఎయిర్‌పోర్టే ఏకైక లైఫ్‌లైన్‌గా మారబోతోంది. ఇది కేవలం రవాణా సౌకర్యం మాత్రమే కాదు; కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, ఐటీ రంగాలు, రామప్ప దేవాలయం, వెయ్యి స్తంభాల గుడి వంటి పర్యాటక ప్రాంతాలకు ఒక న్యూ గ్లోబల్ గేట్‌వే అని చాటిచెప్పడం ద్వారా రేవంత్ ఓరుగల్లు ప్రజల ఆకాంక్షను తట్టారు. ఈ 'నేమ్ గేమ్' పిలుపునకు సోషల్ మీడియా నుంచి, సినీ రంగానికి చెందిన ప్రముఖుల నుంచి అనూహ్యమైన స్పందన లభించింది. వరంగల్‌కు చెందిన ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా స్పందిస్తూ రుద్రమ అంతర్జాతీయ విమానాశ్రయం లేదా కాకతీయ అంతర్జాతీయ విమానాశ్రయం అనే పేర్లను సూచించగా, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల సమ్మక్క-సారలమ్మ , నటుడు విజయ్ దేవరకొండ, బండ్ల గణేష్, ఇతర నేతలు కాకతీయ , పి.వి. నరసింహారావు , 'చాకలి ఐలమ్మ వంటి చారిత్రాత్మక పేర్లను లేవనెత్తారు. సందీప్ వంగాకు రేవంత్ ఇచ్చిన దట్స్ ది స్పిరిట్ రిప్లై కూడా సోషల్ మీడియాలో ట్రెండ్ అయ్యింది.దీని ద్వారా రేవంత్ సాధించిన రాజకీయ ప్రయోజనం ఏంటంటే.. ఎయిర్‌పోర్ట్ నిర్మాణం పూర్తయి అందుబాటులోకి రావడానికి కనీసం మరో రెండేళ్లు సమయం పడుతుంది. కానీ, ఈ పేరు చుట్టూ నడిచే చర్చ వల్ల వరంగల్, కరీంనగర్, ఖమ్మం వంటి కీలక జిల్లాల ప్రజల మనస్సులో మామునూరు ఎయిర్‌పోర్టును మళ్లీ ట్రాక్‌పైకి తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే.. రేవంత్ రెడ్డి చొరవతోనే ఇది సాధ్యమైంది అనే బలమైన ముద్ర పడింది. నిర్మాణం పూర్తికాకముందే ఎమోషనల్ కనెక్ట్‌ను క్రియేట్ చేయడంలో సీఎం సక్సెస్ అయ్యారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ దీనిపై ఎంతగా ఎదురుదాడి చేయాలని చూసినా, భూసేకరణ పూర్తికావడం, ఆంక్షల క్లియరెన్స్ సాధించడం, టెండర్లు పడటం వంటి సాంకేతిక ఆధారాలు కాంగ్రెస్ వైపే ఉన్నాయి. ఎయిర్‌పోర్ట్ పేరుపై చర్చ పెట్టడం ద్వారా తెలంగాణ మూలాలను, ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తున్నారనే భావన కల్పిస్తూనే.. రాబోయే రోజుల్లో వరంగల్‌లో కాంగ్రెస్ తన రాజకీయ పట్టును మరింత పటిష్టం చేసుకునే దిశగా సీఎం రేవంత్ రెడ్డి తెలివైన పావును కదిపారని భావిస్తున్నారు.




## సీఎస్‌తో ఉద్యోగుల ఐకాస చర్చలు విఫలం

-మొదటిపేజీ తరువాయి

డిమాండ్ చేయగా రెండు డీఏలు ఇవ్వాలని కేబినెట్‌కు సిఫార్సు చేస్తామని సీఎస్ సంజయ్ జాజు చెప్పినట్లు తెలిపారు. దసరా నాటికి ఒకటి, ఉగాది వరకు మరో డీఏ ఇచ్చేలా ప్రతిపాదిస్తామని సీఎస్ చెప్పారన్న ఉద్యోగ సంఘం నేతలు నాలుగు ప్రధాన డిమాండ్లలో ఒక్కదానిపైనా సీఎస్ స్పష్టత ఇవ్వలేదని చెప్పారు.

**ఉద్యమం కొనసాగుతుంది**

పెండింగు బిల్లుల కోసం నెలకు రూ.2వేల కోట్లు ఇవ్వాలని తాము కోరగా ప్రస్తుతం చెల్లిస్తున్న రూ.వెయ్యి కోట్లు మాత్రమే చెల్లించగలమని సీఎస్ చెప్పారని ఉద్యోగుల జేఏసీ పేర్కొంది. పీఆర్సీ నివేదిక ఒకట్రెండు నెలల్లో వచ్చే అవకాశం ఉందని, ఆ తర్వాత రాజకీయ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని సీఎస్ దాటవేసే ప్రయత్నం చేశారని జేఏసీ అసంతృప్తి వ్యక్తంచేసింది. సీపీసీపై కమిటీ ఏర్పాటు చేస్తామని చెప్పినా ఎప్పట్లోగా వేస్తారు, నివేదిక సమర్పణకు ఎంత కాలం గడువు ఇస్తారో స్పష్టం చేయలేదని ఉద్యోగ సంఘాలు తెలిపాయి. చర్చలు విఫలమైనందున డిమాండ్ల సాధన కోసం ఉద్యమం కొనసాగుతుందని ఉద్యోగుల జేఏసీ నేతలు ప్రకటించారు. "ఈరోజు రాష్ట్ర ప్రభుత్వంతో జరిగిన చర్చలు సంతృప్తికరంగా లేవు. ముఖ్యంగా మూడు డీఏలు, నెల రోజుల్లో పీఆర్సీ ప్రక్రియను ప్రారంభిస్తారని మేము భావించాం. అదేవిధంగా పెండింగ్ బాకయిలు, కొత్త పెన్షన్ విధానం పట్ల ప్రభుత్వం క్రియాశీలకంగా ముందడుగు వేస్తుందని ఆశించాం. కానీ కేవలం ఇంక్రిమెంట్‌పైన మాత్రమే సానుకూలంగా స్పందించారు" – మధుసూదన్ రెడ్డి, ఉద్యోగుల జేఏసీ కో కన్వీనర్ గురువారం టీజీఈజేఏసీ రాష్ట్రస్థాయి అత్యవసర విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి తదుపరి కార్యచరణ ఖరారు చేస్తామని ఉద్యోగ జేఏసీ నేతలు తెలిపారు.

## జూరాల కాల్వలకు సాగునీరు విడుదల

ఎల్‌నినోతో ఏర్పడిన నీటిఎద్దడితో పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన బాటపట్టిన జూరాల ఆయకట్టు రైతులకు కర్ణాటక ప్రభుత్వం నుంచి శుభవార్త అందింది. రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధుల చర్చలతో నీటివిడుదలకు ఆ రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. నారాయణపూర్ నుంచి జూరాలకు విడతల వారీగా 3 టీఎంసీల విడుదల చేయాలని సీఎం డీకే శివకుమార్ అధికారులను ఆదేశించారు. కర్ణాటక సర్కార్ సానుకూల స్పందనతో జూరాల కాల్వలకు అధికారులు సాగునీటిని విడుదల చేశారు.

**3 టీఎంసీల విడుదలకు వెంటనే చర్యలు**

జూరాల ఆయకట్టు రైతులు, ఆందోళనలు, రాస్తారోకోలతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఫలితానిచ్చాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కీలకమైన జూరాల జలాశయం కింద కృష్ణా జలాలను విడుదల చేయాలని రాష్ట్ర మంత్రుల బృందం విజ్ఞప్తికి కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సానుకూలంగా స్పందించారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో మరోసారి భేటీ అయ్యారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో నీటి ఎద్దడిపై వివరించి నారాయణపూర్ నుంచి జూరాలకు నీటిని విడుదల చేయాలని కోరారు. మంత్రుల విజ్ఞప్తికి శివకుమార్ అంగీకరించారు. నారాయణపూర్ నుంచి జూరాలకు విడతల వారీగా 3 టీఎంసీల విడుదలకు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**డీకే శివకుమార్‌కు రేవంత్ రెడ్డి ధన్యవాదాలు**

మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి కర్ణాటక సీఎంకు ఫోన్ చేసి జూరాల దిగువన ఉన్న అవసరాలను వివరించారు. నీటి నిల్వలు తగ్గిపోయిన నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితుల్లో ఎగువన ఉన్న ఆలమట్టి, నారాయణపూర్‌ల నుంచి నీటి విడుదలకు ఉన్న అవకాశాలపై చర్చించారు. రాష్ట్రం నుంచి మంత్రుల బృందాన్ని పంపుతున్నట్లు డీకేకు వివరించారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కూడా డీకేతో మాట్లాడారు. ఈ పరిణామాల నడుమ మంగళవారం బెంగళూరు వెళ్లిన మంత్రుల బృందం నీటివిడుదలపై కర్ణాటక సీఎంకు విజ్ఞప్తి చేశారు. బుధవారం మరోసారి భేటీ అవుదామని డీకే సూచనతో మళ్లీ జరిగిన సమావేశంలో సానుకూల నిర్ణయం వెలువడింది. పాలమూరు రైతుల కోసం నీటి విడుదలకు అంగీకరించిన డీకే శివకుమార్‌కు తెలంగాణ ప్రజల తరఫున రేవంత్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య స్నేహభావానికి ఇది చక్కటి నిదర్శనమని పేర్కొన్నారు.

"తెలంగాణకు కృష్ణా నదీ జలాలను విడుదల చేయాలన్న విజ్ఞప్తిని అంగీకరించిన కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్?కు తెలంగాణ ప్రజల తరపున నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఇది రెండు రాష్ట్రాల మధ్య ఉన్న స్నేహానికి గొప్ప ఉదాహరణ. భారతదేశ ప్రజల ప్రేమ, సోదరభావాన్ని చాటిచెబుతుంది"

**సాగునీరు విడుదల**

కర్ణాటక సానుకూల నిర్ణయంతో జూరాల జలాశయం కాలువలకు అధికారులు తిరిగి సాగునీటిని విడుదల చేశారు. ఈ నెల 14న జూరాల ఆయకట్టు కింద ఉన్న కుడి, ఎడమ కాలువలకు అధికారులు సాగునీటిని నిలిపేశారు. దీంతో సాగునీటిని వెంటనే విడుదల చేయాలంటూ రైతులు.. గత వారం నుంచి ధర్నాలు, రాస్తారోకోలు చేపట్టారు. అన్నదాతలకు మద్దతుగా ప్రతిపక్ష బీఆర్ఎస్?, బీజేపీ కూడా ఆందోళనలు చేపట్టాయి. ఈ పరిణామాల మధ్య కర్ణాటక సర్కార్‌తో చర్చలు ఫలించి నీటి విడుదలకు మార్గం సుగమమైంది. ఇదే సమయంలో జూరాలకు స్వల్పంగా వరద పెరిగిందని అధికారులు తెలిపారు. సాగునీటి విడుదలను పునరుద్ధరించినందుకు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## దానం గెలిస్తే...
## అమాత్యా గ్యారంటి

**హైదరాబాద్ :** ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై తెలంగాణ హైకోర్టు అనర్హత వేటు వేస్తూ ఇచ్చిన తీర్పు రాష్ట్ర రాజకీయాల్లో నూతన సమీకరణాలకు తెరలేపింది. బి-ఫామ్‌పై ప్రత్యక్షంగా మరో పార్టీ తరఫున పోటీ చేయడమే ఆధారంగా హైకోర్టు డివిజన్ బెంచ్ చారిత్రాత్మక తీర్పు ఇవ్వడంతో, దానం పొలిటికల్ కెరీర్ ఒక కీలకమైన మలుపు వద్దకు వచ్చింది. తొలుత ఉపఎన్నికకు సిద్ధమని ప్రకటించినప్పటికీ, న్యాయ నిపుణుల సలహాతో దానం నాగేందర్ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అయితే, స్పష్టమైన దస్తావేజు ఆధారాలు ఉన్న ఈ కేసులో సుప్రీంకోర్టు నుండి తక్షణ స్టే దక్కడం సులువు కాదనేది చట్ట నిపుణుల అంచనా.న్యాయస్థానాల్లో సుదీర్ఘంగా సాగే ప్రక్రియ ద్వారా విచారణను ఆలస్యం చేయడం కంటే, దానం నాగేందర్ నేరుగా ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ఉపఎన్నికను ఎదుర్కొనడమే ఆయన రాజకీయ భవిష్యత్తుకు అత్యంత ప్రయోజనకరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ కేబినెట్‌లో గ్రేటర్ హైదరాబాద్ పరిధికి చెందిన బలమైన బిసి నాయకుడి ప్రాతినిధ్యం లేకపోవడం ఒక రాజకీయ లోటుగా ఉంది. దానం నాగేందర్ వంటి సీనియర్, బహుళ ప్రజాదరణ ఉన్న హైదరాబాద్ బిసి నేత మంత్రివర్గంలో ఉంటే గ్రేటర్ పరిధిలో పార్టీకి మరింత మైలేజ్ వస్తుందని కాంగ్రెస్ అధిష్టానం కూడా భావిస్తోంది.ఒకవేళ దానం నాగేందర్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయం సాధిస్తే, ఆయన రాజకీయ ఇమేజ్ ఒక్కసారిగా మారిపోతుంది. పార్టీ ఫిరాయింపుల ముద్రను, చట్టపరమైన అనర్హత వేటును నియోజకవర్గ ప్రజల తీర్పు ద్వారా చెరిపేసుకున్నట్లు అవుతుంది. అసెంబ్లీలోకి అడుగుపెడితే, ఆయన రాజకీయ నైతికతకు తిరుగులేని బలం చేకూరుతుంది. అప్పుడు ఆయనకు గ్రేటర్ హైదరాబాద్ కోటాలో కేబినెట్ బెర్త్ కేటాయించడం సీఎం రేవంత్ రెడ్డికి కూడా సులభం, అనివార్యం కానుంది. ఖైరతాబాద్ నియోజకవర్గ క్షేత్రస్థాయి సమీకరణాలు కూడా దానంకు పూర్తి అనుకూలంగా ఉన్నాయి. దశాబ్దాలుగా ప్రతి బస్తీలో ఆయనకు ఉన్న సొంత అనుచరగణం, వ్యక్తిగత పట్టు కాదనలేని సత్యం. ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీ వద్ద దానం స్థాయిని తట్టుకుని నిలబడే లోకల్ ఫేస్ గానీ, బలమైన సంస్థాగత కేడర్ గానీ అందుబాటులో లేదు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ బలం, అభివృద్ధి సంక్షేమ పథకాలు తోడైతే ఉపఎన్నికలో గెలుపు నల్లేరుపై నడకేనని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. సుప్రీంకోర్టులో కేవలం విచారణల చుట్టూ కాలయాపన చేస్తూ ఉంటే.. నియోజకవర్గంలో అనుమానాలు, ప్రత్యర్థుల ప్రచారాలు ఎక్కువయ్యే ప్రమాదం ఉంది. దానికంటే కోర్టుల కంటే ప్రజా కోర్టు పెద్ది అనే నినాదంతో ఉపఎన్నికల బరిలోకి దిగి, స్పష్టమైన మెజారిటీ సాధించడమే దానం నాగేందర్ స్థానాన్ని, రాజకీయ ఆధిపత్యాన్ని పునరుద్ధరిస్తుంది. కోర్టుల్లో స్టేల కోసం పోరాడటం కంటే ప్రజాక్షేత్రంలో తాడోపేడో తేల్చుకో?మే దానం నాగేందర్‌ను ఖైరతాబాద్‌కే కాదు, ఏకంగా సెక్రటేరియట్‌లోని మంత్రి పీఠం వైపు నడిపించే వ్యూహాత్మక మార్గమని ఎక్కువ మంది సలహాలిస్తున్నారు.

మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం



# నాగోల్‌లో బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో మేగా రక్తదాన శిబిరం పాల్గోన్న ఎంపి ఈటల

**మేడ్చల్ :** ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాక్షేత్రంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంగా, దేశవ్యాప్తంగా నిర్వహి స్తున్న "సేవా సంకల్ప్ అభియాన్"లో భాగంగా ఈరోజు భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో నాగోల్ లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో ఎంపి ఈటల రాజేందర్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) చంద్ర శేఖర్సి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి ఈటల మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోదీ 77వ వసంతంభలోకి అడుగుపెట్టారు. 25 ఏళ్ల గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా వారు అందించిన సేవలు దేశం గర్వపడుతుంది. రతజాతి కులాలు మతాలు ప్రాంతాలకు అతీతంగా ఆయన్ని గుర్తించి గౌరవిస్తుంది. ప్రపంచ చిత్రపటం మీద దేశ ఔన్నత్యాన్ని మోదీ రు పెంచారు అనడంలో సందేహం లేదని అన్నారు. భారతదేశం సొంత కాళ్ళ మీద నిలబడి మోడ్రన్ రైల్వే సిస్టం, ఎయిర్పోర్ట్లు, వేల కిలోమీటర్ల జాతీయ రహదారులు ఏర్పాటు చేస్తున్నారు. మౌలిక సదుపాయాల కోసం 2014 కంటే ముందు 2 లక్షల కోట్ల రూపాయల ఖర్చు చేస్తే ఇప్పుడు 15 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాం. దేశాన్ని గొప్పగా తీర్చిదిద్దుతున్నారు. ఆయన ఎప్పుడూ నేను పాలకున్ని అని అనరు, సేవకున్ని మాత్రమే అని చెప్తారు. 76 సంవత్సరాల వయసులో కూడా ఒక్కరోజు కూడా సెలవు లేకుండా నిరంతరం యంత్రంలాగా పనిచేస్తూ దేశాన్ని ముందుకు తీసుకుపోతున్న మోదీ గారు మరింత ఆరోగ్యవంతంగా ఉండి,



ప్రజల ఆశీర్వాదం పొంది, భగవంతుని దయతో మరింత సేవా అందించాలని కోరుతున్నామని అన్నారు. ఈరోజు బీజే వైయం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించాము. ఇందులో పాల్గొని రక్త దానం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు , బండ కార్తీక , రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఎన్. గౌతం రావు, తుళ్ల వీరేందర్ గౌడ్ , బీజేవైయం రాష్ట్ర అధ్యక్షులు కుండె గణేష్ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని 14 లక్షల మంది విద్యార్థుల స్కాలర్ షిప్‌లు - ఫీజులు వెంటనే చెల్లించాలి

**విద్యానగర్ నుంచి వేలాదిమంది విద్యార్థులతో భారీ ప్రదర్శన**

**రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై ఆర్.కృష్ణయ్య ఫైర్**

**హైద్రాబాద్ :** రాష్ట్రంలో 14 లక్షల మంది కాలేజీ విద్యార్థుల స్కాలర్ షిప్లు, ఫీజుల బకాయిలు 8500కోట్లు వెంటనే విడుదల చేయాలని, ఈ స్కీము ఎత్తివేయాలనే కుట్రలు మానుకోవాలని, ఈ స్కీమును యధాతధంగా పాత పద్ధతిలోనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది విద్యార్థులు నేడు విద్యానగర్ నుంచి భారీ ప్రదర్శన జరిపారు. ఈ ప్రదర్శనకు బిసి సంక్షేమ సంఘం సంఘం జాతీయఅధ్యక్షులు, రాజ్య సభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ స్కీముకు బడ్జెట్ ఇవ్వకుండా ముఖ్యమంత్రి పేద కులాల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. ఫీజుల బకాయిలు ఇవ్వాలని శాంతియుతంగా ఉద్యమాలు చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. బీసీ, ఎస్సీ, ఎస్టీలు చదువుకుంటుంటే కూడా ఓర్వలేక పోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని పేద కులాలు చదువుకోకుండా కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ఈ ఫీజుల బకాయిలు 8500 కోట్లు చెల్లించడం ముఖ్యమంత్రికి ఒకలెక్క కాదు. మూడున్నర



సంవత్సరాలుగా విద్యార్థులు పడుతున్న భాదలు చెప్పతరం కాదు. కోర్సు పూర్తి అయిన 6 లక్షల మందికి కాలేజి యాజమాన్యాలు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదు. వీరికి ఉద్యోగాలు వచ్చిన చేరలేక - ఉన్నత విద్యకు పోలేక చాల ఇబ్బంది పడుతున్నారు. చదువుతున్న వారి ఫీజులు కట్టే వరకు కాలేజీలకు రానివ్వడంలేదు. ఫీజుల బకాయిలు చెల్లించక పోవడంతో విద్యార్థులు నరకయాతన అనుభవిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ భారీ ప్రదర్శనలో రాష్ట్ర బి.సి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, రాష్ట్ర బి.సి విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ నిఖిల్ పటేల్, అధ్యక్షులు పగిళ్ళ సతీష్, బి.సి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సి. రాజేందర్, నరేష్ గౌడ్, శివ కుమార్ యాదవ్, రమేష్, రాహుల్, సురేష్, రమణ, కె. వంశీ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# నయీం హత్య కేసులో మరో ముగ్గురి అరెస్ట్

**ప్రధాన సూత్రధారి ఉమామహేష్ సహా ఇద్దరి అరెస్ట్**

**అదుపులో మొత్తం 11 మంది నిందితులు**

బండ్లగూడ సుప్రీం వైన్స్‌లో రౌడీషీటర్ మహమ్మద్ నయీం హత్య కేసులో పరారీలో ఉన్న ప్రధాన సూత్రధారి సహా ముగ్గురిని నాగోల్ పోలీసులు మంగళవారం రాత్రి అరెస్టు చేశారు. ఖమ్మంకు చెందిన కె.ఉమామహేష్ అలియాస్ జేకే మహేష్ (34), సాయినగర్‌కు చెందిన మహమ్మద్ మున్నా అలియాస్ బోలె (47), ఖమ్మం జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన దుగ్గిరాల కార్తీక్ (29)లను ఎల్.బి.నగర్‌లో అదుపులోకి తీసుకున్నారు. ఈ నెల 14న బండ్లగూడ సుప్రీం వైన్స్‌లో నయీమ్‌పై నిందితులు వేటకొడవళ్లతో దాడి చేసి హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఈ నెల 16న ఎనిమిది మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ప్రధాన సూత్రధారి ఉమామహేష్ మాత్రం అప్పటి నుంచి పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. తాజాగా అతడితో పాటు మరో ఇద్దరిని అరెస్టు చేశారు. నయీం, ఉమామహేష్ బాల్య స్నేహితులు. చిన్నతనం నుంచే నేరాలకు పాల్పడటంతో ఇల్లందు పోలీస్‌స్టేషన్‌లో ఇద్దరిపై రౌడీషీట్లు ఉన్నాయి. కొంతకాలంగా ఇల్లందు, కొత్తగూడెం, ఖమ్మం, హైదరాబాద్ ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ సెటిల్‌మెంట్లు చేస్తూ ఉండేవారు. ఓ రియల్ ఎస్టేట్ సెటిల్మెంట్లో విభేదాలు రావడంతో హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుండగా, ఉమా మహేష్ ఖమ్మంలో సోలార్ ప్యానల్స్ వ్యాపారం నిర్వహిస్తున్నా డు. కాగా ఇద్దరి మధ్య ఏర్పడిన విభేదాలు ఒకరిపై ఒకరు కక్ష పెంచుకునేలా దారితీసింది. నయీంను హత్య చేసేందుకు ఈ నెల 13న ఖమ్మంలోని ఓ హోటల్‌లో ఉమా మహేష్ తన అనుచరులతో కలిసి పథకం రచించి మరుసటి రోజు ఖమ్మం



నుంచి నిందితులు కారులో హైదరాబాద్‌కు చేరుకున్నారు. మున్నా ద్వారా నయీంకు ఫోన్ చేసి అతడి ఆచూకీ తెలుసుకున్నారు. బండ్లగూడ సుప్రీం వైన్స్‌లో నయీం ఉన్నట్లు నిర్ధారించుకుని అక్కడికి వెళ్లి అతడి కళ్లలో కారం చల్లి వెంబడించిన నిందితులు.. హత్య చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఈ కేసులో ఇప్పటికే ఎనిమిది మంది అరెస్టు కాగా.. తాజాగా మరో ముగ్గురి అరెస్టుతో మొత్తం అరెస్టుల సంఖ్య 11కు చేరింది. కాగా ఈ కేసులో మల్కాజిగిరి పోలీస్ కమిషనర్, ఐపీఎస్ బి.సుమతి ఆదేశాలతో ఎల్.బి.నగర్ డీసీపీ బి.అనురాధ, ఎస్‌ఓటి ఏసీపీ రవీందర్‌రెడ్డి పర్యవేక్షణలో నాగోల్ పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి పరారీలో ఉన్న నిందితుల కోసం విస్తృతంగా గాలింపు చేపట్టి ప్రధాన సూత్రధారి ఉమామహేష్‌తో పాటు మరో పదిమంది నిందితులను అరెస్టు చేసినట్లు నాగోల్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్ జానీ తెలిపారు.

## బట్టింగ్ డబ్బులకోసం చైన్ స్నాచింగ్

**కూకట్‌పల్లి :** బెట్టింగ్ యాప్‌లకు బానిసై, ఓ వ్యక్తి మహిళ మెడలోని పుస్తెలతాడు లాక్కెళ్లిన ఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బాలాజీనగర్ బస్టాప్ వద్ద ఓ మహిళ తన కుమార్తెను స్కూల్ బస్సు ఎక్కించేందుకు వెళ్లింది. బస్సు మిస్ కావడంతో కూకట్‌పల్లి వై జంక్షన్ వరకు బస్సును అనుసరించి, అక్కడ తన కుమార్తెను బస్సు ఎక్కించింది. అనంతరం ఇంటికి వెళ్లేందుకు వై జంక్షన్ వద్ద రోడ్డు దాటుతుండగా.. కూకట్‌పల్లి నుంచి బాలానగర్ వైపు వెళ్తున్న ఓ వ్యక్తి ఆమె మెడలోని పుస్తెలతాడును లాక్కొని పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. కూకట్‌పల్లి ఇన్‌స్పెక్టర్ స్వామిగౌడ్ ఆధ్వర్యంలో డీఐ శంకర్‌రెడ్డి నేతృత్వంలోని క్రైమ్ బృందం సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు చేపట్టి నిందితుడు తుకారాంను అదుపులోకి తీసుకున్నట్లు ఏసీపీ తెలిపారు. బెట్టింగ్ యాప్‌లలో డబ్బులు నష్టపోవడంతోనే దొంగతనానికి పాల్పడినట్లు ప్రాథమికంగా తెలుస్తోందని ఏసీపీ నరేష్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా క్రైమ్ సిబ్బందిని ఏసీబీ అభినందించారు.

## పటాన్చెరు లొ జరిగిన క్యాబ్ డ్రైవర్ హత్య కేసు ను ఛేదించిన సైబరాబాద్ పోలీసులు

**శేరిలింగంపల్లి :** పటాన్ చెరు పటాన్చెరు పరిధిలో సంచలనం సృష్టించిన క్యాబ్ డ్రైవర్ హత్య,దోపిడీ కేసును పోలీసులు ఛేదించారు. మహారాష్ట్రకు చెందిన ఘోడకే రాహుల్,సూరజ్ శశికాంత్,బాంబ్లే రాజులను అరెస్ట్ చేసారు. మరో ఇద్దరు నిందితులు ఉన్నానపి శేరిలింగంపల్లి టీపీసీ శ్రీనివాస్ వెల్లడించారు. సెప్టెంబర్ 10 రాత్రి సికింద్రాబాద్లో ముంబై వెళ్లాలంటూ డ్రైవర్ నెలమర్రి రాజశేఖర్ క్యాబ్ను నిందతులు మాట్లాడుకున్నారు. మార్గమధ్యలో రుద్రారం సమీపంలో టవల్ తో గొంతు నులిమి అతడిని హత్య చేసారు. మృతదేహాన్ని బ్రిడ్జి వద్ద పడేసారు. తరువాత కారుతో ముంబై పారిపోతుండగా కోహిర్ వద్ద వాహనం మొరాయించడంతో అక్కడే వదిలేసి పరరైయారు. బంగారు దుకాణాల్లో చోరీలకు కారు ఉపయోగించి చివరకు అమ్మేయాలని నిందితుల ప్లాన్. దర్యాప్తు చేపట్టిన పోలీసులు ముగ్గురిని అరెస్టు చేసి రేమండ్ కు తరలించారు.

## రీజినల్ స్పోర్ట్స్ స్కూల్‌లో డీఎల్ఎస్ఏ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఆకస్మిక తనిఖీ





**కరీంనగర్** విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వాతావరణం, తగిన వైద్య సేవలు అందుతున్నాయా లేదా అనే అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యశ్వంత్ సింగ్ బుధవారం కరీంనగర్ లోని రీజినల్ స్పోర్ట్స్ స్కూల్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటశాల, స్టోర్ రూమ్, పడక గదులు, మరుగుదొడ్లు, భోజన ఏర్పాట్లు, విద్యార్థులకు అందిస్తున్న మెనూ, ఆహార పదార్థాల నాణ్యత, వైద్య సేవలు, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను ఆయన స్వయంగా పరిశీలించారు. వంటశాల పరిస్థితిపై సీనియర్ సివిల్ జడ్జి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు వడ్డించే ఆహారం తయారు చేసే ప్రదేశం పరిశుభ్రంగా, ఆరోగ్యకరమైన వాతావరణంలో ఉండాల్సి ఉండగా, అక్కడ కనిపించిన అసౌకర్యకర పరిస్థితులపై ఆయన సిబ్బందిని ప్రశ్నించారు. విద్యార్థుల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న ఆహార విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. అలాగే స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. నాణ్యత లేని కూరగాయలు, ఆహార పదార్థాలను విద్యార్థులకు అందించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ,సరఫరా,నిల్వ, వంట, వడ్డింపు ప్రక్రియలను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. మరుగుదొడ్ల పరిశుభ్రతపై కూడా ఆయన తీవ్రంగా స్పందించారు. విద్యార్థులు రోజువారీగా వినియోగించే మరుగుదొడ్లు, స్నానపు గదులు పరిశుభ్రంగా లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు. విద్యార్థులకు అందుతున్న భోజన మెనూ, ఆహారం నాణ్యత, పరిమాణం, సమయపాలన, తాగునీటి సౌకర్యం, వసతి గదుల పరిస్థితి, పడకల సౌకర్యం, వైద్య సేవలు తదితర అంశాలపై కూడా ఆయన వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి, వారికి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సభ్యులు న్యాయవాదులు ఏ.కిరణ్ కుమార్, పెరుక రంగయ్య, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎలుగు తన్మయి, ప్యానెల్ న్యాయవాది నజీమా సుల్తానా పాల్గొన్నారు.

## రీ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి.

**రుద్రవరం :** మండలంలోని ఆయా గ్రామాలలో నిర్వహిస్తున్న భూ రిసర్వేను పారదర్శకంగా నిర్వహించాలని తహాశీల్దార్ నాగ వీణ వీఆర్వోలకు సూచించారు. స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో బుధవారం తహాశీల్దార్ నాగవీణ రెవెన్యూ పరమైన అంశాలపై వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ పరిధిలో ఎక్కువ విస్తీర్ణం ఉన్న భూములలో రైతుల నుండి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని వీఆర్వోలకు సూచించామన్నారు. గ్రామాలలో ఇంటి స్థలాల పంపిణీ కొరకు సేకరించిన స్థలాల వివరాలు అందజేయాలని వీఆర్వోలకు సూచించామన్నారు. ఇంకా పలు రెవెన్యూ అంశాలపై సమావేశంలో చర్చించడం జరిగిందని, గ్రామాలలో సమస్యలు ఉన్నట్లయితే వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని వీఆర్వోలకు సూచించామని తహాశీల్దార్ తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహాశీల్దార్ చంద్రశేఖరయ్య, ఆర్ఐ ఆదిశేషయ్య, వీఆర్వోలు పాల్గొన్నారు.

## వినాయకుడి వద్ద అన్నదానం ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**ఉద్యోగులు, సిబ్బందికి స్వయంగా వడ్డించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**అందరితో కలిసి భోజనం చేసిన కలెక్టర్**

**రాజన్న సిరిసిల్ల :** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద బుధవారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని భోజన విరామ సమయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, సందర్శకులకు కలెక్టర్ స్వయంగా భోజనం వడ్డించారు. అనంతరం అధికారులు, సిబ్బందితో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ భోజనం చేశారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, సీపీఓ శ్రీనివాసాచారి, డీడబ్ల్యూఓ లక్ష్మీరాజం, డీఏఓ అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన అధికారి శరత్ బాబు, డీవైఎస్ఓ రాందాస్, కలెక్టరేట్ ఏవో, పర్యవేక్షకులు రాం రెడ్డి, శ్రీకాంత్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## అంతిమ నిర్ణయం పోలీసులదే... '

**ప్యారడైజ్' ప్రీమియర్ రిక్వెస్ట్‌పై నానికి తెలంగాణ సీఎం రేవంత్ రిప్లై**

**హైదరాబాద్ :** టాలీవుడ్ హీరోలకు, దర్శక నిర్మాతలకు, టెక్నీషియన్లకు థియేటర్ విజిట్ అంటే ముందుగా గుర్తుకు వచ్చేది ఆర్టీసీ క్రాస్ రోడ్స్. అభిమానులతో కలిసి ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని థియేటర్‌లో తమ సినిమా చూడాలని హీరోలు కోరుకుంటారు. అయితే... 'పుష్ప 2' ప్రీమియర్ సందర్భంగా జరిగిన తొక్కిసలాటతో ఓ మహిళ మరణించడంతో అప్పటి నుంచి ప్రీమియర్ షో సమయంలో హీరోలు థియేటర్లకు రావడానికి పోలీసులు అనుమతులు ఇవ్వడం లేదు. 'ది ప్యారడైజ్' ప్రీమియర్ అభిమానులతో కలిసి చూసేందుకు అనుమతి ఇవ్వమని ఏకంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ట్యాగ్ చేస్తూ నేచురల్ స్టార్ నాని ట్వీట్ చేశారు. దానికి రేవంత్ రిప్లై ఇచ్చారు.

నానికి రేవంత్ అభినందన...

**అనుమతి మాత్రం ఇవ్వలేదు!**

నాని విజ్ఞప్తి పట్ల సీఎం రేవంత్ రెడ్డి 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతా ద్వారా స్పందించారు. "భద్రతా మార్గదర్శకాల పట్ల మీరు (నాని) చూపుతున్న గౌరవాన్ని, నిబద్ధతను అభినందిస్తున్నాను. మన తెలంగాణకు చెందిన ప్రతిభావంతుడైన యువ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందిన 'ది ప్యారడైజ్' సినిమాపై మీరు కనబరిచిన అంకితభావానికి అభినందిస్తున్నాను" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అయితే... అనుమతుల విషయంలో మాత్రం పోలీసులదే తుది నిర్ణయం అని చెప్పారు.ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని థియేటర్‌లో అభిమానులతో కలిసి 'ది ప్యారడైజ్' సినిమా చూడటానికి అనుమతి ఇవ్వమని నాని చేసిన విజ్ఞప్తికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుంచి పూర్తి స్థాయిలో అనుమతి రాలేదు. "ప్రజల (థియేటర్‌కు వచ్చే ప్రేక్షకుల) రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో లోకల్ పోలీస్ స్టేషన్‌లో ఓ అప్లికేషన్ సబ్‌మిట్ చేయండి. సంబంధిత అధికారులు మీ విజ్ఞప్తిని రివ్యూ చేసి, పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటారు" అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల రక్షణ విషయంలో తమ ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తుందని, ఎటువంటి ఆటంకాలు లేకుండా, ప్రజలకు అసౌకర్యం కలగకుండా, జనాన్ని నియంత్రించడానికి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఓ విధంగా ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి వ్యవహరించాలని ఆయన చేసిన పోస్టులో నిగూఢ అర్థం ఉందని చెప్పవచ్చు. అంతే కాదు... తనను సంప్రదించే ముందు లోకల్ పోలీసుల నుంచి అనుమతులు తీసుకోవడం తప్పనిసరి అని పరోక్షంగా స్పష్టం చేశారు.

## బిజినెస్

### ఆదివారం కూడా పనిచేయనున్న బ్యాంకులు.. మూడు రోజుల సమ్మె నేపథ్యంలో నిర్ణయం



వచ్చే ఆదివారం, సెప్టెంబర్ 27న దేశంలోని బ్యాంకులు పనిచేయనున్నాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులు, గ్రామీణ ప్రాంతాల్లోని బ్యాంకులు ఆదివారం కూడా పని చేస్తాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. సెప్టెంబర్ 28-30 వరకు మూడు రోజులపాటు బ్యాంకు సిబ్బంది సమ్మె చేయబోతున్నట్లు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) ప్రకటించిన సంగతి తెలిసిందే. వరుసగా మూడు రోజులపాటు బ్యాంకులు పని చేయకపోవడం వల్ల వినియోగదారులకు ఇబ్బంది కలుగుతుందని, అందువల్ల ఆదివారం సెలవు రోజైనప్పటికీ బ్యాంకులు పనిచేసేలా నిర్ణయం తీసుకున్నామని కేంద్ర ఆర్థిక శాఖ ప్రకటించింది. ప్రజల బ్యాంకింగ్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. బ్యాంకులు, ఏటీఎంలు సెప్టెంబర్ 27 వరకు పూర్తిస్థాయిలో పని చేయాలని ఇటీవల ఆర్బీఐ ఆదేశించింది. ఈ నెల 26 నాలుగో శనివారం బ్యాంకులు పని చేయవు. అలాగే, 27వ తేదీ ఆదివారం సెలవు. ఆ తర్వాత 28, 29, 30.. ఇలా మూడు రోజులు సమ్మె. దీంతో వరుసగా ఐదు రోజులు సెలవులు రావడం వల్ల వినియోగదారులు ఇబ్బంది పడతారు. అందుకే..సెప్టెంబర్ 27, ఆదివారం బ్యాంకులు పని చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. దీనికి ఆర్బీఐ కూడా ఆమోదం తెలిపింది. దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు మాత్రమే ఆదివారం పని చేస్తాయి. సమ్మె వల్ల కలిగే ఇబ్బందుల గురించి వివిధ బ్యాంకులు ముందుగానే వినియోగదారులకు సమాచారం అందిస్తున్నాయి. వినియోగదారులు కూడా ఈ సమ్మెకు అనుగుణంగా ప్లాన్ చేసుకోవాల్సి ఉంటుంది.

### షేర్లన్నీ అమ్మేసి.. పైన్ ల్యాబ్స్ నుంచి మాస్టర్‌కార్డ్ ఔట్




**న్యూఢిల్లీ:** గ్లోబల్ పేమెంట్స్ సొల్యూషన్స్ దిగ్గజం మాస్టర్‌కార్డ్ తాజాగా పైన్ ల్యాబ్స్ నుంచి పూర్తిగా వైదొలగింది. బీఎస్ఈ బ్లాక్ డీల్స్ వివరాల ప్రకారం షేరుకి రూ. 187.75 సగటు ధరలో 4.31 శాతం వాటాకు సమానమైన 4,97,24,182 షేర్లు విక్రయించింది. తద్వారా దాదాపు రూ. 934 కోట్లు అందుకుంది. అనుబంధ సంస్థ మాస్టర్‌కార్డ్ ఆసియా పసిఫిక్ పీటీఈ ద్వారా 13 డీల్స్ ద్వారా వాటాను అమ్మివేసింది. కొటక్ మహీంద్రా, ఎడిల్‌వీజ్, ఫ్రాంక్లిన్ టెంపుల్‌టన్ తదితర మ్యూచువల్ ఫండ్స్‌తోపాటు.. ఐసీఐసీఐ ప్రు డెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఈ వాటాలను కొనుగోలు చేశాయి. విదేశీ ఇన్వెస్టర్ సంస్థలు గోల్డ్‌మన్ శాక్స్, మోర్గాన్ స్టాన్లీ, సిటీగ్రూప్ గ్లోబల్ సింగపూర్, బీఎన్‌పీ పారిబాస్ అర్బిట్రేజ్, సొసైటీ జనరాలి తదితరాలు సైతం పైన్ ల్యాబ్స్ షేర్లను సొంతం చేసుకున్న జాబితాలో చేరాయి.

# 'కాస్' సవాళ్లకు సెబీ చెక్!

## క్యాష్ మార్కెట్ ముగింపు ధర డీలింక్

క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ తాజాగా డెరివేటివ్స్ ఎక్స్‌పైరీ రోజు నమోదవుతున్న సెటిల్‌మెంట్ ధరలు, ఇతర సంబంధిత సమస్యలపై దృష్టి పెట్టింది. ఇందుకు ఈ నెల మొదట్లోనే కన్సల్టేషన్ పేపర్‌ను విడుదల చేసింది. మార్కెట్ పార్టిసిపెంట్ల ఆందోళనలకు తెరదించే ప్రయత్నంలో భాగంగా పబ్లిక్ నుంచి సూచనలు, సలహాలను ఆహ్వానించింది. తద్వారా ఎక్స్‌పైరీ రోజు సెటిల్‌మెంట్ ధరల ఇండెక్స్, సింగిల్ స్టాక్ డెరివేటివ్స్‌లో సవాళ్లకు చెక్ పెట్టే యోచనలో ఉంది. దీనిలో భాగంగా క్యాష్ మార్కెట్ ముగింపు ధరను ఎఫ్అండ్‌వో సెటిల్‌మెంట్ ధరలతో డీలింక్ చేయనుంది. అంతేకాకుండా ముగింపు వేలం(కాస్) సమయంలో లైవ్ ఇండికేటింగ్ ఇండెక్స్ విలువలను నిలిపివేయనుంది. ట్రేడర్లు 1 శాతానికి ఎగువన పెట్టే ఆర్డర్లను కొనసాగించేలా నిబంధనలను సవరించడం తదితరాలపై దృష్టిపెట్టినట్లు సెబీ చైర్మన్ తుహిన్ కాంత పాండే తాజాగా వివరించారు. నిర్మాణాత్మక మార్కెట్‌లో భాగంగా తీసుకువచ్చి?చన కాస్ సంస్కరణలో సవరణలు చేపట్టనున్నట్లు మోర్గాన్ ఇండియా 11వ సదస్సు సందర్భంగా వెల్లడించారు. సెటిల్‌మెంట్ ధర నిర్ధారణలో రెండు అవకాశాలను ప్రతిపాదిస్తున్నట్లు తెలియజేశారు. కంటిన్యుయస్ ట్రేడింగ్ సెషన్(సీటీఎస్)లో చివరి 30 నిమిషాలు, కాస్‌లో చివరి 10 నిమిషాల లావాదేవీలను వాల్యూమ్ వెయిటెడ్ సగటు ధర(వీడబ్ల్యూఏపీ), సెటిల్‌మెంట్ ధరతో మిక్స్ చేయడం(బ్లెండెడ్) వీటిలో ఒకటికాగా.. ఫిక్స్‌డ్ వెయిట్ పద్ధతిలోకాకుండా వాస్తవిక ట్రేడెడ్ విలువ ఆధారంగా మదింపు చేయనున్నారు. రెండో ఆప్షన్‌లో భాగంగా ప్రస్తుత సీటీఎస్ పరిమాణం వీడబ్ల్యూఏపీ మెథడాలజీని కొనసాగించనుంది. అయితే సీటీఎస్‌లో భాగంగా చివరి 30 నిమిషాల లావాదేవీలను మాత్రమే పరిగణిస్తారు.




## రిస్కుల్లో భారత ఆర్థిక వృద్ధి.. డీబీఎస్ బ్యాంక్ అంచనా

**న్యూఢిల్లీ:** భారత ఎకానమీ వృద్ధికి ద్రవ్యోల్బణం, లిక్విడిటీపరమైన రిస్కులు పొంచి ఉన్నాయని డీబీఎస్ బ్యాంక్ వెల్లడించింది. ఇంధనాల ధరలు అధిక స్థాయిలో కొనసాగుతుండటం, కఠినతర ఆర్థిక పరిస్థితులు మొదలైన అంశాల వల్ల కార్యకలాపాలపై ప్రభావం పడనుందని పేర్కొంది. దీనితో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్వితీయార్ధంలో వృద్ధి ఒక మోస్తరు స్థాయికే పరిమితం కావొచ్చని డీబీఎస్ బ్యాంక్ ఈడీ, సీనియర్ ఎకానమిస్ట్ రాధికా రావు విశ్లేషించారు. 2026 ఆర్థిక సంవత్సర వృద్ధి గణాంకాలను 7.8 శాతానికి సవరిస్తూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సర వృద్ధి సగటున 7.3 శాతంగా ఉండొచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. వస్తు, సేవల పన్నుల వసూళ్లు, ఈ--వే బిల్లులు, విద్యుత్ డిమాండ్, డిజిటల్ చెల్లింపులు పటిష్టంగా ఉన్నాయని..కాకపోతే ద్రవ్యోల్బణం కీలక రిస్క?కగా మారుతోందని చెప్పారు. వర్షపాతం సగటు స్థాయి కంటే తక్కువగా ఉండటం, ఎల్ నినో రిస్క?కలు పెరగడం వల్ల పంటల దిగుబడిపై ఒత్తిడి ఎక్కువగా ఉండొచ్చని రాధికా రావు వివరించారు.



# చెలరేగిన భారత బౌలర్లు.. 171 పరుగులకే ఆసీస్ ఆలౌట్

ఆస్ట్రేలియా- 'ఎ' జట్టుతో తొలి అనధికారిక టెస్టు మ్యాచ్‌లో భారత్- 'ఎ' బౌలర్లు అదరగొట్టారు. కంగారూ టాపార్డర్‌ను కకావికలం చేసి ఆది నుంచే చుక్కలు చూపించారు. భారత బౌలర్ల విజృంభణ కారణంగా ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 171 పరుగులే చేసి ఆలౌట్ అయింది.

**పుదుచ్చేరి వేదికగా**

కాగా భారత్- 'ఎ' జట్టుతో రెండు అనధికారిక టెస్టులు, మూడు అనధికారిక వన్డేలు ఆడేందుకు ఆసీస్ పురుషుల జట్టు ఇండియాకు వచ్చింది. ఇందులో భాగంగా అన్ని మ్యాచ్‌లు పుదుచ్చేరిలో నిర్వహించనున్నారు. ఈ క్రమంలో మంగళవారం మొదలైన తొలి అనధికారిక టెస్టులో టాస్ గెలిచిన భారత్ తొలుత బ్యాటింగ్‌కు దిగింది.

**కుశాగ్రా సెంచరీ**

ఓపెనర్ సాయి సుదర్శన్ (57), ఆల్‌రౌండర్ తనుశ్ కొటియాన్ (69) అర్ధ శతకాలు బాదగా.. బుధవారం నాటి రెండో రోజు ఆట సందర్భంగా కుమార్ కుశాగ్రా శతకం పూర్తి చేసుకున్నాడు. మొత్తంగా 240 బంతులు ఎదుర్కొన్న ఈ వికెట్ కీపర్ బ్యాటర్.. 12 ఫోర్ల సాయంతో 113 పరుగులు రాబట్టాడు. మిగిలిన వారిలో అన్షుల్ కాంబోజ్ (23) చెప్పుకోదగ్గ స్కోరు చేశాడు.

**ఆసీస్ టాపార్డర్ కుదేలు**

ఫలితంగా భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 117.3 ఓవర్లు ఆడి 334 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఈ క్రమంలో రెండో రోజు బ్యాటింగ్ మొదలుపెట్టిన ఆసీస్‌కు ఆది నుంచే షాకులు తగిలాయి. ఓపెనర్ కాంప్‌బెల్ కెల్లావే (2), వన్‌డౌన్ బ్యాటర్ నాథన్ మెక్‌స్వీనీ (0) పూర్తిగా విఫలం కాగా.. కెప్టెన్ పీటర్ హ్యాండ్స్‌కోంబ్ (8) కూడా నిరాశపరిచాడు. మరో ఓపెనర్ సామ్ కొన్‌స్టాస్ (76 బంతుల్లో 25), జేసన్ సంఘా కలిసి (64 బంతుల్లో 46) ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేశారు. అయితే, షమ్స్ ములాని సంఘాను అవుట్ చేసి ఈ జోడీని విడదీయగా.. తుషార్ దేశ్‌పాండే కొన్‌స్టాస్‌ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు.

**షమ్స్ ములానికి నాలుగు వికెట్లు**

ఆ తర్వాత ఆసీస్ వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. వికెట్ కీపర్ బ్యాటర్ జోష్ ఫిలిప్ (14) స్వల్ప స్కోరుకే పెవిలియన్ చేరగా.. ఆల్‌రౌండర్ లియామ్ స్కాట్ 26 పరుగులు చేయగలిగాడు. మిగిలిన వారిలో ఫెర్గూస్ 13, టాడ్ మర్ఫీ 12, బ్రెండన్ డాగెట్ 13 పరుగులు చేయగా.. కోరే రొచిసియోలి 4 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఈ క్రమంలో బుధవారం నాటి ఆట పూర్తయ్యేసరికి 55.3 ఓవర్లలో ఆసీస్ 171 పరుగులకు ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో లెఫ్టార్మ్ స్పిన్నర్ షమ్స్ ములాని నాలుగు వికెట్లతో చెలరేగగా.. స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్ తనుశ్ కొటియాన్ రెండు, పేసర్లు తుషార్ దేశ్ పాండే రెండు, అన్షుల్ కాంబోజ్, ప్రఫుల్ హింగే తలా ఒక వికెట్ దక్కించుకున్నారు. ఇక ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 171 పరుగులకే ఆలౌట్ కావడంతో భారత్‌కు 163 పరుగుల భారీ ఆధిక్యం లభించింది.







## స్పోర్ట్స్

### బ్యాడ్మింటన్‌లో కాంస్యంతో సరి.. ఫైనల్‌కు చేరిన రోషిబిన



**ఇంటర్నెట్ డెస్క్:** ఆసియా క్రీడల్లో నాలుగో రోజు భారత్‌కు నాలుగు పతకాలు వచ్చాయి. వెయిట్ లిఫ్టింగ్‌లో మీరాబాయి చాను రజతం గెలుచుకోగా.. స్కీట్ పురుషుల, మహిళల విభాగంలో కాంస్యాలు వరించాయి. తాజాగా భారత్ ఖాతాలో మరో కాంస్యం వచ్చి చేరింది. బ్యాడ్మింటన్ పురుషుల టీమ్ ఈవెంట్‌లో భారత్ సెమీస్‌లో ఓడిపోయింది. దీంతో కాంస్య పతకంతో సరిపెట్టుకుంది. వుషు అథ్లెట్ రోషిబిన అద్భుతం చేసింది. వరుసగా రెండోసారి ఆసియా గేమ్స్ ఫైనల్‌కు చేరుకుంది. గత ఎడిషన్‌లో రోషిబిన రజతం నెగ్గింది. అంతకుముందు 2018లో కాంస్యం సాధించింది.

**చైనా చేతిలో ఓటమి..**

సెమీస్‌లో భారత పురుషుల బ్యాడ్మింటన్ జట్టుకు తీవ్ర పోటీ ఎదురైంది. డిఫెండింగ్ ఛాంపియన్ చైనా ముందు నిలవలేకపోయింది. చివరికి 1-3 తేడాతో భారత్‌పై చైనా విజయం సాధించింది. తొలి మ్యాచ్‌లో లక్ష్య సేన్ ఓడిపోగా. సాత్విక్ - చిరాగ్ శెట్టి అద్భుతంగా ఆడి తొలి డబుల్స్‌లో గెలిచారు. అయితే, రెండో డబుల్స్‌తోపాటు సింగిల్స్‌లో భారత ప్లేయర్లు తేలిపోయారు. సింగిల్స్‌లో ఆయుష్ శెట్టి.. డబుల్స్‌లో అర్జున్ - హరిహరణ్ కూడా ఓటమితో భారత్ సెమీస్‌లోనే వెనుదిరిగింది. దీంతో చైనా ఫైనల్‌కు చేరుకుంది.

**కబడ్డీలో సెమీస్‌కు..**

పురుషుల కబడ్డీ టీమ్ అదరగొట్టేస్తోంది. హ్యాట్రిక్ విజయాలతో సెమీస్‌కు దూసుకెళ్లింది. దీంతో పతకం ఖాయం చేసుకుంది. గ్రూప్ స్టేజ్‌లో బంగ్లాదేశ్‌పై భారత్ సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించింది. ఏ దశలోనూ ప్రత్యర్థికి అవకాశం ఇవ్వలేదు. చివరికి 48-25 తేడాతో భారత్ విజయం సాధించింది. ప్రస్తుతం భారత్ ఖాతాలో 11 పతకాలు ఉన్నాయి. అందులో ఒక స్వర్ణం, ఐదు రజతాలు, ఐదు కాంస్య పతకాలు ఉన్నాయి. పట్టికలో 13వ స్థానంలో ఉంది. చైనా (58), జపాన్ (48), దక్షిణ కొరియా (29), కజకస్తాన్ (14), థాయ్‌లాండ్ (6) టాప్ -5లో కొనసాగుతున్నాయి.



## మహేష్ బాబు 'వారణాసి' షూటింగ్ పూర్తి.. ఇక చివరి దశ పనులు జరుపుకుంటున్న రాజమౌళి చిత్రం!

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా, మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న భారీ చిత్రం 'వారణాసి'. గ్లోబల్ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. రాజమౌళి గత చిత్రాలకు భిన్నంగా మరింత విస్తృతమైన ప్రపంచాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే లక్ష్యంతో ఈ చిత్రాన్ని అత్యంత భారీ స్థాయిలో రూపొందిస్తున్నారు. మహేష్ బాబు కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుల్లో ఒకటిగా 'వారణాసి' నిలుస్తోంది. ఈ సినిమా ద్వారా మహేష్ బాబు తొలిసారి రాజమౌళితో కలిసి పనిచేస్తుండటంతో అభిమానుల్లోనే కాకుండా సినీ వర్గాల్లోనూ ఈ చిత్రంపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా అంతర్జాతీయ ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని కథ, పాత్రలు, చిత్రీకరణ, నిర్మాణ విలువలను రూపొందిస్తున్నట్లు చిత్ర బృందం ఇప్పటికే పలు సందర్భాల్లో వెల్లడించింది. తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం.. 'వారణాసి'లో మహేష్ బాబు చేయాల్సిన షూటింగ్ భాగం పూర్తయినట్లు తెలుస్తోంది. దీంతో ఇక మహేష్ బాబు తన తదుపరి పనులపై దృష్టి పెట్టేందుకు సిద్ధమవుతున్నారనే చర్చ మొదలైంది. అయితే చిత్ర బృందం నుంచి ఈ విషయంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. రాజమౌళి సినిమా అంటే ప్రతి సన్నివేశాన్ని అత్యంత జాగ్రత్తగా తెరకెక్కించడం, అవసరమైన స్థాయిలో భారీ సెట్స్, విజువల్ ఎఫెక్ట్స్, యాక్షన్ సన్నివేశాలు రూపొందించడం సహజం. అందుకే 'వారణాసి' షూటింగ్ విషయంలోనూ భారీ షెడ్యూల్స్ కొనసాగుతున్నాయి. మహేష్ బాబు తన భాగాన్ని పూర్తి చేసుకున్నా.. మిగిలిన నటీనటులతో కీలక సన్నివేశాల చిత్రీకరణ కొనసాగుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం జరుగుతున్న చిత్రీకరణ ప్రకారం 'వారణాసి' ప్రధాన షూటింగ్ అక్టోబర్ మొదటి వారంలో పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే భారీ స్థాయి నిర్మాణం కావడంతో షూటింగ్ పూర్తయిన తర్వాత కూడా పోస్ట్ ప్రొడక్షన్, విజువల్ ఎఫెక్ట్స్, ఇతర సాంకేతిక పనులకు ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉంది. ఈ సినిమా కథ, నేపథ్యం, పాత్రల వివరాలను చిత్ర బృందం పూర్తిగా రహస్యంగా ఉంచుతోంది. ఇప్పటివరకు విడుదలైన ప్రచార చిత్రాలు, టైటిల్‌కు సంబంధించిన సమాచారం సినిమాపై ఆసక్తిని మరింత పెంచాయి. ముఖ్యంగా మహేష్ బాబు పాత్ర ఎలా ఉండబోతోంది? ప్రియాంక చోప్రా పాత్ర ఏ స్థాయిలో ఉంటుంది? పృథ్వీరాజ్ సుకుమారన్ పాత్ర కథలో ఎలాంటి మలుపులు తీసుకురాబోతోంది? అనే ప్రశ్నలు అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి.

## ప్యారడైజ్'.. నిజమైన ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బంది లేదన్న నాని



తన తాజా చిత్రం 'ది ప్యారడైజ్' విడుదలపై వచ్చిన కోర్టు ఉత్తర్వుల విషయంలో నేచురల్ స్టార్ నాని పూర్తి స్పష్టత ఇచ్చారు. బెంగళూరు కోర్టు ఇచ్చిన ఇంజంక్షన్ ఆర్డర్ కేవలం ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాయంతో సృష్టించిన ఫేక్ పోస్టులు, బాట్లకు మాత్రమే వర్తిస్తుందని, నిజమైన ప్రేక్షకుల అభిప్రాయాలకు కాదని తేల్చి చెప్పారు. సినిమా చూసి తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా పంచుకునే హక్కు ప్రేక్షకులకు ఎప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కిన 'ది ప్యారడైజ్' సినిమా టీజర్ విడుదలైనప్పటి నుంచి సోషల్ మీడియాలో కొందరు కావాలనే ఏఐ టెక్నాలజీ ఉపయోగించి నకిలీ, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు పోస్ట్ చేస్తున్నారని నిర్మాతలు ఆరోపించారు. ఈ నేపథ్యంలో, నిర్మాత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పీ బెంగళూరు సివిల్ అండ్ సెషన్స్ కోర్టును ఆశ్రయించగా, సెప్టెంబర్ 19న న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయంపై ముంబైలో జరిగిన ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో నాని మాట్లాడుతూ... కొంతమంది డబ్బులు ఇచ్చి బాట్లతో, ఏఐ టెక్నాలజీతో దుష్ప్రచారం చేయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తమ పోరాటం అలాంటి వారిపైనే తప్ప, నిజమైన సినీ ప్రియులపై కాదని ఆయన వివరించారు. సినిమా చూసిన తర్వాత ప్రేక్షకులు తమ విమర్శలను, అభిప్రాయాలను ఎలాంటి భయం లేకుండా చెప్పవచ్చని భరోసా ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా రేపు (సెప్టెంబర్ 24) 'ది ప్యారడైజ్' విడుదల కానుంది. ఇప్పటికే సెప్టెంబర్ 23 రాత్రి పలు నగరాల్లో ప్రత్యేక ప్రీమియర్ షోలు ప్రారంభమయ్యాయి. ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి.




## మనం పార్టీ ఎప్పుడు ప్రారంభిస్తున్నాం? ఎయిర్‌పోర్ట్‌లో ధనుశ్‌కు ఊహించని ప్రశ్న, నవ్వుతూ దాటేసిన హీరో!

కోలీవుడ్ టాలెంటెడ్ హీరో ధనుష్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన సంచలన చిత్రం 'రాయన్' కు ఉత్తమ తమిళ చిత్రంగా జాతీయ అవార్డు దక్కిన విషయం తెలిసిందే. ఈ వేడుకల అనంతరం చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో పయణమవుతున్న సమయంలో మీడియా ప్రతినిధులు ఆయనను చుట్టుముట్టారు. ఈ సందర్భంగా అక్కడున్న ఒక మీడియా రిపోర్టర్ సరదాగా ధనుష్‌ను ఉద్దేశించి, (మనం రాజకీయ పార్టీ ఎప్పుడు ప్రారంభిస్తున్నాం?) అని ప్రశ్నించారు. సీఎం విజయ్ తర్వాత ధనుష్ కూడా పాలిటిక్స్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్న వార్తల సందర్భంగా ఈ ప్రశ్నను రిపోర్టర్ అడిగారు. అయితే ఈ ఊహించని ప్రశ్నకు ధనుష్ ఎలాంటి సీరియస్ వ్యాఖ్యానాలు చేయకుండా, కేవలం చిరునవ్వు నవ్వుకుంటూ అక్కడి నుంచి సైలెంట్‌గా వెళ్లిపోయాడు ధనుష్. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

## అదరగొట్టేసిన రష్మిక మందన్నా.. టాక్ ఆఫ్ ది టౌన్‌గా మైసా టీజర్ వ్యూస్

కన్నడ భామ రష్మిక మందన్నా తొలిసారి యాక్షన్ అవతార్‌లో కనిపించబోతున్న ప్రాజెక్ట్ మైసా  పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదల చేసిన రష్మిక మందన్నా ఫస్ట్ లుక్ పోస్టర్ నెట్టింట వైరల్ అవ్వుా సినిమాపై అంచనాలు పెంచేస్తుందని తెలిసిందే. ఇక రెండు రోజుల క్రితం లాంచ్ చేసిన టీజర్ రష్మిక మందన్నాలోని మరో యాంగిల్‌ను చూడబోతున్నట్టు చెప్పేస్తుంది. డీగ్లామరైజ్‌డ్‌గా యాక్షన్ అవతార్‌లో గూస్‌బంప్స్ తెప్పించే యాక్టింగ్‌తో అదరగొట్టేస్తుంది. మైసా టీజర్‌కు అద్భుతమైన స్పందన వస్తోంది. టీజర్ లాంచ్ చేసిన కొన్ని గంటల్లోనే 25 మిలియన్లకుపైగా వ్యూస్‌తో ట్రెండింగ్‌లో నిలుస్తోంది. రష్మిక మందన్నా ఊహించని లుక్‌లో అదరగొట్టేస్తూ.. విజయశాంతిని గుర్తుకు తెస్తోందంటూ కామెంట్లు పెడుతున్నారు మూవీ లవర్స్. ఈ మూవీలో రష్మిక మందన్నా గోండ్ గిరిజన మహిళగా కనిపించనుందని టీజర్‌తో తెలిసిపోతుంది. మైసా సినిమాతో ఘుఋఅసతీు ౹ాబశ్రీశ్రీవ డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నాడు. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ మూవీకి జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ అందిస్తున్నాడు. ఈ మూవీలో పుష్ప 2 విలన్ తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తున్నాడు. డెబ్యూ డైరెక్టర్ ఎంట్రీతోనే బాక్సాఫీస్‌ను షేక్ చేయడం పక్కా అని విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి.



## రూ. 100 కోట్ల వసూళ్లు.. 'మండాడి' టీమ్‌పై కమల్ హాసన్ ప్రశంసలు!



ప్రముఖ నటుడు సూరి హీరోగా నటించిన తాజా చిత్రం 'మండాడి' ప్రపంచవ్యాప్తంగా రూ. 100 కోట్ల వసూళ్లను రాబట్టి ఘనవిజయం సాధించిన నేపథ్యంలో, లెజెండరీ నటుడు కమల్ హాసన్ ఈ చిత్ర బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. మత్స్యకారుల జీవితాలు మరియు సంప్రదాయ పడవ రేసుల (పాయ్ మార పడగు) నేపథ్యంలో మతిమారన్ పుగళేంది దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో సూరితో పాటు సుహాస్ కీలక పాత్రల్లో నటించారు. సెప్టెంబర్ 10న విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన కలెక్షన్లతో దూసుకుపోతోంది. ఇప్పటివరకు ఈ చిత్రం రూ. 109.25 కోట్ల ప్రపంచవ్యాప్త వసూళ్లను సాధించింది. అయితే తాజాగా ఈ సినిమాను చూసిన కమల్ హాసన్ చిత్రబృందానికి కలుసుకుని సినిమాపై ప్రశంసల వర్షం కురిపించాడు. ఇక కమల్ హాసన్‌ను కలవడం తన జీవితంలో మరువలేని క్షణమని హీరో సూరి సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. "డాక్టర్ కమల్ హాసన్ సర్, మీ నిస్వార్థమైన ప్రేమ, శక్తివంతమైన మాటలు, దీవెనలు మా మండాడి ప్రయాణాన్ని మరింత ప్రత్యేకంగా మార్చాయి" అంటూ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దర్శకుడు మతిమారన్ పుగళేంది కూడా స్పందిస్తూ, సినిమా రంగంలో సీనియర్ విద్యార్థి, నిరంతరం స్ఫూర్తినిచ్చే కమల్ హాసన్‌ను కలవడం సంతోషంగా ఉందని, తమ చిత్రాన్ని అభినందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ చిత్రంలో ప్రతినాయక పాత్రలో నటించిన టాలీవుడ్ నటుడు సుహాస్ మాట్లాడుతూ, కొన్ని క్షణాలు మనల్ని నిశ్చేష్టులను చేస్తాయి. నట దిగ్గజం కమల్ హాసన్ సర్ పక్కన నిలబడటం నా కల సాకారమైన క్షణం అంటూ తన ఆనందాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512